ఆంధ్రపత్రిక


సచిత్రవారపత్రిక




కాంగ్రెస్ నూతన కార్యదర్శి గౌ॥ శ్రీ కళావెంకట్రావుగారు

12-1-49 ANDHRA PATRIKA ILLUSTRATED WEEKLY

బొంబాయి కాంగ్రెస్ సేవాదళ్ రజతోత్సవము



మొరార్జీ దేశాయ్‌గారు ఉపన్యసిస్తున్నారు






బొంబాయి కాంగ్రెస్ సేవాదళ్ రజత త్సవాలు-వలంటీర్ల ఊరేగింపు

★ వార్తా చిత్రాలు ★



బొంబైలో సంయుక్తకర్నాటకసంఘుఅధ్యక్షులు, దివాకర్ గారికి విందుచేసినప్పటి-చిత్రం



బొంబాయిలో బర్మాస్వాతంత్ర్యవార్షికోత్సవములో గవర్నరుగారి ఉపన్యాసము




బర్మాస్వాతంత్ర్యోత్సవసందర్భమున న్యూఢిల్లీలోని బర్మారాయబారి చేసిన విందున కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు హాజరైరి. రాష్ట్రపతికి . . . . . . బర్మారాయబారి స్వాగతం ఇస్తున్నారు



శ్రీమతి శ్రీరాజ్యం సిన్హాగారి అధ్యక్షతను కృష్ణాజిల్లా మహిళాసంఘు సప్తమ వార్షికసభ గుడివాడలో గతవారం జరిగినది



కర్నూలుజిల్లా మహిళామహాసభ డిసెంబరు 27 న నంద్యాలలో జరిగెను



గోపాలస్వామి అయ్యంగారు, సంతానంగారలు బొంబాయిలో డాక్ ప్రదేశాలను సందర్శించినప్పటి-చి

ఆంధ్రపత్రిక

సంవత్సరచందా రు. 12-0-0

విడిపత్రిక అణాలు 0-4-0

ప్రతి బుధవారమున ప్రకటింపబడును

సంపుటము **41**

సంచిక **19**

ఒరు లేయవి యొనరించిన నరవర! యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమధర్మ పథములకెల్లన్.(మహాభారతము)

Founder : K. NAGESWARA RAO

సర్వధారి సంవత్సర పుష్య శుద్ధ ద్వాదశి బుధవారము



కుప్పనూర్చిడి



ఆంధ్రపత్రిక

1949-వ సం॥ జనవరి నెల 12-వ తేది బుధవారము

భారతి రజతోత్సవము

మా కుటుంబములో 'భారతి' కడసారపు బిడ్డ. కళాభిరుచికి, సంస్కృతికి, భావపరిశిష్టతకు, ఉత్తమరసాస్వాదనకు అనువైన, మనఃకాయములను ఆపేక్షకు, స్రష్టమైన దేశోద్ధారక శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారే జన్మసిద్ధముగా సమకూర్చి పెట్టినారు. ఆంధ్రపత్రికా కుటుంబమున కల్లారు ముద్దుబిడ్డగా సర్వాలంకరణములతో భారతి భాసిల్లినది. భారతిపత్రిక రజతోత్సవమునకు, ఆంధ్రావనిగల కవిపండిత బృందము తెల్లని నదస్సులై విచ్చేసి, 'భారతి' గుణగణము మెచ్చి, దీవించి రజతోత్సవమొనర్చ పత్రికా కుటుంబమంతయు సంతోషమున నోలలాడినది.

కవులకు, విజ్ఞానమునకు, పాండితీ ప్రకర్షమునకు, కొంతై పారంపర్యముగా నిలువగల పత్రికల యావసరమెంతయూ దేశములన్నిటికిని గలదు. అట్టి పత్రికయవసరమును గుర్తించియే, శ్రీ నాగేశ్వరరావుగారు, తరుణ భారతి పత్రికను స్థాపించిరి. ఆనాటి సంకల్పము సిద్ధించేసూ, సంస్మరణముగానుండగా, భారతి రజతోత్సవమొనరించుకొని స్వర్ణోత్సవముఖముగా సాగుచున్నది. భారతిలో తమ వ్యాసము ప్రకటించబడుట యున్న ఒక విశిష్టగౌరవమనుభావము, రచయితలలోనూ, ప్రజలలో వ్యాప్తి చెందియుండుట, పత్రికా కుటుంబమగు మాకు గర్వకారణము. ఈ గౌరవమున భారతిని, అవ్యాజకరుణాంతరంగులై ప్రజ యాదరించుట 'భారతి' జన్మసిద్ధముగ జేసికొన్న యదృష్టము. నాగేశ్వరరాయల చేతిచలువ. భారతిలో ప్రకటితమైన రచనలను, ప్రమాణసిద్ధముగ చేసికొనుట రచయితల సుహృద్భావమునకు తార్కాణము.

రజతోత్సవసభాధ్యక్షులు శ్రీ వేలూరి శివరామశాస్త్రిగారు, తమ అధ్యక్షోపన్యాసములో 'భారతి రజతోత్సవ' స్వరూపము నిట్లు వివరించిరి. "ఈ భారతి దేవాలయంలో భారతి కాదు. భారతి విడిగా ఒక విగ్రహం కాదు. తెలుగుదేశంలో ఉండే రచయితలే భారతి. భారతి అంటే రచయితలు. వారు మథించిన వాగమృతమే భారతి. భారతికి ఉత్సవము జరుగుచున్నదనగా రచయితలకు జరుగుచున్నదన్నమాట". వారు చెప్పినట్లు ఈ ఉత్సవములను తెలుగు రచయితలందరూ తమ పండుగగా భావించుకొనుట మా కెంతయు ముదావహము.

"ఆంధ్రదేశంలో తలచూపిన ఉద్యమసహస్రానికి తమ బాహుసహస్రంతో శ్రీ నాగేశ్వరరావుగారు ఎట్టి గట్టి పునాదులు వేశారో సాహిత్యానికికూడా అట్టి గట్టి పునాదులు వేశారు. సాహిత్యానికి ఇట్టి బంగారు పునాది వేసిన శ్రీ నాగేశ్వరరావుగారికి ఆంధ్రదేశంలో సువర్ణప్రతిమ ప్రతిష్ఠించడం సముచితం. కవులూ, రచయితలూ శ్రీ నాగేశ్వరరావుగారి సువర్ణప్రతిమను ప్రతిష్ఠించలేకపోయినా సువర్ణ-ప్రతిమ-నైన-దినమూ ప్రతిష్ఠ చేస్తూనే ఉంటారు"—అని అధ్యక్షులు అన్నారు. భారతికి నిజమైన ఆభరణములు ఈ సువర్ణమయములగు సాహిత్యవ్యాసంగములే! రచయితలిట్టి సువర్ణప్రతిష్ఠలతోనే 'భారతికి' శాశ్వతత్వ మొనగూర్తురని ఆశించుచున్నాము. అధ్యక్షుల కంఠముతో మా కంఠమును కూడ కలిపి — "ఆంధ్రులు భారతి సేవ నందుకొని సర్వవిధముల తమ వికాసమునకు వినియోగించుకొందురుగాక! భారతి తన సేవను ఆంధ్రలోకమున నూతన కాంతితో వెదజల్లుగాక!" యని మానసిక ప్రార్థనమును వాచికమగు దీవనతో మేళవించుకొనుచున్నాము.

నాటకకళోద్ధరణ

భారతదేశము స్వతంత్రమయి, కేంద్రమున, రాష్ట్రములలో ప్రజాప్రభుత్వములు ఏర్పడుటతో, దేశమందలి అన్నివర్గముల దృక్పథము, ఆశలు, ఆశయములు విపరీతముగ మార్పు చెందినవి. భారతప్రజానీకమును అక్షరాస్యులచేయుట మొదలు, కళోద్ధరణవరకు ప్రభుత్వమే అన్నిపనులను నిర్వహింపవలెనని, ఆ పనులను నిర్వహించువారిని గుర్తించి, గౌరవించి, వారికి ఆర్థికసహాయము చేయవలెననీ ఆందోళన ప్రబలుచున్నది. ఈ పరిణామము సహజమే. ప్రభుత్వము వీటిని గ్రహించుటే గాక, తన బాధ్యతలను గుర్తించి ప్రవర్తించుచున్నది. కాని ఒక్కమారుగ 30 కోట్ల ప్రజలకు సంబంధించిన ప్రతిశాఖ పూర్తిపరివర్తనను పొందుట సాధ్యముగాదని ఎవ్వరూ గుర్తించినట్లు కన్పింపదు. రష్యావంటి దేశముల పేర్కొని, కళల కా దేశమున లభించుచున్న ప్రోత్సాహమును శ్లాఘించి అట్లే భారతదేశమున కూడ ప్రభుత్వము కళాపోషణను తన బాధ్యతగా ఎంచవలెనని వాదించుచుండిరి. ఏలూరులో ఈమధ్య జరిగిన నాటకకళాపరిషత్తు సమావేశమునకు వచ్చిన ప్రముఖులకు స్వాగతమొసగుచు శ్రీ మోతే నారాయణరావుగారు "కళలకు ప్రభుత్వసహాయము అవసరము" కాని, "వారి అజమాయిషీ కూడ"దని చేసిన సూచన ఈ మనస్తత్వమునే ప్రదర్శించుచున్నది.

అధ్యక్షత వహించిన శ్రీ స్థానం నరసింహారావుగారు ఉద్రేకముతో తమ్ము తాము మరచి తన్మయులై కళాదేవి నారాధించి, వాస్తవప్రపంచమున తామెదుర్కొనవలసిన సమస్యల పరిష్కారమునకు మార్గాన్వేషణము చేయవలసి వచ్చినపుడు ఇంత స్పష్టముగ కాకపోయినను ఇంచుమించు ఇదే భావములను వెల్లడించిరి. "ఇట్టి స్థిరసంకల్పములతో నిండిన ఈ మహాపరిషత్తును మన ప్రభుత్వము తత్క్షణమే గుర్తించి, మన కార్యకలాపముల కావశ్యకమైన సహాయసంపత్తిని అందగనుంచి, మన ఆంధ్రనాటకకళకు అన్ని రాష్ట్రములలో అగ్రస్థానము లభింపజేయవలెను" అని ప్రభుత్వమునకు కర్తవ్యమును బోధించి, "మన పరిషత్సన్మానగౌరవములను పట్టములను పొందిన నటసంఘములకే మన ప్రభుత్వముగాని, పురపాలకసంఘములుగాని ప్రదర్శనావకాశము కల్పింపవలెనని కోరుట కళాసేవకు ఎంతమాత్రము తప్పుగాదనే స్థిరసంకల్పముతో పట్టుపట్టవలెను" అని శ్రీ నరసింహారావుగారు పరిషత్తు సభ్యులను హెచ్చరించిరి. కళాసంస్థల ఉద్ధరణ కళోద్ధరణకు సాధనమే గాని కళోద్ధరణ కాజాలదు, అని పరిషత్తు అధ్యక్షుడు గుర్తింపవలసి యుండును.

గత మాసాంతమున చెన్నపురి ఆంధ్రమహాసభవారేర్పరచిన సన్మానసభలో శ్రీ నరసింహారావుగారు నాటకకళలో శిక్షణ నొసగుటకొక శిక్షణాకేంద్రమును నెలకొల్పుట అత్యంతావశ్యకమని చెప్పి, "రాఘవ, యడవల్లి" లేని కొరత విపరీతముగ కన్పించుచున్నదనిరి. ఇప్పటికి నాటకకళాపరిషత్తు ఏర్పడి దాదాపు రెండు పుష్కరములైనది. నరసింహారావుగారింతకాలమూ పరిషత్తులో 'సేవ' చేయుచునే యుండిరి. కాని ఆ కొరతను ఆ సంస్థ తీర్చలేక పోయినది. నాటకకళాభివృద్ధికి జరుగు వివిధప్రయత్నములను సమన్వయపరిచి, ఆ ప్రయత్నములను చేయు వివిధసంఘములను సంఘటితపరచుట పరిషత్తువిధి కావచ్చును. మంచి నాటకప్రదర్శనశాలలు, ఉత్తమనాటకములు లేకపోవుట నాటకకళాభివృద్ధికి ప్రతిబంధకములైనవని, సినిమాలవలన నాటకముల ఆదరణ తగ్గినదని ఇంతవరకు ఒక విపరీతాభిప్రాయమును ప్రచారము చేసిరి. ఉత్తమనాటకములు వ్రాయించుటకు, ఆదర్శనాటకశాలలను నిర్మించుటకు పరిషత్తు జరిపిన ప్రయత్నములు ఫలప్రదము కాలేదని అధ్యక్షుని ప్రసంగమే అంగీకరించుచున్నది. నాటకములను రచించువారు లభింపవచ్చును. నాటకముల నాడువారు తయారు కావచ్చును ఆదర్శనాటకశాలలు నిర్మింపబడవచ్చును. అంతమాత్రమున ఉత్తమప్రదర్శనలు సాధ్యముగావు.

నటనాకౌశలము, హావభావప్రదర్శనానైపుణ్యము వేరు; నాటకమును ప్రదర్శింపగల శక్తి, సామర్థ్యములు వేరు. ఉన్న నాటకములైనను, సరిగ ప్రదర్శింపగల సంస్థలుగాని, వ్యక్తులుగాని ఉన్నట్లు కన్పింపదు. ఇదివరకు అనేక నాటకసమాజములు వెలసినవి. పేరుప్రఖ్యాతుల నార్జించినవి. ఆనాడు నాటకప్రదర్శన నిర్వహణ వారిలో అత్యధికసంఖ్యాకులకు ఒక వృత్తిగ మాత్రమే యుండెను. ఒక కళగ ఉపాసించినవారు బహుకొద్దిమంది. కనుకనే తగినంతగ ప్రజాగౌరవమును పొందలేకపోయెను. ఇపుడు శ్రీ స్థానం నరసింహారావుగారు ఆ పూర్వపు పరిస్థితులను పునరుద్ధరించుటకే ప్రయత్నించుచున్నట్లు వారి అధ్యక్షప్రసంగము సూచించుచున్నది. సమాజములను సముద్ధరించి వాటిపై సన్మానసత్కారములను ఒక సంఘమువారు అందించవలెననుటవీరి సూచన నాటకకళోద్ధరణకు ఎంతవరకు దోహదము చేయునో చెప్పుట సాధ్యము గాదు.

నాటకకళోద్ధరణకు ప్రోత్సాహకరముగ జరుగవలసిన ఇతరపనులెన్నియో గలవు. వ్యక్తులుగాని, సంఘములుగాని గత రెండు దశాబ్దములలో వీటిని గురించి శ్రద్ధగ విచారింపలేదు. నాటకప్రదర్శన, నిర్వహణసామర్థ్యము లోపమైనందుననే నాటకకళ ఈ స్థితికి వచ్చినది. కనుక నాటకకళ నుద్ధరించుటకు, సంరక్షించుటకు ఇట్టి నిర్వహణసామర్థ్యము గలవారిని తయారు చేయుట ఆవశ్యకము.

ప్రకటన

పైవారం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వారపత్రికకు విరామమగుటచే 19-1-49 వ తేదీ వారపత్రిక ఉండదు. తరువాతి సంచిక 26-1-49 న వెలువడును. —సం॥

కాశ్మీర్‌లో సంధికై ఐక్యరాజ్యసమితి తీర్మానము

ఐక్యరాజ్యసమితి కాశ్మీర్ కమీషన్ కాశ్మీర్ విషయమై ఈ ప్రకటనను విడుదల చేసినది. కమీషన్ లేక్‌సక్సెస్‌లో జనవరి 5 వ తేదీన సమావేశమై చేసిన తీర్మానం కూడా ఒకటి ఈ ప్రకటనలో పొందుపరచబడెను.

జమ్మూ కాశ్మీర్ సంస్థానంలో జనవాక్య నిర్ధారణ జరుపుటకు కమీషన్ చేసిన ప్రతిపాదనలను తాము ఆమోదించుచున్నామని ఇండియా పాకిస్థాన్ ప్రభుత్వములు కమీషన్‌కు తెలియజేసినవి. ఆగస్టు 13 వ తేదీన చేసిన తీర్మానమునకు ఈ ప్రతిపాదనలను అనుబంధముగా పరిగణించవలసియున్నది కొత్త ప్రతిపాదనలపై అంగీకారము కుదిరినపిమ్మట ఉభయప్రభుత్వములు కాశ్మీర్‌లో తమ సైన్యములకు యుద్ధమును చాలించవలసినదిగా ఉత్తర్వు చేసినవి. 1949 జనవరి 1 వ తేదీ రాత్రి 11 గం. 59 నిముషములకు ఈ ఉత్తర్వు అమలుజరుపబడెను. కాశ్మీర్ సమస్యను సామరస్యంగా పరిష్కరించుకొనుటకు ఇండియా పాకిస్థాన్ ప్రభుత్వములు చేయుచున్న కృషి ప్రశంసార్హమైనది. ఉభయ ప్రభుత్వములు, అంగీకారం కుదిరిన మరుక్షణమే, తమ సైన్యములకు యుద్ధవిరమణకై ఉత్తర్వును జారీ చేసినవి. అన్నిటికంటే ఇదే ఎక్కువ గమనార్హమైన అంశం. కాశ్మీర్ కమీషన్ జనవరి 5 వ తేదీన లేక్‌సక్సెస్‌లో సమావేశమై ఈ క్రింది విధంగా తీర్మానించెను:—ఈ దిగువ పొందుపరచిన సూత్రములను అనుసరించి కాశ్మీరులో జనవాక్యనిర్ధారణ జరుపవలెనని కమీషన్ చేసిన ప్రతిపాదనకు ఇండియా ప్రభుత్వం డిసెంబరు 23 న, పాకిస్థాన్ ప్రభుత్వం డిసెంబరు 25 న అంగీకారం తెలియజేసినవి.

(1) జమ్మూ కాశ్మీర్ సంస్థానం ఇండియాలో చేరవలెనా? - లేక పాకిస్థాన్‌లో చేరవలెనా? అన్న విషయమును ప్రజాస్వామ్య పద్ధతిని అనుసరించి నిర్బంధరహితమైన జనవాక్యం ద్వారా తేల్చుకోవలెను.

(2) 1948 ఆగస్టు 13 వ తేదీ తీర్మానంలో ఒకటి రెండు భాగాలలో చెప్పినప్రకారం, యుద్ధవిరమణకు స్థిరమైన ఏర్పాట్లు జరిగి, కార్యరంగం అంతా సిద్ధం కాగానే, ప్లెబిసైట్ ఏర్పాటు చేయబడును.

(3) (I) ఐక్యరాజ్యసమితి కార్యదర్శి కాశ్మీర్ కమీషన్‌తో సంప్రతించి వారి అంగీకారంతో జనవాక్యనిర్ధారణకు ఒక నిర్వాహకుణ్ణి నియమించును. ఇతను అంతర్జాతీయంగా పేరు ప్రతిష్ఠ లుండి అన్ని పక్షాలకు విశ్వాసపాత్రుడైనవాడుగా ఉండవలెను. వ్యవహారమర్యాదను అనుసరించి జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వం చేతిమీదుగానే ఈ నియామకం జరుగుతుంది.

(II) ప్లెబిసైట్‌ను నిర్బంధరహితంగా నిష్పక్షపాతంగా జరపగలందులకై నిర్వాహకుడికి అవసరమైన అధికారాలన్నీ జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వం ఇస్తుంది.

(III) కావలసిన ఉద్యోగబృందాన్ని పరిశీలకులను నియమించుకోడానికి నిర్వాహకునికి అధికారం ఉంటుంది.

(4) (I) ఆగస్టు 13 వ తేదీ తీర్మానంలోని మొదటి రెండుభాగాలు అమలుజరిగి సంస్థానంలో శాంతిపరిస్థితులు ఏర్పడిన తర్వాత ఇండియా ప్రభుత్వముయొక్కయూ, సంస్థాన ప్రభుత్వముయొక్కయూ సాయుధ సైన్యములను ఎక్కడ నిలిపి ఉంచవలెనో నిర్ణయించడం అవుతుంది. కాశ్మీర్ కమీషనూ, నిర్వాహకుడూ ఇండియా ప్రభుత్వంతో సంప్రతించి ఈ నిర్ణయమును చేయుదురు. సంస్థానముయొక్క భద్రతకు, ప్లెబిసైట్ యొక్క సక్రమ నిర్వహణకు భంగం కలగని రీతిగా ఈ ఉపసంహరణ జరుగుతుంది,

(II) ఇకపోతే, ఆగస్టు 13 వ తేదీ తీర్మానంలో రెండవభాగంలో A (2) లో చెప్పిన ప్రాంతం విషయం. ఈ ప్రాంతంలోని సైన్యములను ఎక్కడికి తరలించాలి అన్న విషయాన్ని కమీషనూ నిర్వాహకుడూ స్థానికాధికారులతో సంప్రతించినమీదట నిర్ణయించెదరు.

(5) ప్లెబిసైట్ నిర్వహణలో సంస్థానంలోని పౌర సైనికాధికారులు ప్రధానరాజకీయవర్గాలు నిర్వాహకునితో సహకరించవలెను.

(6) (I) సంఘర్షణల మూలంగా సంస్థానం విడిచి వెళ్లిపోయినవారి నందరినీ సంస్థానానికి తిరిగి వచ్చి జనవాక్యనిర్ధారణలో పాల్గొనవలసిందని ఆహ్వానించడమగును. కాందిశీకుల పునరాగమనమునకు సౌకర్యములు కల్పించే నిమిత్తం విడివిడిగా ఇండియా పాకిస్థాన్ల ప్రతినిధులతో కూడిన రెండు సంఘములు నియమించబడును. ఈ సంఘములు ప్లెబిసైట్ నిర్వాహకుని పర్యవేక్షణ క్రింద పనిచేయగలవు. ఇండియా పాకిస్థాన్ ప్రభుత్వములు సంస్థానాధికారులు నిర్వాహకునికి ఈ కార్యక్రమంలో సంపూర్ణంగా తోడ్పడవలెను.

(II) ఆగస్టు 15 వ తేదీ తర్వాత సంస్థానంలో అక్రమ ప్రయోజనాలకోసం ప్రవేశించిన వారి నందరినీ సంస్థానం విడిచి వెళ్లిపోవలసిందిగా ఆదేశించడం అవుతుంది.

(7) (I) ప్లెబిసైట్‌లో పాల్గొనే వోటర్ల మీద ధనప్రలోభం ద్వారాగాని, ఇతర విధంగా గాని అక్రమమైన ఒత్తిడి రాకుండా చేయవలెను. సంస్థానంలోని అధికారులు ఇందుకు పూచీ వహించవలెను.

(II) సంస్థానంలోని ఏ రాజకీయపక్షమైనా న్యాయబద్ధంగా తన కార్యకలాపాలు సాగించుకోవచ్చును. కాశ్మీర్ ఇండియాలో చేరవలెనా? పాకిస్థాన్‌లో చేరవలెనా? అన్న విషయము మీద మతవర్గ విచక్షణ లేకుండా ప్రతివారూ తమతమ అభిప్రాయములను స్వేచ్ఛగా వ్యక్తము చేయవచ్చును. అందరికీ వాక్, ప్రచురణా, సమావేశస్వాతంత్ర్యాలు ఉండును. సంస్థానంలో ఒకచోటనుంచి ఇంకోచోటుకు యథేచ్ఛగా ప్రయాణం చేయవచ్చును.

(III) రాజకీయఖైదీలందరూ విడుదల చేయబడుదురు.

(IV) సంస్థానంలోని వివిధప్రాంతాలలో అల్పసంఖ్యాకవర్గాలకు సంపూర్ణ రక్షణ ఇవ్వబడును.

(V) అక్రమంగా ఎవ్వరినీ దండించడం జరగదు.

(8) ప్లెబిసైట్ నిర్వాహకుడు కావలసిన ఏ విషయంలోనైనా కమీషన్ సలహా సహాయాలు అడగవచ్చును. కమీషన్ ప్లెబిసైట్ నిర్వాహకుడికి కర్తవ్యంగురించి ఆదేశాలు ఇవ్వవచ్చును.

(9) ప్లెబిసైట్ పూర్తి అయిన తర్వాత నిర్వాహకుడు జనవాక్యనిర్ధారణఫలితాన్ని కమీషన్‌కూ, సంస్థాన ప్రభుత్వమునకూ తెలియజేయవలెను. ప్లెబిసైట్ నిర్బంధరహితంగా జరిగిందీ, లేనిదీ కమీషన్ ఆ తర్వాత భద్రతా సంఘానికి తెలియజేస్తుంది.

(10) యుద్ధవిరమణ సంధి ఒడంబడికమీద సంతకాలు అయిన తర్వాత ఆగస్టు 13 వ తేదీ తీర్మానంలో 3 వ భాగంలో చెప్పిన ప్రకారంగా సంప్రతింపులు జరిపి, ఇంకా తక్కిన సూక్ష్మవివరాలన్నిటినీ నిర్ధారణ చేయడం అవుతుంది. ప్లెబిసైట్ నిర్వాహకుడుకూడా ఈ సంప్రతింపులలో పాల్గొనును.

ఆగస్టు 13 వ తేదీ తీర్మానంలోనూ, పైన చెప్పిన ప్రతిపాదనలలోనూ సూచించిన కార్యక్రమాన్ని నిర్వర్తించడంకోసం కాశ్మీర్ కమీషన్ అనతికాలంలోనే ఇండియా ఉపఖండానికి తిరిగివచ్చుటకు నిర్ణయించినది.

* * * *

రాజ్యాంగ పరిషత్తు

1950 వ సం॥లో సాధ్యమైనంత త్వరగా సార్వజనీన ఎన్నికలను జరుపవలెనని రాజ్యాంగ పరిషత్ సారథ్యసంఘం అత్యవసర సమావేశంలో తీర్మానించినది. ఈ సమావేశానికి ప్రధాని నెహ్రూ సహాయప్రధాని సర్దార్ పటేల్‌లు హాజరయిరి. ఈ విషయమై సారథ్యసంఘ మీక్రింది తీర్మానమును రాజ్యాంగ పరిషత్తు ప్రస్తుతసమావేశములో ప్రతిపాదించుటకు నిశ్చయించినది.

"1950 వ సం॥లో సాధ్యమైనంత త్వరలో నూతన రాజ్యాంగము ననుసరించి శాసనసభలకు ఎన్నికలు జరుపుటకు తగిన సన్నాహాలను చేయవలెననియూ, వోటర్ల పట్టికలను తయారుచేయవలెననియూ, తత్సంబంధమైన అధికారులకు ఉత్తరువు లిచ్చుటకు రాజ్యాంగపరిషత్తు తీర్మానించుచున్నది."

వోటర్ల పట్టికలు, రాజ్యాంగ పరిషత్తు ఆమోదించినట్టి నూతనరాజ్యాంగ సూత్రముల ననుసరించి తయారుచేయబడునని తెలియుచున్నది. అనగా వాటిని తయారుచేయుటలో ఈ క్రింది సూత్రములు అనుసరించబడు నన్నమాట.

(1) భారతదేశపౌరుడు కాకపోయినను, లేక మనశ్చాంచల్యము కలిగినదని ఒక సక్రమన్యాయస్థానము నిర్ణయించినను, ఆ వ్యక్తికి వోటింగు హక్కు ఉండదు.

(2) వోటర్ల వయసును లెక్కించునప్పుడు 1949 జనవరి 1 వ తేదీనాటి వయసును లెక్కించవలెను.



(3) 1948 మార్చి 31 వ తేదీతో అంతమయే ఆర్థిక సం॥లో కనీసము 180 రోజులైనను వోటరు తన నియోజకవర్గములో నివసించి ఉండవలెను. అట్లు నివసించి ఉండనిచో అతని నా నియోజకవర్గములో వోటరుగా లెక్కించరాదు. ఒక వ్యక్తి తాను వనుక నివసించిన ప్రాంతములో కల్లోలములు ప్రబలుటచే భారతదేశప్రాంతములకు వచ్చినయెడల, తానే ప్రాంతములో స్థిరముగా నివసించదలచు కొనెనో ప్రభుత్వమునకు తెలియజేసిన, అతనికా ప్రాంతములో వోటింగు హక్కు ఇవ్వబడును.


ప్రస్తుతప్రభుత్వం సాధ్యమైనంతవరకూ అధికారములో ఉండవలెనన్న ఉద్దేశంతో ఎన్నికలను వీలయినంత వెనుకకు నెట్ట ప్రయత్నిస్తున్నదని ప్రతికూలపక్షమువారు పదేపదే ఆరోపించుటవలన, నెహ్రూ ప్రభుత్వం ఎన్నికలు ఎంతమాత్రమూ జాగు కారాదని కోరుతున్నది.

కాంగ్రెస్ కొత్త కార్యవర్గం

(1) పండిత నెహ్రూ (2) సర్దార్ పటేల్ (3) మౌలానా అబుల్ కలాం ఆజాద్ (4) రఫీ అహమ్మద్ కిద్వాయ్ (5) జగ్జీవన్‌రాం (6) పండిట్ గోవిందవల్లభపంత్ (7) సర్దార్ ప్రతాప్‌సింగ్ (8) డా॥ రాజేంద్రప్రసాద్ (9) డా॥ ప్రఫుల్ల చంద్రఘోష్ (10) శంకరరావ్ దేవ్ (11) శ్రీమతి సుచేతా కృపలానీ (12) కళా వెంకటరావు (13) ఎస్. కే. పాటిల్ (14) ఎన్. జి. రంగా (15) కామరాజ నాడార్ (16) దేవేశ్వర శర్మ (అస్సాం రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు) (17) శ్రీ నిజలింగప్ప. (18) శ్రీ గోకుల్‌భాయ్ భట్ (19) శ్రీ రామ్‌సాహే.

సర్దార్ వల్లభాయ్ పటేల్ కోశాధికారిగాను, కళా వెంకటరావు, శంకరరావు దేవ్‌గారు కార్యదర్శులుగాను ఉంటారు.

సంక్రాంతి-సూర్యోపాసన

శ్రీ వావిలాల సోమయాజులు

"బ్రహ్మస్వరూప ముదయే
మధ్యాహ్నేతు మహేశ్వరమ్
సాయం ధ్యాయేత్సదా విష్ణుం
త్రిమూర్తిశ్చ దివాకరః"

'వచ్చింది వచ్చింది పచ్చ సంక్రాంతి. వచ్చింది వచ్చింది లచ్చి సంక్రాంతి.' సంక్రాంతి మూడు దినాల పండుగ. ఆంధ్రులూ, తమిళులూ ఈ పండుగను మిగిలినవారికంటే విశేషంగా నెరవేస్తారు. దేశాచారాలు ఎన్ని విధాలుగ మారినా ప్రధానోద్దేశంమాత్రం సూర్యోపాసన. సంక్రాంతి పండుగ ముఖ్యంగా కాలంలోని మార్పును సూచిస్తుంది. సూర్యభగవానుడు సంక్రాంతినాటికి ఉత్తర దిక్కుగా ప్రయాణం ప్రారంభించి (డిసెంబరు 21) రెండు వారాలు దాటి ఉంటుంది. కానీ ఉత్తరాపథానికి ఆది అయిన మకరంలో పుష్య శుద్ధ పూర్ణిమ (జనవరి 14) నాడుగాని ప్రవేశింపడు. అందువల్ల ప్రాచీన కాలంనుంచీ సూర్యుని ఉత్తరాయణమును సంక్రాంతినాటినుండే పరిగణింపటం భారతీయసంప్రదాయం.

ఆంధ్రదేశంలో 'కన్యకలు' ధనుర్మాసారంభంనుంచీ 'గొబ్బిళ్లు' పెట్టుకుంటారు. ఇంటి ముందు రంగవల్లికలు తీర్చి, గోమయంతో అర్ధగోళాకృతులుగా 'గొబ్బిళ్లు' చేసి పసుపు కుంకుమలతో అలంకరించి పూల గొడుగులతో నిలుపుతారు. వీటిని చూస్తుంటే పురాతనబౌద్ధస్తూపాలు జ్ఞప్తికి వస్తుంటవి. స్తూపానికి దాగొబ్బ అనే పర్యాయపదం ఒకటి బౌద్ధ సాహిత్యంలో కనిపిస్తుంది. దానికీ 'గొబ్బికి' సన్నిహిత సంబంధం ఉన్నదని ఊహించవచ్చును. అనాది కాలంలో నాదమతప్రాబల్యమూలంగా ఇది మన దేశంలో నిలచి ఉంటుంది. కొందరు ప్రాతఃకాలంలో సగం ఉదయించిన సూర్యుణ్ణి చూచి స్థపతి (Architct) స్తూపరూపాన్ని చిత్రించి నిర్మించాడని అభిప్రాయ మిచ్చారు. నాగుల కాలపు స్తూపారాధనము (సూర్యారాధనము) తరువాత హిందూసంఘంలో గొబ్బిపూజగా ఏర్పడి ఉంటుందని నా అభిప్రాయము. ఇది ద్రావిడసంప్రదాయ మనీ, ఆంధ్రదేశంలోకి ప్రాకివచ్చిందనీ కొందరు సాంఘికశాస్త్రవేత్తల అభిప్రాయం ఒకటి ఉన్నది. (*M. N. Srinivass—Folk Songs, Journal of the University of Bombay Vo. XVIII Part I*) వీటి పౌర్వాపర్యాలను గురించి చరిత్రకారులు చర్చించవలసి ఉంది.

ఆంధ్రదేశంలో ఈ సంక్రాంతి పండుగ మూడు దినాలను భోగి, సంక్రాంతి, కనుము పండుగ లంటారు. భోగినాడు తెల్లవారకముందే 'భోగిమంటలు' వేసుకొని తలంటి పోసుకుంటారు. ఇవి బలిచక్రవర్తిఏలుబడిలో ఉండే దినాలని ఒక నమ్మకంకూడా ఆంధ్రదేశంలో ఉంది. ఇది ఇంద్రసంబంధమైన పండుగనీ వర్షాలూ, చలీ అంతం పొందించినందుకు అతనిని పూజించటమనీ కొందరి అభిప్రాయం. భోగినాటి సాయంత్రం బొమ్మలు పెట్టిస్తారు. ఇది బాలబాలికలకు పూర్వకాలంలో చిత్రకళ, శిల్పకళలతో పరిచయం కలిగించుట మని భావించవచ్చును. ఆనాడే 'గవిరమ్మను' పెట్టి ముత్తైదువలు మూడునాళ్లూ గంధతాంబూలాది సత్కారాలతోనూ, పూజా పురస్కారాలతోనూ పూజించి కనుమునాడు సాయంకాలం నదు లున్నచోట నదుల్లోనూ, లేకపోతే వాపీకూపాదుల్లోనూ ఓలలాడిస్తారు. అంతకు ముందు మేళతాళాలతో ఊరేగింపు జరుగుతుంది.

'గవిరమ్మపూజ' ఆశ్వీజమాసంలో జరగవలసిన పండుగ. గవిరమ్మ కృషికి అధిదేవత. ఆమెను పూజించటము భంగ్యంతరముగా చంద్రోపాసన. ఆయనకృపవల్ల పంటలు బాగా పండినందుకు కృతజ్ఞత చూపిస్తూ కార్తీక పౌర్ణమినాడు ఉపవాసం ఉండి 'ఐంద్ర పూజ' చేయటము ఆర్యసంప్రదాయము. కర్షకులు 'గవిరమ్మ' పండుగను అతివైభవంగా జరుపుతారు. భోగినాడు రాత్రి ఒక రజకస్త్రీ, బియ్యం పోయిన, దక్షిణతాంబూలంతో కమ్మరింటికి వెళ్లి అతడు అంతకు ముందు నిర్మించి ఉంచిన సంక్రమయ్య విగ్రహాలను మేళతాళాలతో తీసుకొనివచ్చి పండుగనాడు కనుమునాడూ పూజించి గౌరమ్మతోపాటు ఓలలాడిస్తారు. భోగినాడు సాయంత్రం బిడ్డలకు పళ్లు పోసి ముత్తైదువలకూ వాళ్లచేత తాంబూలాలిప్పించి దీవనలు పొందుతారు. కనుమ పండుగతో ప్రారంభించి నూతనవధువులు సావిత్రీగౌరి నోములు ప్రారంభించి తొమ్మిదిదినాలు తొమ్మిది నైవేద్యాలతో, అనేక నియమాలతో శ్రద్ధాభక్తులతో పూజిస్తారు. పుట్టింట పాకశాస్త్రవిజ్ఞానాన్ని నేర్చుకోటమా ఇది అని పిస్తుంది—నేడు కొందరు ఊహించేవాళ్లకు ఈ సావిత్రీ గౌరి నోములు. అకలంక పాతివ్రత్యము దీనికి ముఖ్యోద్దేశం. ఆ సందర్భంలో సావిత్రి ఆదర్శనారి.

సంక్రాంతిపండుగను పితృదినంగా పెద్దలు భావిస్తారు. ఆనాడు తర్పణాదికాలు వదిలిపెడతారు. శ్రద్ధాభక్తులతో 'సావిత్రి' జపిస్తారు. పూర్వరాజన్యులు హేమాద్రివ్రతఖండంలోని దానాలు చేశేవాళ్లు. ఆంధ్రదేశంలో రాజులు వేయించిన దానశాసనాలల్లో విశేషభాగం సంక్రాంతి పుణ్యకాలంలో జరిగినవై ఉంటవి. ఎంతటి పేదవినా, వైదికుడైనా ఆనాడు తిలతర్పణాలు విడిచి అధమం ఒక కూష్మాండాన్ని దానం చేసుకుంటాడు. ఇది విశ్వాండానికి ప్రత్యామ్నాయమైన దానం. జగత్సంజ్ఞ (*Symbol*). సంక్రాంతి నాడు 'పొంగలి' చేసుకొని గౌరమ్మకు, సంక్రమయ్యకు, ఇతరదేవతలకు నైవేద్యం పెట్టటం కనిపిస్తున్నది. 'పొంగలి' ఒక భోజ్యవిశేషము.

అరవలు సంక్రాంతిని 'పొంగల్' అంటారు. 'పొంగలి' పండుగకు మొదట నామమై, తరువాత ఆనాటి భోజ్యపదార్థానికి పేరై ఉంటుంది. 'పొన్' శబ్దానికి బంగారు అని అర్థము. 'సంక్రాంతి'ని 'బంగారు కాంతులు' అని వారు వ్యవహరిస్తారు. ఆ సూర్యుని 'హిరణ్మయుని'గా గణించటం వైదికము. వారు 'తాయ్ పొంగల్' అంటారు. తై నెలలో సంక్రాంతి రావటం దీనికి కారణము.

తమిళదేశంలో పూజాగృహాలలో చక్రాకృతిగ సూర్యుని సంజ్ఞను ఏర్పరచి ఆయన్ను నారాయణస్వరూపుణ్ణిగా పూజిస్తారట. కొత్త పంటలు రావటమూ, దానికి సూర్యుడు కారకుడని భావించటమూ దీని తాత్పర్యార్థంగా వారిలోనూ కనిపిస్తుంది. 'పొంగల్' పండుగ మర్నాటి దినాన్ని తమిళులు 'మాట్టు పొంగల్' అంటారు. అంటే పశువుల పండుగ. వారి పంటకు కారణం అయిన పశువులను వారు పూజిస్తారు. వాటికి స్నానంచేయించి పసుపు కుంకుమలతో అలంకరించి పూజచేసి హారతులిచ్చి గోవు పాటలు నంది పాటలూ పాడుతారు. తెలుగుదేశంలోనూ నందిపాటలు—'వీథి వీథులంట విడువమ్మ మానందినీ శివనందినీ' ఇత్యాదులు—వినిపిస్తుంటవి. 'రాగల్లుదున్న' పాట ఇటువంటిదే. సంక్రాంతికి తమిళదేశంలో కృషీవలుడు 'కోడె పందాలు' వేస్తుంటాడు. బాగా మేపి పందాలు కట్టి తవెట్లు, డోళ్ళు, మద్దెళ్లతో ఉత్సాహాలు కల్పించి కోడెలను పోట్లాడిస్తారు. ఇది చూచి తీరవలసినది. 'మాట్టు పొంగలి' పండుగలో 'జల్లికట్టు' చాలా ప్రశస్యంగా ఉంటుంది. మదించిన కోడెకు కొమ్ములకు కొంత ధనం సంచీలో పోసి కట్టి దానిని వశపరచుకున్నవాళ్లకు దానిని బహుమతిగా ఇస్తారు. ఇందుకోసం ఆ నేరులు బలశాలులు వచ్చి గాయాలకూ, రక్తస్రావాలకు ఓర్చి ఆ పశువులను లొంగదీసి బహుమతులు పుచ్చుకుంటుంటారు.

పొంగలిపండుగ మూడవనాడు తమిళదేశంలో 'కన్నెల పాటలు' స్త్రీలు పాడుతారు. ముఖ్యంగా ఇందులో కన్యలు పాల్గొంటారు. మూడవ దినం ఉదయమే లేనిని మామిడితోపుకు వెళ్లి, అక్కడ ఉన్న ఏడుగురు కన్నెరాళ్ల దగ్గరకు వెళ్లి, పూజ అయినతరువాత చక్రాకృతిగ చేరి, చేతులతో తాళం వేస్తూ పాటలు పాడుతారు. వాటినే 'కుమ్మి తట్టర పాట్టు' అంటారు. వంగి (కన్నెలకు) చప్పట్లు చరుచు పాటలని వీటి అర్థము. ఈ కన్నెలు ఎవరనే విషయంలో అభిప్రాయభేదాలున్నవి. వీరు ఎందరు అనే విషయం లోనూ అభిప్రాయభేదం ఉంది. కొన్నిట్లో ఏడుగురు అని కనిపిస్తున్నది. కన్నెపాటల్లో 'ఇంద తెరువిల్లె ఆరు కన్ని, అంద తెరువిల్లె ఆరు కన్ని' అనే పాటవల్ల పన్నెండు మందిగ వ్యక్తమౌతున్నది. కొందరు వీరు ప్రకృతిశక్తు లన్నారు. జైగన్ బాల్ అనే శాస్త్రజ్ఞుడు 'శక్తినుంచి ఏర్పడ్డ నూతనశక్తులు' అన్నాడు. (*Geneology of South Indian Gods, B. Ziegenbalg—Translated into English by G. J. Metzger, Madras—P P 36-7*) కొందరు ఈ కన్నెలను బ్రహ్మవిష్ణుమహేశ్వరుల ప్రకృతిశక్తు లన్నారు. కొందరు 1. మరియమ్మ, 2. ఎల్లమ్మ, 3. అంకాలమ్మ 4. భద్రకాళి, 5. పిండారి, 6. చాముండ 7. దుర్గ, 8. పురనైన, 9. పుడకాత్తైలన్నారు. ఇందులో చివర ఇద్దరూ అయనారుభార్యలట. తమిళనిఘంటువు వీరు ఏడుగురు అక్కచెల్లెళ్లనీ, వరుసగ పిరామణి, నవయాని, మాహేశ్వరి, కౌమారి, వారాహి, గుద్రాణి అని చెపుతున్నది. వీరు సంస్కృతసాహిత్యంలోని సప్తమాతృకలు.

దక్షిణభారతంలో కనుపించే ఆచారవ్యవహారాలల్లో కొన్ని ఆర్యసంప్రదాయాలూ, కొన్ని ద్రావిడసంప్రదాయాలూ కనిపిస్తున్నవి. ద్రావిడసంప్రదాయాలలో విశేషాలన్నీ అరవదేశంలో కనిపిస్తవి. ఒక రచయిత ఉద్దేశాన్ననుసరించి 'ఉత్తరసర్కారులవారు అరవదేశంనుంచి గొబ్బిపూజ, పొంగలినైవేద్యము గ్రహించినారు. వారు 'మాట్టు పొంగలి' గ్రహించలేదు. కడప, చిత్తూరుజిల్లాలకు తమిళదేశానికి దగ్గిరసంబంధం ఉండటంవల్ల అక్కడ పశువులపండుగకూడా కనిపిస్తున్నది. కన్నడులు 'పొంగలిని' పశుపూజను గ్రహించారు గాని ధనుర్మాసంలో 'గొబ్బిపూజ'ను, అక్కడి గొబ్బిపాటలను నృత్యాన్ని గ్రహించలేదు. కాని గొబ్బి, ఆంధ్రదేశంనుంచి తమిళదేశానికి వెళ్లినట్టు కనిపిస్తుంది బౌద్ధం ఆంధ్రంలో వ్యాపించినట్లు తమిళదేశములో లేదు. గొబ్బిపాటలు తెలుగుదేశంలో విశేషంగా కనిపిస్తున్నవి.

సంక్రాంతిపండుగను ఉత్తరాయణపుణ్యకాలం అని ఆంధ్రులు వ్యవహరిస్తారు. 'అయన' శబ్దానికి మార్గమని అర్థము. 'రషాభ్యాం నోణస్సమానపదే' అనే పాణినీయసూత్రంవల్ల 'అయణము' ఔతుంది. సూర్యుడు పన్నెండు రాశుల్లో ప్రయాణం చేయటానికి పన్నెండు నెలల కాలం పడుతుంది. ఆయన కటకాది నుంచి మకరంవరకూ దక్షిణంగానూ, మకరాదినుంచి కటకంవరకూ ఉత్తరంగానూ పయనిస్తాడు. అందువల్ల జ్యోతిషశాస్త్రజ్ఞులు సూర్యదేవుని మార్గాన్ని ఉత్తరాయణమనీ, దక్షిణాయనమనీ రెండు విధాలుగా విభాగించారు. 'పంచపాదం పితరం ద్వాదశాకృతిం దివ ఆహుః పరే అర్ధే పురీషిణమ్, అథేమే అన్య ఉపరే విచక్షణమ్ సప్తచక్రే షడర ఆహురర్పితమితి (ఋగ్వేదము 1-164-12). (కొందరు ఇతణ్ణి అయిదు పాదాలు పన్నెండు రూపాలు (ద్వాదశమాసాలు) కలిగిన పిత అనీ ఏడుచక్రాలూ ఆరు ఆరాలు (షడృతువులు) కలవాడనీ, వర్షప్రదాత అనీ అంటారు.) దీనిని బట్టి సూర్యుడు ప్రాణమనీ, కాలకర్త అనీ, విభక్త అనీ జగత్పిత అనీ భారతీయులు ఋగ్వేదకాలంనాడే గ్రహించినట్లు అర్థమౌతున్నది. ఈ శ్రుతి ప్రమాణానికి అనుగుణంగా ప్రశ్నోపనిషత్తులోని 'సంవత్సరో వై ప్రజాపతిః, తస్యాయనే దక్షిణం చోత్తరం చ తద్యే హ వై తదిష్టాపూర్తే కృతమిత్యుపాసతే, తే చాంద్రమసమేవ లోకమభిజయంతే, త ఏవ పునరావర్తంతే, తస్మాదేత ఋషయః ప్రజాకామా దక్షిణం ప్రతిపద్యంతే, ఏష హ వై రయిర్యః పితృయాణః (ప్రశ్నోపనిషత్తు-ప్రథమ ప్రశ్నః 9) (సంవత్సరము ప్రజాపతి. ఉత్తరదక్షిణాలు. ఆయన మార్గాలు. ఇష్టాపూర్తమొనర్చినవాడు చంద్రలోకాన్ని చేరుతాడు. ఇది పితృయానము) ఉత్తరప్రయాణాన్ని దేవయానంగా చెప్పినారు. అందువల్లనే అది పుణ్యకాలం ఐంది. 'శుభాన్ని' కలిగించేది కాబట్టి పుణ్యము. ఆదిత్యోహవై ప్రాణో; రయిరేవ చంద్రమా (ఆదిత్యుడు ప్రాణము; పదార్థ చంద్రుడు) అని శ్రుతి ప్రమాణాలు కనిపించటంవల్ల భీష్ముడు ఉత్తరాయణ పుణ్యకాలంలో మృతి పొందటంవల్ల పునర్జన్మ కలగదనే భావంతో దానిని ఆశించి నిరీక్షించారు. సూర్యుడు ఉత్తరాయణంవేళ జ్యోతిస్సును లోకానికి ప్రసాదించటంవల్ల పుణ్యనదుల్లో స్నానమూ, కూష్మాండాది మహాదానాలూ అప్పటివేళ చేయటం యుక్తమని ఆర్యులు భావించారు. ఇటువంటి విజ్ఞానంతో ఎవరైతే ఆరాధనను పూజిస్తారో, భావించి, దర్శిస్తారో వారికి పుణ్యలోకప్రాప్తి కలుగుతుందట? 'అథోత్తరేణ తపసా బ్రహ్మచర్యేణ శ్రద్ధయా విద్యయాత్మాన మన్విష్యాదిత్య మభిజయన్తే' అనేది దీనికి శ్రుతి ప్రమాణము.

పతంజలి యోగశాస్త్రాన్ని లోకంలో ప్రవేశపెట్టినతరువాత ఈ ఉత్తరదక్షిణాయనాలు రెండూ శారీరసంబంధమైన ఆదిత్యుని పరంగా అందులో ప్రవేశించినవి. కాశీఖండంలో మహాకవి శ్రీనాథుడు యోగశాస్త్రవిషయికమైన ఉత్తరాయణ దక్షిణాయన విభేదాన్ని క్రింది రీతిగా నిరూపించినాడు. 'ప్రాణంబు ఆదిత్యుండు. ఆదిత్యుం చంద్రుండు. ఇడానాడియందు చంద్రుండు వసియించియుండుం గావున నందు ప్రసంబుద్గమించు కాలంబు రాత్రి. ప్రవేశించుకాలంబు పగలు. పింగళానాడియందు సూర్యుం డధివసించుగావున మకరాయన సమయంబున దక్షిణ దిగవసితుండగు సూర్యుండు కర్కాటాయన పర్యంతంబు ఉత్తరంబు నడచుటం జేసి యుత్తరాయణం బయ్యె. ఈచందంబున పింగళాధిష్ఠితుండగు వసుండు యావత్కాలంబు నిడయందు సంక్రమించునంత కాలం బుత్తరాయణం బీప్రకారంబున దక్షిణాయనంబు నెఱుంగునది.' ఇది స్కాందపురాణ రహస్యము. మానవుని ప్రాణ ముద్గమించునట్లు జగత్ప్రాణమైన సూర్యుడు నాళముమండి బయలువెడలి తిరిగి నాళమును చేరినచో సూర్యగోళముండు.

సంక్రాంతిని ఉత్తరాయణ సంక్రాంతి అనటమే కాక సంక్రమణము అని అనటం కద్దు. 'సంక్రమయ్య' సంక్రమణానికి ప్రతీక. ప్రతిమారూపాన్ని పొందిన దేవత. సంక్రమణశబ్దాన్ని యోగశాస్త్రపరంగా మహాకవి శ్రీనాథుడు కాశీఖండంలోనే 'మొదల సుషుమ్న జొచ్చునిడ బుట్టిన గాడుపు కొంతసేపునం, బిదప సుషుమ్నబుట్టిన సమీరము జొచ్చు నిడాఖ్యశిరన్, మొదలను పింగళాఖ్య బవనముల్ వెనుకంబడి చొచ్చుగాన న, య్యుదినాలు సంక్రమంబులని యూహకు రాగ మహాతపస్వికోవిదుల్' అని అన్నాడు. సూర్యుడు దక్షిణమార్గాన నడుస్తున్నప్పుడు ఆయన కిరణాలవల్ల పుట్టిన గాలులు ఉత్తరాపథానవడటం ప్రారంభించిన తరువాత పుట్టిన గాలులతో తిరగబడి పోరాడటం వల్ల సంక్రమం ఏర్పడుతుంది.

మకరసంక్రాంతిని భారతదేశంలోని కొన్ని ప్రాంతాలవారు అజసంక్రాంతి అని కూడా వ్యవహరిస్తారు. ఋగ్వేదంలో ఇంద్రుడు చేసిన అనేక ఘనకార్యాలలో ఒకటి, ఒక మేక చేత పులిని చంపించటం. అది 'ప్రో చిత్తస్మై… సింహ్యం చిత్పేత్వేనా జఘాన (Viii-18-17)' అన్న సూక్తంవల్ల తెలుస్తున్నది. ఇది ఒకానొక జ్యోతిషాంశానికి పూర్వఋగ్వేదకవులు కల్పించిన కవితారూపమని నేటి భారతీయ జ్యోతిష శాస్త్రవేత్తల అభిప్రాయం. సింహరాశి అస్తమిస్తేగాని అజరాశి (మకరం) ఉదయించదు. పూషుని రథాన్ని అజము లాగినట్లు ఋగ్వేదంలో అనేక వర్ణనలు కనిపిస్తున్నవి. ఇది కేవలం అజము కాదు; కొంత గానము; కొంత రాజము. అందువల్ల

(0- పేజీ చూడుడు)

పరమానందాయ్

మూలం : 'గుడ్‌సోల్జర్ ష్వేక్'

"సహేంద్ర తక్షకాయ స్వాహా!"

రచన : జరోస్లావ్ హాసక్

అనుకరణ : 'అప్లవాన్'

౧౩

ఒకనాడు అపరసంజవేళ ప్రేగు పట్టణంలో ఒకమూల ఒక సారాదుకాణం ప్రక్కన గోడచాటున ఇద్దరు పెద్దమనుష్యులు ఒరుసుకొంటూ కూర్చుని గుసగుసలాడుతున్నారు. వాళ్లు కూర్చుని గుసగుసలాడుతున్న పద్ధతి చూస్తే సామ్రాజ్యాలను కూలదోసే కుట్రదారుల్లా అనిపిస్తున్నారు. ఒకడు పోలీసు దుస్తుల్లో ఉన్నాడు. ఒకడు మిలిటరీ వేషంలో ఉన్నాడు. ఒకడు రహస్యంగా చెప్తున్నాడు.

"రోజూ సాయంత్రం పూట, దాగీ అమ్మాయి, దాన్ని హోవిల్సెక్ స్క్వేరు మీదుగా పార్కుకు అటు షికారు తీసుకుపోతుంటుంది. కాని బలే కోట్లు రకంసుమా - కరచిందంటే అల్లాయిల్లా కాదు!" అని సోల్జరు వాడికి మరీ దగ్గరగా వంగి—

"అది మిసపరొట్టికూడా తినదు" అని రహస్యంగా పొడిగించాడు.

"పోనీ, ఎలుకల్ని తింటుందా?"

"ఊహూ! అదీ తినదు."

"మరి" అంటూ ఇద్దరూ నిరసనంగా ఊరుకున్నారు.

"మరి అయితే, ఏం తింటుందోయ్! అదివిచిత్ర మృగంలా ఉందే!"

"ఎడవిమృగమే! అదే వచ్చాయి - ఈ కుక్కలు కొన్ని చాటిని మరిగారాబం చేసి ఇల్లాగే పాడుచేస్తారు."

"అసలు జాతికుక్కేనంటావా? జాతికుక్క కాకపోతే మా లెఫ్టినెంటు పుచ్చుకోడు."

"జాతికుక్కే స్వేక్! నీ సందుకూ, ఆ కుక్క ఏం తింటుందో కొస్తనిగ్గా తెలుసుకొన్నావంటే మరునాటికి ఆ కుక్కను నీకు తెచ్చి అప్పచెప్పెయ్యనూ?"

"నే కనుక్కుంటాగా! ఓ గ్లాసు పుచ్చుకొని పోదాం పద." కుట్రదారులు మధుపానానంతరం చీలిపోయి తమ పనులమీద వెళ్లిపోయారు.

పరమాయి ఆ "జాతి"కుక్క ఏం తింటుందో తెలుసుకొనే ఉపాయాలన్నీ ఉపయోగించి, ఆ కుక్కను షికారు తీసుకొని వెళ్లే దాసీఅమ్మాయిని మంచిమాట చేసుకొని తెలుసుకొన్నాడు. పరమాయి మిత్రుడు తాను ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఆ కుక్కను మర్నాటికి లూకాష్ ఇంటికి తెచ్చి, గొలుసుతో కట్టి అప్పగిస్తూ, కుక్కకు ఎరగా ఉపయోగించిన ఆహారంకూడా మిగిల్చి అప్పచెప్పాడు.

పరమాయి మిత్రుడికి బహుమానం ఇస్తానన్నాడుగాని, స్నేహంలో డబ్బువిషయం ఎత్తకూడదంటూ ఆ మిత్రుడు పరమాయిదగ్గిర పిడోక్కలు పుచ్చుకొన్నాడు.

కుక్క ఇంటికి వచ్చేటప్పటికి లూకాష్ లేడు. ముందర, ఆ కుక్క గోలా అల్లరిచేసింది. ఏ తిండికి ఆశపడి, పరులచేతిలో చిక్కి పరమాయి దగ్గిరకువచ్చిందో, ఆ తిండి పెడ్తానన్నాకూడా తినకుండా మొరాయించి, మొరపెట్టి ఏడవటం మొదలుపెట్టింది. పరమాయి కుక్కను గొంకి తన్నాడు. చివరికి కుక్క లిన కర్మ అనుకుందో ఏమో, లొంగి, ఆ తిండికొస్త తిని సాయంత్రం లూకాష్ వచ్చేటప్పటికి పరమాయితో మంచి స్నేహం కుదుర్చుకొంది. పరమాయి ఏం చెప్తే అల్లా చేసేటట్టుంది.

సాయంత్రం ఆరుగంటలు లూకాష్ ఇంటికి వచ్చాడు. కర్త, కమాయి, దాన్ని కమాండరు రూపం చూసేటప్పటికి కుక్కకు అతి సంతోషమయింది. సగం తెగిన తోక ఊడించుకొంటూ, లూకాష్‌దగ్గిరకు వెళ్లింది.

లూకాష్‌కుకూడా కుక్క "జాతి" కుక్కగా కనిపించేటప్పటికి చాలా సంతోషం అయింది. లూకాష్ సంతోషంతో—

"ఒకేనోయ్ ష్వేక్! ఇది మంచి కుక్కేరా!" అని అడిగాడు సంతోషంతో.

"చిత్తమండయ్యా! మంచికుక్కేనండి! తమకోసం ప్రత్యేకంగా సంపాదించి తెచ్చానండి."

"మరి దీని కెంత ఇవ్వాలిరా!"

"చిత్తమండయ్యా! ఇది తమరికి కానుకగా ఇచ్చుకొన్నానండి - దీనికి ఖరీదు లేదండి"

"ఒకేనోయ్ ష్వేక్! దీనికి నీకు ఏభైరూపాయలిస్తాను. జీత మిచ్చేటప్పుడు జ్ఞాపకం చెయ్యి -"

"చిత్తమండయ్యా! ఇది కానుకగా ఇచ్చుకొంటున్నానండి. అందుచేత డబ్బు ఏమీపుచ్చుకోనండి."

లూకాష్ చిరుకోపంతో "ఒకేనోయ్! నామాట కాదని చెప్పకూడదని చెప్పలే - నువ్వు ఏభైరూపాయలు తీసుకోక తప్పదు. ఒకవేళ నే మర్చిపోతే జ్ఞాపకం చేసి తీసుకోవాలి, తెలుసా?" అన్నాడు.

"చిత్తమండయ్యా! తెలిసిందండయ్యా!"

"ఒకేనోయ్! దీనికి చీడపేలూ, అవి ఏమీ లేవు కదా! ముందు శుభ్రంగా స్నానం చేయించు. ఎల్లుండి నాకు సెలవు. సాయంత్రం షికారుకు తీసుకుపోతాను."

"చిత్తమండయ్యా! అల్లాగే చేయిస్తానండి. ఓచిన్న మాటఅండి, దీనికి కొత్త జాగాలం భయం అండి - అందులో ముఖ్యంగా హోవిలిసెక్ స్క్వేరు, అటు పార్కు, అవ్వేపుకు తీసుకెళ్లకండి - అటు ఓ పెద్ద వేటకుక్క ఉంది - కొత్తకుక్కను చూడగానే మీదపడి చంపేస్తుందండి".

"అల్లాగా! సరేలే! ఇంకపో, కుక్కకు నీళ్లు పొయ్యి."

ఇక్కడ పరమాయి కుక్కకు నీళ్లు పోస్తున్నాడు. అక్కడ కర్నల్ క్రాస్, తన కుక్కను ఎత్తుకుపోయిన దొంగలకు శాపనార్థాలు పెడుతూ, ఆ దొంగ కనపడితే వాడిని తను ఎల్లా ఎల్లా చిత్రవధ చెయ్యదలచాడో - ఎవ్వరికీ వాడిమీద అయిష్టం కలగజేస్తున్నాడో, ఆ దొంగ పట్టుబడ్డాక ఏయే శిక్షలు విధించాలో అన్నీ విపులంగా విపులీకరిస్తున్నాడు. కోపం వచ్చినప్పుడల్లా - ఈ "కుక్క దొంగతనం" విషయం - "ప్రేగు పత్రిక" లన్నిటిలోనూ డబ్బు ఖర్చుపెట్టి ప్రకటించాడు. కుక్కను తెచ్చిన వాళ్లకు ఏభై రూపాయలిస్తానని కూడా చేర్చాడు.

అతిగా, పరమాయి లూకాష్‌లకు తెలియకుండా, వాళ్ల నెత్తిమీదికి కాలకేతం ముంచుకొస్తూంది.

* * *

మూడోనాడు సాయంత్రం లూకాష్ కుక్కను తీసుకొని షికారు బయలుదేరాడు. షికారు బయలుదేరటమంటే కుక్కకూ సరదాగానే ఉంది. అతిఉత్సాహంతో లూకాష్ కాళ్లమధ్య గంతులేస్తూ గెంతుతూ బయలుదేరింది.

లూకాష్ తాను ఆ సాయంత్రం కలుసుకోబోయే యువతిమణిని గురించి ఊహాగానాలు చేసుకొంటూ, గాలిమేడలు కట్టుకొంటూ పరధ్యానంగా పోతున్నాడు.

"ఖబడ్దార్!" అని ఒక్క ఘనకంఠస్వరం ఆజ్ఞాపూర్వకంగా వినబడింది.

లూకాష్ విభ్రాంతుడై, పరిసరప్రపంచంలోకి వచ్చి హఠాత్తుగా ఆగి, ఎట్టఎదుట చూచాడు. తన కమాండెంట్ కర్నల్ క్రాస్, చూపుడు వేలు అల్లాడిస్తూ నిలుచుని ఉన్నాడు.

లూకాష్ తెలివి తెచ్చుకొని బూట్సులు తప్పున జోడించి నిటారుగా నిలబడి సలాం చేశాడు.

"ఏమయ్యా నీకు కళ్లు నెత్తిమీదికి వచ్చాయే! పై ఉద్యోగస్థులు అంటే లక్ష్యమే లేకుండా ఉందే!"

లూకాష్ తడబడుతూ, "చిత్తమండయ్యా, క్షమించండి. పొరపాటున చూడలేదు—"

"హూ! చూడలేదు" అని ఉరిమి వేలు ఆడిస్తూ "ఆ కుక్క!—"అంటున్నాడు.

"చిత్తమండయ్యా, అది మొన్నే కొన్నానండి"

"అది నాది! నాదని తెలియదూ! ఆఫీసర్లు ఎత్తుకొచ్చిన కుక్కలతో షికార్లు బయలుదేరుతున్నారే! ఎన్నాళ్లనుంచయ్యా, ఇల్లాంటివి మొదలు!"

లూకాష్ పిడుగుపడ్డ కంగారుతో మతిపోయినవాడిలాగా అయిపోయాడు.

"చిత్తమండయ్యా! ఇది నేను కొన్న కుక్కేనండి" అంటూ తడబడుతూ చెప్పాడు.

"ఎత్తుకొచ్చిన కుక్కలతో షికార్లు కొట్టడం "ఆఫీసర్" అయినవాడికి మర్యాదాస్వీకారమని తెలియదుటయ్యా! అసలైనవాడు కుక్కను కొనేటప్పుడు ఎత్తుకొచ్చిన కుక్కో, కాదో చూసుకోవద్దా!"

లూకాష్ లోపల పరమాయిమీద పళ్లు పటపట కొరుక్కుంటున్నాడు.

"ఇది తమదని నాకు తెలియదండి" అన్నాడు వినయవిధేయతలతో.

"తెలియదూ! తెలియదటయ్యా! పేపర్లలో ప్రకటనలు చూడలేదూ! రానురానూ ఏం ఆఫీసర్లు తయారౌతున్నారయ్యా! తమ పై ఉద్యోగులు చేస్తున్న ప్రకటనలన్నా చూడరే! ఛీ! ఛీ! ఎక్కడా డిసిప్లిన్ లేకుండా పోతూంది - నేను ఆ కుక్కను గురించి అంతా పత్రికలో డబ్బు ఖర్చుపెట్టి మూడు రోజులు ప్రకటిస్తూంటే నే! ఈ సైన్యమనేను ఏడాదిపాటు ప్రకటించినా మీరు చూడరు. ఏడాది ఏమిటి, వందఏళ్లు-ఆ మాటకొస్తే వేయిఏళ్లు - శతాబ్దాలు, సహస్రాబ్దాల తరబడి ప్రకటించినా మీరు చూడరు."

ఈ సంభాషణ సాగుతుండగానే కుక్క లూకాష్ చెయ్యి విదుల్చుకొని కర్నల్ క్రాస్ దగ్గరకు కులుకుతూ పోయి, "నీకూ నాకూ జన్మజన్మల బంధం" అన్నట్లు క్రాస్‌ను విరలించేసుకొని పెద మొహం పెట్టింది.

కర్నల్ వంక చూస్తున్నకొద్దీ లూకాష్‌కు లోపల మండిపోతుంది. గుండెలు మెలికపడ్డా గట్టిగానే అనకొని "సరే" కుక్క... మింగాడు.

"ఇల్లాంటి!" అంటూ కర్నల్ క్రాస్ లూకాష్‌ను పదిగజాలు తన వెంట నడిపించి, కొంత హితోపదేశం చేసి, ఇక పొమ్మని పంపించాడు.

లూకాష్ ఆ మహాశాసమాగమం తరువాత షికారంతా మర్చిపోయాడు. పరమాయి ఒక్కడే కళ్లముందు ఆడుతున్నాడు. పరమాయి కోసమని ఒరబరా ఇంటికి బయల్దేరాడు. పరమాయిని చిత్రవధ చెయ్యటానికి ఏ పద్ధతిలో వెళ్లాలా అని ఆలోచించుకొంటూ ఇంటి ముఖం పట్టాడు.

ఇంతవగ్గిర పరమాయి ఇంకో నౌకరుతో కులాసాగా కబుర్లు చెప్పుకొంటూ, ... నెగ్గ్యవినాశన్య ... చేస్తున్నాడు. వినేవాడికి ఉంటేకుంటే, ప్రతిఒక్క మాటకూ పరమాయిని రాజద్రోహానికి ద్వీపాంతరవాస శిక్ష వెయ్యవచ్చు.

లూకాష్ ఇంటిలోపలికి అడుగుపెట్టగానే పరమాయివంక ఉరిమి చూసి, తనవెంట గదిలోకి రమ్మని సైగచేసి గదిలోకి కదిలాడు.

ఆ వచ్చిన నౌకరు లూకాష్‌చేత కొన్ని కాయితాలు సంతకం చేయించుకోటానికి వచ్చాడు. లూకాష్ సంతకాలు పెట్టి ఆ కాగితాలు పంపేసి, పరమాయిని లోపలికి పిల్చి నిలబెట్టుకున్నాడు. లూకాష్ కుర్చీలో కూర్చుని, చిత్రవధలో మొదటిఘట్టంలో ఏం చెయ్యాలా అని ముందు పళ్లూడగొట్టాలా, తలపగలగొట్టాలా అని ఆలోచిస్తున్నాడు. పరమాయి కుక్కలా పరమాయి వంక చూస్తున్నాడు. అమాయికంగా, పసిపాప అమాయికత్వంతో పరమానందం ఒలకబోస్తూ పరమాయి నుల్చున్నాడు. రాబోయే ఉప్పెనకు సూచకమైన ఆ నిశ్శబ్దంకూడా పరమాయికి ఏమీ అనిపించలేదు. ఆ నిశ్శబ్దాన్ని భంగపరుస్తూ తన ధోరణిలో సానుభూతిభావాలు యజమానికి వెలిబుచ్చాడు పరమాయి.

"చిత్తమండయ్యా! మన పిల్లి మనకు దక్కకుండా పోయిందండి. ఆ పాలి అంతా తినేసిందండి. అవి పడలేదు, కాబోలు ఇట్టే చచ్చిపోయిందండి. కొన్నిగదిలో ఈడ్చేశానండి. కాని పాపం మా మంచి పిల్లండి! నిజంగా మనకు మళ్లీ అల్లాంటి మంచిపిల్లి దొరకదండి."

లూకాష్ రెండు చేతుల్తో తల పట్టుకొని మాట్లాడలేక నిట్టూర్చుకొన్నాడు. "ఓరి భగవంతుడా! ఇల్లాంటి మొద్దు... ఏమిటి చెయ్యటం?... అల్లా మాసే... ఏం చెయ్యను?" అనుకొన్నాడు లోలోపల.

లూకాష్ ఏమీ అనకపోయేటప్పటికి ... చచ్చినా పరవా లేదన్నట్టు ధైర్యం తెచ్చుకొని పరమాయి మళ్లీ ధోరణి సాగించాడు.

లూకాష్ ఒక్క ఎగురు ఎగిరి, పిడికిలి బిగిస్తూ పరమాయి ముందు నిలచాడు కాని అనుకొన్నట్టు మొగంమీద కొట్టలేకపోయాడు. చివరికి పరమాయి ముక్కు కెదురుగా పిడికిలి ఆడిస్తూ పళ్లు కొరుకుతూ—

"ఒరేయ్! ష్వేక్! ఆ కుక్కను ఎత్తుకువచ్చావా కాదూ?"

"చిత్తమండయ్యా! లేదండి, ... మీరొస్తే కుక్కను తీసుకొని వెళ్లిపోదామండి. ... నేను ... ఉంటానండి - ఏదే ఇవాళ మీరు కుక్క లేకుండా ... వచ్చేటప్పటికి ... ఏమి ... జరిగినట్టుం ... నండి—"

"ఒరేయ్! ఓరి ...! ఓరి ... అంట్లవెధవా - దొంగ కుయ్యా! దొంగ ... సాంబ తంతాను - నువ్వు ... కూడదొక్క ... అయి ఉండాలి, - లేదా ... అయి ఉండాలి - ... ఆ కుక్క ఎక్కడిది ... కుక్కలు ... నీకు తెలియదూ? నిజం చెప్పు, దొంగతనంగా ఎత్తుకొచ్చావా లేదా!"

"చిత్తమండయ్యా! నేను కుక్కను దొంగతనంగా ఎత్తుకు రాలేదు!"

"అది దొంగతనంగా ఎత్తుకొచ్చిన కుక్క అని నీకు తెలుసా?"

"చిత్తమండయ్యా! ఆ విషయం తెలుసండి!"

"ఓరి మూర్ఖుడా—ఓరి అప్రాచ్యుడా - ... తెలిసుండి అల్లాంటి కుక్కను నా కెందుకు అంటకట్టావురా! ఒరేయ్ ష్వేక్! నిన్ను ... చేస్తానురా - ... - ఇంత తెలివితక్కువ మొహాన్ని ... నా!"

"చిత్తమండయ్యా! తెలివితక్కువ వాడినేనండి!"

"... ఎత్తుకొచ్చిన కుక్కని, తెలిసి ఉండీకూడా నా కెందుకు అంటగట్టావురా?"

"చిత్తమండయ్యా, తమర్ని ... అని ... చేశానండి". అంటూ ... పరమాయి ... వంక చూశాడు.

... "... నేనేం పాపం చేశానని నాకీ ... అని తలమొత్తుకొంటూ ... చివరికి పేపరు ... పరమాయిని ఆ పేపర్లు ... న్నాడు.

పరమాయి పేపరు చదువుకొని సంతోషంతో, "చిత్తమండయ్యా! ఇదిగోనండి, ఇక్కడ అంతా రాశారండి! అరే కుక్కను

(20 వ పేజీ చూడుడు)

భారతి రజతోత్సవము

సువర్ణపీఠమున ప్రతిష్ఠింపబడ్డ భారతికి రచయితలు సు-వర్ణప్రతిష్ఠ కల్పించుచున్నారు

డిసెంబరు 8-వ తారీఖు శనివారము సాయంత్రం, శ్రీబాగ్‌లో భారతి రజతోత్సవసభ మహావైభవముగ జరిగింది. పురప్రముఖులూ, ఆంధ్రదేశము మూలల నుండి వచ్చిన పెద్దలూ, పండితులూ, కవులూ, పలువురు సభ నలంకరించారు. శతావధాని బ్రహ్మశ్రీ వేలూరి శివరామశాస్త్రిగారు సభకు అధ్యక్షత వహించారు. సభ్యులంతా తేనీటి విందు ఆరగించాక, భారతీప్రార్థనతో సభా ప్రారంభ మయింది. శ్రీ శంభుప్రసాద్‌గారు, భారతిని స్థాపించుటలో కళాప్రపూర్ణ శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారి ఆదర్శములను, వారు అనుసరించిన సంప్రదాయములను తమ స్వాగతోపన్యాసంలో వివరించారు. ఈ ఇరువది ఐదేండ్లుగా, భారతి భాషాసేవ చేయటానికి ఎల్లా పూనుకొంది, రచయితల ఆదరసహకారాలు భారతికి ఎట్లా లభించింది, ఎప్పటికప్పుడు దేశంలో విద్యాక్రమాన్ని భారతి ప్రతిబింబించి ప్రస్ఫుటీకరిస్తూ విద్యావ్యాప్తికి ఎట్లా తోడ్పడింది, మొదలైన, భారతి సాధించిన కార్యకలాపములను వివరించి, పూర్వ రచయితలకూ ప్రస్తుతరచయితలకూ అందరికీ అభినందనాలు తెల్పుతూ, ఈ సంవత్సరాంతంలో భారతిలో ప్రకటితమైన ఉత్కృష్టరచనకు శ్రీ నాగేశ్వరరావుగారి పేర వెయ్యిన్నూటపదార్లతో సన్మానించదలచుకున్నామని ప్రకటించి, సభ్యులకు సంతోషం చేకూర్చారు.

శివరామశాస్త్రిగారు తమ అధ్యక్షోపన్యాసంలో, తెలుగు పత్రికల ప్రథమ స్వరూపం కద్దునుంచీ వివరిస్తూ, భారతిని స్థాపించడం తలపెట్టిన శ్రీ నాగేశ్వరరావుగారు భారతికి-సువర్ణపీఠం స్థాపించారనీ - ఆయనకు ఆంధ్రదేశం సువర్ణ విగ్రహం స్థాపించాలనీ ఉపదేశించి, కవులు సు-వర్ణాలతో ఈ ప్రస్తుత దైనందినమూ చేస్తూనే ఉన్నారని నుతించారు.

తరవాత సభ్యుల పెద్ద ఉపన్యాసాలు జరిగాయి. శ్రీ వేటూరి రామేశం, శ్రీపాద గోపాలకృష్ణమూర్తి, స్వామి శివశంకరశాస్త్రి, కోలవెన్ను రామకోటేశ్వరరావు, విశ్వనాథ సత్యనారాయణ, ఖాసా సుబ్బారావు, [illegible] చంద్రశేఖర అయ్యర్, [illegible] వెంకటకృష్ణశర్మ, పెండ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రి, దేవులపల్లి కృష్ణశాస్త్రి. అనంతరం రుక్మిణీనాథశాస్త్రిగారు భారతి చేసిన ఉత్కృష్టసేవను ఉగ్గడిస్తూ, భారతిని ఆశీర్వదిస్తూ ఉపన్యసించారు. బులుసు వెంకటేశ్వర్లుగారు భారతిపై పద్యాలు చదివారు. భారతి రజతోత్సవ సంచికలను సభాసదులందరికీ పంచిపెట్టారు. అధ్యక్షుల ఉపసంహార వాక్యాల అనంతరం శ్రీ శంభుప్రసాద్‌గారు, సభ్యులకు వందనసమర్పణ చెయ్యటంతో రాత్రి 9 గంటలకు జయప్రదంగా సభ పూర్తి అయినది. భారతీసంపాదకుల స్వాగతోపన్యాసాన్ని, [illegible] అధ్యక్షోపన్యాసాన్ని [illegible] ప్రచురిస్తున్నాము.

స్వాగతోపన్యాసము

మహాశయులకు స్వాగతం.

మీలో చాలామంది భారతిజననాన్ని ఎరిగినవారే. అపుడే 25 సం॥ములు గడచి 26 వ సం॥ము ఆరంభమైంది.

పత్రికా నిర్వహణతో పరిచయమున్న వారికి, ఒక పత్రిక— అందులో సాహిత్య చరిత్ర, కళ, శాస్త్రవిషయాలకే ప్రాధాన్యమిచ్చే భారతివంటి పత్రిక నిర్విఘ్నంగా పాతికేళ్లు సాగుట విశేషమైన విషయం అనటలో అతిశయోక్తి లేదేమో? పత్రికాస్థాపన నిర్వహణ నేడు అతిసులభంగా కనపడవచ్చు. కాని భారతిని ఆరంభించేనాటికి అది సాహసకార్యమే. "సామాన్యముగ, పత్రికా ప్రచురణము నందుగల సాధకబాధకము లనుభవ వేద్యములైననూ ఈ క్రొత్తప్రయత్నము సాహసకార్యముగా కనపడును." అని ప్రథమ దశకుడే భారతి తొలిసంచికలో చెప్పారు. కాబట్టి భారతి తనయాత్రలో ఒకఘట్టము చేరిన దనే నేటి సంతోషం. ఆ సంతోషాన్ని పురస్కరించుకొని, పెద్దల ఆశీర్వచనాలను పొందడానికిగాను, సంప్రదాయాన్ననుసరించి "రజతోత్సవ"సభను ఏర్పాటు చేయడమైంది— అంతేకాని స్వకీయ ప్రతిష్ఠాప్రదర్శనానికి కాదని మనవి. ఆంధ్రవికాసానికి సర్వతోముఖంగా దోహదమిచ్చి అమరత్వాన్ని పొందిన భారతి సంస్థాపకుడు, శ్రీ విశ్వదాత, కళాప్రపూర్ణ నాగేశ్వరరావు పంతులుగారిని ఈ శుభసమయమున స్మరించి అంజలు లర్పించుచున్నాము. ఆ మహామహుని చేతి చలువ, సంకల్పబలమే కాని, మా నిర్వాహక మేమాత్రము కాదు.

'భారతి' స్థాపనకు ప్రేరేపించిన కారణాలు

రుధిరోద్గారి పుష్యమాసమున భారతి ప్రథమసంచిక వెలువడినది. భారతి స్థాపనకు ప్రేరేపించిన కారణాలేవో నాగేశ్వరరావుగారు ప్రథమసంచికలో విశదీకరించారు. భారతి అని నామకరణం చేయడానికి ఎంతో ఆలోచించారు. "భారతి సుదరంచి, శుభస్థితి కల్పింపవలయునను సంకల్పము భారతిహృదయమునందు కలిగినది. భారతి దేశభాషారీతుల ననుసరించి బహురూపములు వెల్లివిరులను వలయుచున్నది. ఆంధ్రభారతియును, వంగభారతియును, కర్నాటకభారతియును భారతీ స్వరూపములు. శ్రీకాకుళమునుండి నాసికవరకును మహావైభవ విలాసములతో పూర్వ మానందమున నాంధ్రావనియందు విహరించిన భారతి ఇపుడు పరాధీనయై దైన్యము నవలంబించుచున్నది. ఆంధ్రయువ జనహృదయ ముత్సాహపూరితమై వర్తమాన సమయమునందు భావికర్మరంగము లందు నిర్మాణపూర్వ మవలంబించుటకు పరితపించుచున్నది. ఆంధ్ర హృదయము నందు స్వకీయమైన స్వరూపభావముల నిర్ణయించి స్వకర్మము నారాధింపవలెనను సంకల్పము కలిగినది. ప్రజాదృష్టిని నవీన ప్రవృత్తులందు లగ్నము చేయవలసిన అవసరము కలిగినది. ఆ యవసరము లను సఫలము చేయుటకు ఆంధ్ర ప్రపంచము పూర్వాపర సంస్కారములను సమన్వయము చేయుటకు పూనుకొనుచున్నది. ఆంధ్రభారతియును ఆంధ్ర ప్రవృత్తిని వ్యక్తము చేయుట కవతరించినది." అని

భారతి అవతరణమునుగురించి శ్రీ నాగేశ్వరరావుగారు కారణాలను వివరించారు.

కృషిస్వరూపం

ఆంధ్రవ్యక్తిత్వ పరిణామ నిరూపణకు భారతి సాధనము కావలెనని ఆశించి, ఆ పరిణామ నిరూపణకు అవసరమైన కృషి స్వరూపంకూడా నివేదించుచున్నారు. "విషయగాహనమునకు సాధనములైన ప్రాచీనమందిరములు, బౌద్ధస్తూపములు తామ్రశిలాశాసనములు, తాళపత్రగ్రంథములు, కళావిచిత్రములు, వాఙ్మయస్వరూపములు నిగూఢములై ప్రకాశము నపేక్షించుచున్నవి. ఆంధ్ర వ్యక్తిత్వ ద్యోతకములైన అమరావతి సాంచీ మొదలైన వస్తుస్తూపముల వైభవము అజ్ఞాతముగా నున్నది. శాసన పరిశోధనాలయములందు వందలకొలది శాసనములు క్రుళ్ళిపోవుచున్నవి. ప్రాచ్యలిఖిత పుస్తక భాండారమునందు తంజావూరు పుస్తక భాండారములందును వ్రాతప్రతులు శిథిలము లగుచున్నవి. అజంతాయందలి చిత్తరువులు ప్రకాశమును కోరుచున్నవి. రసవంతమైన వాఙ్మయము పరిశీలనమును కోరుచున్నది." అని కృషి స్వరూపమును వర్ణించారు. ఈ 25 సం॥లు ఆ రీతినే భారతి కృషి చేసింది. భాష వాఙ్మయము కళ మొదలైన విషయము లన్నిటినీ సాదరభావంతో చర్చించుటకు అవకాశం కల్పించింది. తెలుగుల చిత్రకళా వైభవాన్ని చిత్రించి చూపించింది. శాసనములు, కైఫీయతులు మొదలైన పూర్వ ఆంధ్రచరిత్ర సాధనములకు, పరిశోధనలకు అమితోత్సాహము నిచ్చినది. వివిధ సాహిత్యరీతులను ఒకేమనస్సుతో అందుకొన్నది. ఒకవిధంగా భారతిలోని వ్యాసాలు ప్రమాణ ప్రసిద్ధిని పొందినవనటం అతిశయోక్తి కాదనవచ్చు.

సాహిత్యవర్గము లన్నిటిని సమన్వయించుటే ప్రధానాశయం

భారతి ఆరంభించేనాటికి తెలుగు సాహిత్యరీతులలో విప్లవ మారంభమైనది. సాహితీసమితి ఆరంభించిన ఉద్యమం ప్రజ్వలితమవుతోంది. "పూర్వాపరసంస్కారములను సమన్వయము చేయు" ఆశయాన్ని అనుసరించి, ఇటు సాహిత్యవిప్లవకారులకు, అటు పూర్వసాహిత్యాభిమానులకు సమాన స్థాన మిచ్చింది. నాటినుండీ నేటివరకూ వచ్చిన వివిధ తెలుగుసాహిత్య వెలుగులతో భారతి ప్రకాశించినది. సాహితీసమితి ప్రారంభించిన ఉద్యమంతో సాహిత్య విప్లవ మాగలేదు. సాహిత్యం వాస్తవికజగత్తును అంటిపెట్టుకొని ఉండాలన్న ఉద్యమం బయలుదేరింది. "వాస్తవిక కవిత", "అతివాస్తవిక కవిత", "అభ్యుదయ కవిత" ఈ నూతనఉద్యమా న్ననుసరించే బయలుదేరినవి. ఇవన్నీ సాహిత్యపరిణామక్రమంలో ఉద్భవించినవే. ఈ భిన్నస్వరూపా లన్నియు ఎప్పటికప్పుడు భారతిలో మెరసినవి. సాహిత్యవర్గము లన్నిటినీ సమన్వయించుటే భారతిప్రధానాశయం. భవిష్యత్తునందుకూడ ఇదే రీతిని నడచి సకల సాహితీపరుల మన్ననలను పొందగలదని ఆశిస్తున్నాము.

భారతీయాత్రావిజయమునకు తోడ్పడిన సాహిత్యోపాసకులకు, చిత్రకారులకు వందనములు. వారందరి సహకార అభిమానములతో ఇతోధికముగ, తెలుగు సాహిత్య భవిష్యదుజ్జ్వల స్వరూపాన్ని ప్రతిఫలించుకుంటూ భారతి ప్రతిభాయుతంగా తన యాత్రను సాగించుకోగలదని ఆశిస్తున్నాము.

భారతి నిర్వహణలో, అన్నివిధముల తోడ్పడిన సహచరులందరికీ కృతజ్ఞత తెలుపవలసి యున్నది. వెనుకటివారల సేవను కూడ ప్రస్తుతించుట అవసరము. ఈ రజతోత్సవ సందర్భమున భారతికి అభినందనలను, ఆశీస్సులను పంపినవారందరికీ నమస్కృతులు.

ఈ రజతోత్సవసభకు అధ్యక్షతవహించవలసినదిగా శతావధాని శ్రీ శివరామశాస్త్రి గారిని ప్రార్థిస్తున్నాను. వారు కేవలం శతావధానులే కాదు. తెలుగుసాహిత్యాన, వారనుసరించని మార్గం లేదు. పండితులు, విమర్శకులు, కవి, తాత్వికుడు. భారతికిఆత్మీయులుకూడ. వారివలె భారతీయ, భారతీయేతర భాషల పెక్కింటిలో పరిచయమే గాక పాండిత్యముకూడా సంపాదించుకున్నవారు చాలా అరుదు. అన్నిభాషలలో పరిచయం ఉండటంచేత తెలుగుసాహిత్యానికిపరభాషలనుంచి తెచ్చుకోగలిగిన సంపదను సమకూర్చిపెట్టారు. వారి ప్రతిభను గురించి 1911 సం॥ము గుంటూరు కాలేజీలో శతావధానము అయిన తరువాత, తిరుపతి కవి ఇలా అన్నారు.

'జగతీనాథులు పెక్కుసంవిదముతస్వాంతంబులన్ గాన్కలంపగ, సాంగంబు సలక్షణంబుగ శరద్ద్వావింశతిన్ జేర్మి హెచ్చగ, మా యేలిన యీ వధానకవితాసామ్రాజ్య భారంబు మోయగ, పూనంగదనయ్య తండ్రి శివరామయ్యా చిరంజీవివై.'

అవధానసామ్రాజ్యభారం వహించిన వారికి, ఈ సభానిర్వహణ ఏమీ భారం కాదు.

మా ఆహ్వానం అంగీకరించి పిలుచేసి కొనివచ్చినందుకు మీ అందరికి కృతజ్ఞతా వందనములు.

ఉత్కృష్టరచనకు బహూకరణ

ఒక చిన్న విషయం. ఈ సంవత్సరాంతంనుంచీ భారతిపక్షమున ఒక నూతన సంప్రదాయాన్ని ప్రారంభించ సంకల్పించాము. ఏ సంవత్సరాని కా సంవత్సరం భారతిలో ప్రచురణ అయిన రచనల్లో ఉత్కృష్టమైనదాన్ని పురస్కరించుకొని రచయితను రు 1116/-తో సన్మానించ దలచినాము. 1949 సం॥ భారతి సంపుటాలనుంచి ఎన్నుకోటం ప్రారంభ మవుతుంది. 1950 సం॥లో ప్రథమబహూకరణము. బహూకరణము భారతిస్థాపకులైన నాగేశ్వరస్మృతిపేరట జరుగుతుంది. ప్రస్తుతము సంకల్పంమాత్రం తెలియజేశాము. దానిని నిర్ణయించే విధానం పెద్దలతో సంప్రదించి త్వరలో ప్రకటించుతాము.

అధ్యక్షోపన్యాసము

భారతి జరిపే [illegible] తాల [illegible] మహోత్సవంలో [illegible] ఆధిపత్యం అంగీకరించడానికి నాలో నాకే సందేహంగా ఉన్నది. ఎందుచేత, నంటే నేనొక పత్రికాధిపతిని కాను, సంపాదకుడనుకాను, పత్రికా నిర్వహణంలో కష్టాలుపడినవాడను కాను కాబట్టి, ఈ విషయంలో—

"బలము నీవ నాకు భక్తుండ నెవరికి
నాలు [illegible] లేని యట్టివాడ;
కావు నన్ను నధిక కారుణ్యమున నిప్పు
నుజ్జ కమలదళ మనోజ్ఞనయన!"

అని భీష్ముడు శ్రీ కృష్ణుని కోరినట్లు మీ అనుజ్ఞ కోరవలసినవాడను.


పోని రచయితల పక్షానయినా గొంతు మేలి మాటలు చెప్పగలనా అంటే ఆ సంసారంకూడా నేను చిన్నగా నిర్వాకం చేసినవాడను కాను. కాబట్టి సముగులు నే పక్షంలోనే ఉండి అసమర్థులను పైకి తీసుకోరావడానికి చేసిన ప్రయత్నానికి ఫలితంగా నే నిందుల కంగీకరించవలసి ఉన్నది. సంపాదకుల విషయంలోనూ రచయితల విషయంలోనూ నేను చెప్పగలవి అతి సాధారణ విషయాలు. సమాజబుద్ధినీ

(19 వ పేజీ చూడుడు)

ధార్ కమిటీ నివేదిక

శ్రీ తెన్నేటి విశ్వనాథం

[శ్రీ విశ్వనాథంగారు ధార్ కమిటీ నివేదికపై వ్రాసిన రెండో వ్యాస మిది. దీనిలో ఆంధ్రరాష్ట్రం, ఆర్థికంగా స్వయంపోషక రాష్ట్రమేనని విశ్వనాథంగారు ఘంటాపథంగా నిరూపించారు. మద్రాసు ప్రభుత్వ ఆర్థిక స్వరూపమును జిల్లాలవారిగా ఆదాయవ్యయాలను, ఆంధ్రరాష్ట్ర జిల్లాల స్వయంసమృద్ధ స్థితిని క్షుణ్ణంగా అవగాహన చేసుకొన్న కొద్ది మందిలో విశ్వనాథంగారు ఒకరు. ఆంధ్రరాష్ట్రవాంఛ కేవలం సెంటిమెంట్సు ఆధారంగా జన్మించింది గాదని, యాథార్థ్య స్థితుల అవసరఫలితంగా రావలసినదని, వాస్తవిక దృష్ట్యా, ఆర్థికవ్యవహారములను విశదీకరించి, ఆంధ్ర రాష్ట్రవాదానికి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు ప్రాబల్యం చేకూర్చారు.—సం.]



...ష్టద్దు, అని చెప్పి వదలక ఒకరాయి మనమీద విసరి మరీ వెళ్లారు ఈ కమిషనువారు. ఆర్థిక విషయమయి ఒక ప్రకరణము వ్రాశారు. వ్రాశారు అంటే సరికాదేమో, కార్యదర్శి శ్రీ బానర్జి గారు వ్రాసిన ప్రకరణ మది. అనగ మిగిలిన సభ్యులు ముగ్గురు తమకు దాని బాధ్యత లేనట్లు, ఆ ప్రకరణము ఆయన చేరిన ప్రకటించారు. శ్రీ బానర్జిగారు విశాఖపట్నమందు నేను సాక్ష్య మిచ్చేటప్పుడు కొంతవరకు ఉన్నారు కాని; కమిషనుముందు జరిగే సాక్ష్యప్రశ్న ప్రత్యుత్తరాది చర్యలతో ప్రసక్తి లేకుండా వేరే గదిలో అంకెల మస్య మకంవేసుకొని ఉండేవారు. వీరు చెన్నపట్నం ప్రభుత్వంవారు ఇచ్చిన అంకెలు ప్రకారం వల్లినట్లు వ్రాశారు. చెన్నపట్నం ప్రభుత్వంవారు, ఎక్కౌంటెంటు జనరలు ఇచ్చిన అంకెలను వీరికి రవాణా చేశారు. చెన్నరాష్ట్రం మొత్తంపైని, మొత్తపు అంకెలు సరియైనవి అని అందరు ఒప్పుకోవలసినదే. కాని జిల్లాల వారిగా ఆదాయవ్యయములు పంచేటప్పుడు చేరిన అంకెలు చూచి నట్లయిన విపరీత ఫలితములు పొందినవి. పోనీ, వారి దగ్గర పుచ్చుకున్న అన్ని అంకెల జాబితాలను, కమిషనువారు అచ్చువేసినట్లయితే బాగుండేది. చెన్నపట్నం రాజధాని మొత్తం అంకెలు ప్రకటించలేదు; ఆంధ్ర, కేరళ, కర్నాట భాగములు పో మిగతా తమిళ జిల్లాల తాలూకు అంకెలు ప్రకటించలేదు. తెలుగు జిల్లాల ఆదాయ వ్యయములు విభజనానంతరము ఏలాగుంటాయి అని వేసి, ఏడాదికి ఆరుకోట్లు డెఫిసిటు ఉంటుందని వ్రాశారు. అంటే తమిళ రాష్ట్రము మిగులు (సర్ప్లస్) గలిగిన రాష్ట్రమనిన్నీ, ఆంధ్ర రాష్ట్రము తగులు (డెఫిసిటు) రాష్ట్రము అనిన్నీ ధ్వని కలిగేటట్లు ప్రకటన చేశారు. రాష్ట్రం ఇవ్వనివ్వండి మానివ్వండి కాని ఈ ధ్వని మాత్రం అన్యాయం, ఆధారం లేనిది. వారుగారు ఇంత పెద్ద రాష్ట్రవిషయమయి మిగులు తగులు అనే ప్రసక్తి ఉండదని, నాతో చెప్పినారు. అందుచేతనే, అసలు నివేదికలో రాష్ట్రము వద్దనుటకు, ఈ ప్రసక్తికాని, ఈ హేతువుకాని నిరూపణ కాలేదు.

అయినప్పటికి ఇందలి నిజానిజములు తెలిసికొనుట మనకు కర్తవ్యము.

వీరు వసిన అంకెల విషయమయి మరియొక్క వివరముకూడా మనము తెలిసికోవాలి.

శతాబ్దమున్నర ఏకరాష్ట్రముగా ఉండుటవలనున్నూ, ద్విభాషాప్రాంతాలుండుటవలనున్నూ ఆదాయవ్యయములు అన్నీ అణాపైసలువరకు జిల్లాలవారిగ లెక్కల్లో ఎక్కడ కనపడవు. ప్రభుత్వంవారిచ్చే పట్టీలయినా, ఎక్కౌంటెంటు జనరలుగారిచ్చే అంకెలైనా, ఈవిషయంలో ఒకటే.

అయితే పంపకం చేసికోవలసి వచ్చినప్పుడు ఏదోవిధముగా తెగగొట్టుకోవాలికదా. అసలు ఏది? 1946 సంవత్సరములో ఇది మా ద్దాముని పని ఆరంభించితే ఈ అంకెల రూపం ఇలాగా ఉండేది. ఇదివరలో ఒకమారు ఆంధ్రపత్రికలో ఈవిషయము వ్రాసియే ఉన్నాను. ఇప్పుడు అవసరము కొట్టి తిరిగి వ్రాస్తున్నాను.

	ఆదాయము	వ్యయము
తెలుగు జిల్లాలు	10,68,71,034	7,81,39,9.7
తమిళ ,,	19,77,75,775	11,92,48,103
మళయాళ ,,	2,58,21,445	2,25,58,893
కన్నడ ,,	1,15.42.374	82,11,045
తెలుగు-తమిళ ప్రాంతాలు	2,54,12,999	71,85,595
తెలుగు-కన్నడ	1,52,92,614	1,37,48,361
మళయాళ-కన్నడ	64,570	3,21,324
తమిళ-మళయాళ	3,94,686	55,79,281
i మొత్తం	38.46,77,497	25,54,27,499
ii జిల్లావారిగ విభజించుటకు వీలు లేనిది	9,39,62,816	23,19,34,020
చెన్నరాష్ట్రం మొత్తం	47,86,39,812	48,73,61,579

జిల్లావారీగ విభజింపని అంకెల మొత్తము పైని ii చూడండి. ఇప్పుడు కమిషనువారికి అక్కౌంటెంటు జనరలు గారు ఇచ్చిన అంకెల వివరము చూడండి.

47-48 అంకెలను బట్టి పంచిపెట్టగా:—

	ఆదా.	వ్యయ.
తమిళ జిల్లాలు	457.05	501.99
తెలుగు ,,	353.27	388.60
చెన్నపట్నం	15.04	17.10
మలబారు,,	73.87	80 40
కన్నడ ,,	(అంకె నాకు దొరకలేదు.)	
మొత్తం	879 23.	988.15

1946 సంవత్సరపు అంకెలలో 23,19,34,020 జిల్లాలవారీగ ప్రభుత్వమువారు ఏదైన సూత్రము నిర్వచనచేసేవరకు పంచుటకు వీలులేదన్న మొత్తము. కమిషనువారికి 48-వ సంవత్సరము తాలూకు లెక్కలు ఇచ్చినప్పుడు 23 కోట్ల నుండి 10 కోట్లకు ఈ అంకె తగ్గిపోయినది. ఏసూత్రముపైని ఈ వ్యత్యాసము ఈ నిష్పత్తిలో కలిగినదన్నీ ప్రభుత్వమువారు చెప్పవలెను. ఇది మొదటి సంగతి.

రెండవది: రిజర్వుబ్యాంకు ఎక్కౌంటు, ప్రెసిడెన్సీ ఆడిటు, ట్రాన్స్ఫరు ఎంట్రీలు, చింకోనా, ఇంజనీరింగు కర్మాగారము కేరళ సబ్బుఫ్యాక్టరీ, కాలేజీలు మొదలుగాగల ఎక్కౌంట్లు కాక, ఇంకా ఏవి ఈ అవిభాజ్యమైన మొత్తముల్లో చేర్చినదీకూడ ప్రభుత్వమువారు సెలవు ఇవ్వవలెను.

మూడవది ఆంధ్రులకు నీటిపనులు ప్రాజెక్టుల సంబంధమయి రావలసిన ముజరా విషయమయి కమీషనువారు ఎక్కడా ఎత్తుకోలేదు. గోదావరీ కృష్ణా ప్రాజెక్టులవల్ల నాటికి 16 పైగా నిరంతము వచ్చుచున్న పెచ్చునము కరువుగల రాయలసీమప్రాంతాల్లో ఖర్చు కాక దక్షిణ జిల్లాలో వ్యయమయ్యెడిగదా. ప్రాజెక్టుమీద పెట్టుబడి, రాబడి తీర్చవలసిన ఋణబాధ్యతలు ఏ రీప్రదేశంలో ఉన్న ప్రాజెక్టుల తాలూకువి వారే భరించవలెను అని వ్రాసినదానిలో తప్పులేదు. తమిళులకు మనకు ... యింటు ప్రాజెక్టులు లేవు. కాబట్టి ఆ విషయమయి తకరారు లేదు. కాని మనవారు సంవత్సరముల తరబడి చెల్లించిన నీటిపన్ను 3½% కు పెచ్చుగా వున్న సొమ్ము, మనకు ముజరా రావలెను. ఈలాగు ననే మరికొన్ని చిల్లరవిషయము లున్నవి. పెద్ద ఉద్యోగస్థులు తెలుగువారు ఎప్పుడూ నూటికి ముప్పయిమందికి హెచ్చు లేనప్పుడు, అసలు ఆలిండియా సెర్వీసులలో నూటికి పదిమందికూడ లేకుండా ఉంటే, పెన్షన్లు ఖర్చు విభజన్లో తమిళులకు 77-27 లక్షలు పంచి మనకు లక్షలు 54-57 రుద్దుటలో ఏమి న్యాయ మున్నది. పబ్లికు హెల్తు, విద్యాశాఖలందుకూడ, మనకు తమిళ జిల్లాలలోగల సదుపాయములలో సగం కూడా లేనప్పుడు, ఆ ఖర్చు జనాభా ననుసరించి నూటికి 47 వంతులు మనమీద వేయుట కూడ బాగలేదు. ఉదాహరణకు చెప్పాను. జిల్లాలవారీగ అన్ని అంకెలు చూచితేగాని ఇవి అన్నీ వివరించలేముగాని, ఈ చిల్లరమల్లర కలిసి, ఆదాయముకన్న వ్యయము మరీ హెచ్చు అని చూపించుటకు మాత్రము వారికి పనికివచ్చాయి.

రాజధాని మొత్తముపైన చూచినట్లయితే దీని అర్థం గ్రహించవచ్చును. ఈ అంకెలు విభజన సరిగ అయినదని ఒప్పుకోకపోయినా విషయము గ్రహించుటకు వీలుకనుక ఆలోచిద్దాము.

1947-1948 సంవత్సరము తాలూకు

	ఆదాయము లక్షలు	వ్యయము లక్షలు
తెలుగుజిల్లాలు	1703.00	1705.34
తమిళ జిల్లాలు	2232 90	2185.08.
చెన్నపట్నం	589.16	92.99
మలబారు	364 56	408.15

ఈ అంకెలకు ప్రొహిబిషనువల్ల తగ్గ తీసి, విక్రయపన్నువల్ల పెచ్చు కలిపి, ఢిల్లీ గవర్నమెంటు దగ్గరనుండి గ్రాంటులు రావని అనుకొన్నట్లయితే—

	ఆదా	వ్యయం
తెలుగుజిల్లాలు	1435	1977
తమిళ ,,	2039	2546
నగరం ,,	502	116
మలబారు జిల్లా	365	467

అని తేలుతుంది. ఈ అంకెలు ఎక్కౌంటెంటు జనరలుగారు యిచ్చినవే.

తెలుగు జిల్లాలకు సుమారు 5.22 కోట్లు తగులు అయితే తమిళ జిల్లాలకు 5.07 కోట్లు తగులు మాత్రం లేదా?

యుద్ధానంతరం అయ్యే ఖర్చు సాధారణంగా ఆదాయంకన్నా హెచ్చుగా ఉండక తీరదు. యుద్ధభావముల నారసత్వేనా అయ్యేది కొంత. యుద్ధఫలితముగా పుట్టిన నూతన పరిపాలనా పద్ధతులవలన అయ్యేది మరికొంత ఉండక తీరదు. చెన్న రాజధాని మొత్తంపైని చూచినట్లయితే ఇదే నిష్పన్నమగుతుంది. అంతేకాని, ఆంధ్ర రాష్ట్రము నిర్మాణమయితే తెలుగు జిల్లాలకు ఆరుకోట్లు తగులు ఉంటుందనిన్నీ, నిర్మాణము కాకపోతే మన తరఫున మన భారము ఇతరులు హృత్తు భరించుచున్నారని, భరించగలరనిన్నీ ధ్వని కలిగేటట్లు వ్రాసినది మాత్రము సరి కాదు.

ఇదికాక, పెన్నా, తుంగభద్రా, కృష్ణా గోదావరి నదుల పొగుడల భూములందు గల అనన్యసామాన్యమైన సౌభాగ్య సంపత్తి విశాఖజిల్లా తూర్పుగోదావరి జిల్లాల ఏజన్సీ భాగములందు పదికేల పదులమైళ్లు గల విస్తీర్ణముగల సారవంతమై, పూర్ణమైన భాగ్యవంతమై ఇదివరకు హాల్యమైన భూప్రదేశము, కొంచికుండా రామపాదసాగరము, తుంగభద్రా మొదలుగాగల మనవిద్యుచ్ఛక్తి స్కీములవలన రాగలిగిన నూతన వికాసము. ఆర్థిక, పారిశ్రామిక సౌభాగ్యములకు మేర గలదా? తమిళప్రాంతముల యుత్పత్తి సౌభాగ్యములు ఇప్పటికన్న హెచ్చుగా పెరిగి ఎచ్చ పోలేవు. మనకు ఆర్థిక అభ్యుదయ సావకాశము అంతయు ముందుననే ఉన్నది. తమిళ జిల్లాలలో పరిశ్రమించి 40000 ఎకరాలు సాగులో ఉన్నవి. పంట 35 లక్షల టన్నులకు తక్కువ. తెలుగు జిల్లాలలో 44 లక్షల ఎకరాలే పరిశ్రమించ ఉన్నవి. కాని వాటిపంట 36 లక్షల టన్నులకుపైగా ఉన్నది. అనకాపల్లి సామర్లకోట క్షేత్రములందు ఎకరమునకు 3100 వరి పండుచున్నది. పట్టుకోటఫారమున 2274 పౌనులు మాత్రం పండుచున్నది.

మన భూమి సారవంతమైనది; మన ప్రజలుత్సాహవంతులు; విశ్వాసము అభిమానములతో తెలుగుభూముల నొక అదుపులోనికి తీసుకవచ్చి తెలుగు సంస్కృతియొక్క రసము విజృంభణము జేసి, తెలుగుభాగ్యము ... వైకవేద్యము చేసి, తెలుగులక్ష్మియొక్క ప్రసన్నవదనము కన్నుల పండువుగా చూడగలుగు ఈ సమయమున, అర్థములేని అవసరముగాని అంకెల డొంకలను కాళ్లలో పడవేయుట భావ్యము కాదని నా మనవి.

ఆసియా రాజ్యాల కర్తవ్యము

శ్రీ ముండూరి పార్వతీశం

ఆసియారాజ్యములపట్ల బ్రిటన్, అమెరికా రష్యా వైఖరులు ఇండోనీషియా సమస్యతో తేటతెల్లమైనవి. ఈ మూడు పెద్దరాజ్యాలలోను ఏ ఒక్క రాజ్యంకూడా ఇండోనీషియాతో సహకరించలేదనియే చెప్పవచ్చు. డచ్చిసేనలు 1948 లో జరిగిన రెన్విల్లీఒడంబడికకు విరుద్ధముగా ఇండోనీషియాపై యుద్ధం చేసినవి. నాజీ హిట్లర్ క్రింద రాక్షసకృత్యము లనుభవించిన డచ్చివారు, జపాను ఇండోనీషియాను ఆక్రమించుకొంటూవుంటే రక్షించుకొనలేక పారిపోయిన డచ్చివారు, ఇప్పుడు ఇండోనీషియాపై దండెత్తుట ఆశ్చర్యకరమైన విషయం. ఇండోనీషియాపై వారికెట్టి న్యాయమైన హక్కు లేకపోయినను ఆ రాజ్యముపై భద్రతకొరకే, ఆ ప్రజల క్షేమంకొరకే పోలీసు చర్యలు జరుపుతున్నాం అనటం ఎంత అన్యాయమో, అక్రమచర్యయో మనము ఊహించుకొనవలయును. ఇండోనీషియా రిపబ్లిక్కును కొన్ని రాజ్యము లంగీకరించినవి. ఇటువంటప్పుడు డచ్చివారి ఈ అక్రమచర్య ఎందుకు సాగుతుందో మనం గ్రహించవలయును.

ఇండోనీషియా చాలా సారవంతమైన దేశం. అక్కడ సుమారు 7 కోట్ల ప్రజ లున్నారు. ద్వితీయప్రపంచసంగ్రామానికిపూర్వం సాలీనా ... కోట్ల రూపాయలు. ఆ ప్రజలనుంచి డచ్చివారు కాజేస్తూ ఉండేవారు. ఇప్పుడు తిరిగి ఏదోవిధంగానైనా ఒక కీలుబొమ్మ ప్రభుత్వమును స్థాపించి, మామూలుగానే తమ దోపిడీవిధానమును కొనసాగించవలెననియు, ఆసియాలో అంతమవుచున్న పాశ్చాత్యఅధికారమును పునరుద్ధరించవలెననియు డచ్చివారి సంకల్పం. ఇటువంటి కృత్రిమంతో కూడుకొనిన ఈ డచ్చివారి చర్యను బ్రిటన్, అమెరికాలు, భద్రతామండలి ఏవిధంగా కొనసాగనిచ్చినదికూడా తెలిసికొనవలయును.

భద్రతామండలిలో బ్రిటన్, అమెరికాలే పలుకుబడి, బలముగల రాజ్యములు. డచ్చివారి యుద్ధచర్యనుగురించి, బ్రిటన్, అమెరికాలు ఒక తీర్మానమును భద్రతామండలిలో ప్రవేశపెట్టెను. ఈ తీర్మానంలో వుభయులు యుద్ధం విరమించవలెనని ఉన్నదిగాని రెన్విల్లీ ఒడంబడిక ప్రకారం డచ్చిసేనలు, ఇండోనీషియాసేనలు తమ్ము తమ సరిహద్దులలోనికి పోవలెనని ఆదేశించలేదు. ఎట్టి అంశములనుగూడా సూచించలేదు. ఇటువంటి సందిగ్ధమైన తీర్మానమును భద్రతామండలి ఆమోదించెను. రష్యా ఈ తీర్మానమును అంగీకరించక వేరొక తీర్మానమును ప్రవేశపెట్టెను. రష్యాకు తన తీర్మానం నెగ్గదని తెలిసియే ప్రవేశపెట్టెను. ఆ తీర్మానం వీగిపోయెను. చైనా ఒక నిర్దుష్టమైన తీర్మానమును ప్రవేశపెట్టెను. అందులో సోకర్నో ప్రభృతులను వెంటనే విడుదల చేయవలసినదనియు, అట్లు చేసినదీ లేనిదీ 24 గంటలలో తెలుపవలెననియు ఉన్నది. ఈ తీర్మానం నెగ్గెనుగాని బ్రిటన్ తాటస్థ్యం వహించెను. తీర్మానింపబడెనుగాని భద్రతామండలి డచ్చివారిమీద ఎట్టి చర్యా తీసుకొనలేదు. డచ్చివారికి, ఇండోనీషియాను ఆక్రమించుటకు భద్రతామండలి తగిన అవకాశము ఇచ్చినది. ఇకముందు ఎట్టి చర్యలు తీసుకుంటుందో మనము నిరీక్షించవలెను. బ్రిటన్ అమెరికా రష్యాలు డచ్చివాళ్లను, ఇండోనీషియాను ఆక్రమించుటకు ప్రోత్సాహమైనదనియే చెప్పవలయును. పాశ్చాత్యులు ఎవరూ డచ్చివారిమీద ఆంక్షలు విధించలేదు. ఒక ఆస్ట్రేలియామాత్రం ఆంక్షలు విధించినది ఆసియాలోని రాజ్యములు కూడా ఆంక్షలు విధించినవిగాని, డచ్చివారి పని పూర్తి అయినది. అమెరికా, తాను ఇండోనీషియాకు డచ్చివారిద్వారా ఇచ్చు సహాయమును మాత్రం బంద్‌చేసి, డచ్చిరాజ్యమునకు మార్షల్ ప్రణాళికప్రకారం చేయు సహాయమును చేయుచునే ఉన్నది ఇది ఎంత వింత చర్యయో చూడండి. బ్రిటన్, డచ్చి సైనికులకు ఆయుధములనుకూడా ఇచ్చినదని వింటున్నాం. బ్రిటన్, అమెరికాలు బుద్ధిపూర్వకంగా హాలెండుకు మద్దతు ఇచ్చినవి. బ్రిటన్, అమెరికాలు ఆసియాలో అంతమగుచున్న పాశ్చాత్యపరిపాలనమును, సామ్రాజ్యతత్వమును, దోపిడీవిధానమును తిరిగి ప్రాణం పోయాలని సంకల్పించిన మొట్టమొదట ఆసియాగా దీనిని మనం భావించుకొనవలయును. రష్యాకుకూడా తన సిద్ధాంతములను ఆసియాలో ప్రవేశపెట్టి పెత్తనం చెలాయించవలెనని ఉన్నది.

ఈ మూడు పెద్దరాజ్యములు పెత్తనం చెలాయించుచున్న ఐక్యరాజ్యసమితిగాని, భద్రతాసమితిగాని ఆసియారాజ్యములు ఎదుర్కొనుచున్న సమస్యలను పరిష్కరించలేదు. పాలస్తీనాసమస్య, గత సంవత్సరము లనుంచి తేలలేదు. ప్రజా... బాధ ... కూడా అనుభవించిన కాలవ్యవధి మాత్రం పరిష్కారం కాలేదు. యూదులు, అరబ్బులు తమంతట తామే పరిష్కరించుకొంటున్నారు. అంతే ఈ సమస్య ఇక తేలిపోవచ్చు. కాశ్మీరు తగాదాలోగూడా అనవసరంగా కాలయాపన జేసిరి. పాకిస్థాను సైన్యములు అన్యాయముగా కాశ్మీరులో ప్రవేశించినవని ఐక్యరాజ్యసమితి సంఘం ... కూడా పాకిస్థానుపై భద్రతామండలి ఎట్టి చర్య తీసుకొనలేదు. ఏదో విధంగా యుద్ధవిరమణ సంధి విన్నాం ఇక పర్యవసానం ఏమౌతుందో చూడాలి. దక్షిణాఫ్రికాలో భారతీయులగురించిని గురించి ఐక్యరాజ్యసమితికి నివేదించాం. ఇంతవరకు ఆ సమస్య తేలలేదు. 30 కోట్ల జనాభాగల భారతదేశమునకు భద్రతామండలిలో స్థానం లేదు. ఆసియా కంతకు ఒక చైనాయే భద్రతామండలిలో గలదు.

ఈ చైనా అంతర్యుద్ధముతో నలిగిపోతున్నది. ఒక దశాబ్దమునకు పైనుంచి అక్కడ ప్రజలు యుద్ధాలతో హతమగుచున్నారు చైనాలోని అంతర్యుద్ధమునకు కారకులు, అమెరికా, రష్యాలే అని చెప్పాలి. ఈ రెండు దేశములు ప్రపంచాధిపత్యమును సంపాదించవలెనని చూచుచున్నవి. తమ లక్ష్యములను సాధించుటకు చైనాలోను తమ కార్యక్రమములను ప్రారంభించారు. ఆసియాఅంతటా కూడా ప్రవేశపెట్టవలెనని ప్రయత్నిస్తున్నారు. ఈ మధ్య ఫ్రాన్సులోను, బ్రిటనులోను జరిగిన బొగ్గుగనుల కార్మికసమ్మెలకు రష్యాకార్మిక సంఘములు ధనసహాయమును జేసినవి. ఇది రష్యా ప్రభుత్వంయొక్క అనుమతితోనే జరిగెను. రష్యావిధానం దీనితో తేటతెల్లమయినది. రష్యా తన కూటమిలోని యుగోస్లావియామీద నిరంకుశంగా ప్రవర్తించవలెనని ఏమి ప్రయత్నం చేసినదీ మన కందరకూ తెలిసినదే. కార్మిక సమ్మెలు, కమ్యూనిస్టుపార్టీలద్వారా ఆసియాలో గూడా జేయించి, అక్కడ కమ్యూనిస్టుప్రభుత్వములను నెలకొల్పి పెత్తనం చెలాయించవలెనని రష్యాయొక్క ఎత్తు.

ఇక బ్రిటన్, పశ్చిమయూరపు రాజ్యముల కూటమి నొకదానిని స్థాపించినది. ఇందులో (1) బ్రిటన్, (2) ఫ్రాన్సు, (3) హాలెండు, (4) బెల్జియం, (5) లక్సెంబర్గులు గలవు. ఈ కూటమిలో ఇటలీనిగూడ చేర్చుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. అమెరికా వీటికి మార్షల్ ప్రణాళిక ప్రకారం ధనసహాయం చేస్తున్నది. కూటమిలో బడే రాజ్యములకే ధనసహాయం చేయుచున్నారు. ఈ కూటమియొక్క ప్రధానాశయములు, సామ్రాజ్యతత్వం, సైనికవాదం. రష్యా అమెరికాలు రెండు విభిన్నమైన ఆశయములతో ప్రపంచంమీదను, ముఖ్యంగా ఆసియామీదను పెత్తనం చెలాయించవలెననియు, ఆర్థికదోపిడిగూడా సాగించవలెననియు సంకల్పించినవి. ఆసియాలోని కొన్ని రాజ్యములు, రాజకీయ పక్షములుగూడా ఇందుకు దోహదం చేస్తూ ఉన్నవి.

అమెరికా, రష్యాలకు రణరంగం ప్రస్తుతం ఐక్యరాజ్యసమితి అని చెప్పవలసియున్నది. ఈ రెండురాజ్యములు తమలక్ష్యసిద్ధికొరకు ఐక్యరాజ్యసమితియొక్క పవిత్రాశయములకే భంగం తీసుకొనివచ్చుచున్నవి. ప్రజాక్షేమం అన్న మాటను మరచిపోయారు. జపాను ప్రజలు అష్టకష్టాలకు గురియగుచున్నారు. పాశ్చాత్యరాజ్యములకు, ఆసియాప్రజలపట్ల ఎట్టి గౌరవం, ఆదరం లేదు. నల్ల, తెల్ల రంగువిభేదం పట్టుకొని వారిని పీడించుచున్నది.

ఇటువంటి సమయంలో ఆసియా రాజ్యాల కర్తవ్యమేమిటి అని ఆలోచిద్దాం. ఆసియా రాజ్యములన్నియు త్వరలో సమావేశమై, అంతర్జాతీయపరిస్థితులను తమ స్థితిగతులను గురించి చర్చించుకొని ఆసియాయొక్క భవిష్యత్తును గురించి ఒక నిర్ణయమునకు రావలయును. ఈ మహాసభ ఆసియాకంతకు ఐక్యరాజ్యసమితి కావలెను. ఆసియారాజ్యములకు ఆసియా ఐక్యరాజ్యసమితి ఒకటి ఉండుట ఆత్యవసరం. ప్రపంచఐక్యరాజ్యసమితి ఉన్నప్పటికీ, దానితో సంబాధాలు యథాతథంగా ఉన్నప్పటికీ ఆసియారాజ్యముల తగాదాలన్నియు ఈ మహాసభయే తీర్చవలెను. యూరప్, అమెరికాలతో ఆసియారాజ్యములకు గలుగు తగాదాల నిమిత్తమే, నాటితో గలుగు రాజకీయ, ఆర్థిక వర్తకముల నిమిత్తమే ఐక్యరాజ్యసమితికి ఆసియారాజ్యములు వెళ్లవలయును.

ఆసియారాజ్యముల మహాసభ, పరాధీనములో నున్న ఇతర ఆసియారాజ్యముల ప్రజాప్రతినిధులగూడా ఆహ్వానించి, వారి విముక్తికొరకై ఎట్టి ప్రయత్నము లవసరమో నిర్ణయించి ఆచరణకు దిగవలయును. ఈ మహాసభ అన్ని రాజ్యములలోని వివిధరాజకీయపక్షముల వారిని గూడా ఆహ్వానించి, వారి సానుభూతిని సంపాదించుకొనవలయును. ఆసియా అంతటను (ప్రజాసామ్యవాదం *Democrotic Socialism*) ను స్థాపించవలయును. ఆర్థికవిధానం బాగుపడని, సంపద అందరకు అందనిదే ఆసియాలో అంతర్యుద్ధములు తగ్గవు. ఈవిధానం ఆసియామహాసభ అన్నిరాజ్యములలోను ప్రవేశపెట్టుటకు తీవ్రమైన కృషి చేయవలయును. ఆసియారాజ్యము లన్నియు కలసి, ఒక పరస్పర వర్తకపు ఒడంబడిక చేసుకొని తమలో తమకు అవసరమయ్యే ఎగుమతి, దిగుమతులను తేల్చుకొని, పాశ్చాత్యరాజ్యములకు దామాషాని ఎంత ఎగుమతి జేయవచ్చును, ఎంత దిగుమతి చేసుకొనవచ్చునో తేల్చుకొని, ఆసియారాజ్యముల మహాసభకు లోబడియే, ఈ రాజ్యములు పాశ్చాత్యరాజ్యములతో వర్తకము చేసికొనవలయును. ఇట్టి నిర్ణయము ఎప్పుడైతే అమలులోనికి వస్తుందో, అప్పుడే ఆసియాభూభాగము నుంచి పాశ్చాత్యులు నిష్క్రమించగలరు. వారి దోపిడీవిధానం నశించగలదు.

ఇట్టి వర్తకపుతీర్మానం చేయునప్పుడు, ఇంతవరకూ ఆసియాలోని, ఏయే రాజ్యములు ఏయే పాశ్చాత్యరాజ్యములతో, సన్నిహితసంబంధము గలిగియున్నవో గూడా గమనించవలయును. ఇండియా, బర్మా, పాకిస్థాను, సిలోనులకు బ్రిటన్‌తో సన్నిహితమైన సంబంధం కలదు. ఈ రాజ్యములు కామన్వెల్తులో ఉండుటకు మూడు కారణము లున్నవి: (1) భారీయంత్ర సామగ్రి, యుద్ధసామగ్రి, ఔషధములు మొదలగునవి కావలసియుండుట; (2) స్టెర్లింగు నిల్వలు, డాలర్ విలువ, ఎక్స్చేంజి వగైరాలు: (3) అన్నిరకములైన శాస్త్రజ్ఞులు నిపుణులయొక్క అవసరము.

ఇంతేగాక సుమారు 200 సంవత్సరములనుంచి ఈ రాజ్యములకు బ్రిటనుకు సంబంధం ఉన్నది. బ్రిటిషువారి ఆస్తిపాస్తులు ఈ రాజ్యములలో గలవు. ఆ దినమే కొంతవరకు ఈ దేశముల వారికి, బ్రిటనుతో సంబంధము ఉన్నది. సంస్కృతిగాగూడా సన్నిహితసంబంధం గలిగి ఉన్నది. అందుచేతనే ఈ రాజ్యములు, కామన్‌వెల్తులో నుండుట కంగీకరించుటయు, బ్రిటన్ ఈ రాజ్యములను కామన్‌వెల్తులో నుంచుటకు ప్రయత్నించుటయు జరిగినది. ప్రస్తుతము ఇండోనీషియా వలన కలిగిన ఈ పరిస్థితులలో, ఈ రాజ్యములు కామన్‌వెల్తులో ఉండకపోవచ్చును. కాని సన్నిహితసంబంధమును బ్రిటనుతో వదలుకొనలేవు. అదేవిధముగనే ఇతర ఆసియా రాజ్యములుకూడా, వాటికి పూర్వమునుంచి, ఏయే పాశ్చాత్యరాజ్యములతో సంబంధము గలదో, ఆ సంబంధము ఆసియా మహాసభ సుదృష్టిలో నుంచికొనియే వ్యవహరించవలయును. ఆసియాయొక్క సిరిసంపదలను అభివృద్ధిజేసుకొనుటకు ముడిపదార్థముల ఎక్కువ ఎగుమతి జేయకుండా అవసరమైన వస్తువులను ఇక్కడే తయారు చేసుకొనుటకు ప్రయత్నించవలెను. భారీయంత్రములు లేకపోయినను, వస్తువులు తయారుజేయుటకు అవసరమైన జనాభాగల ప్రదేశము ఆసియా. ఇతర దేశములవలె కేవలం యంత్రాలమీదనే ఆధారపడనక్కరలేదు. ఇంతమాత్రంచేత నేను ఆసియాను రాతియుగములోనికి వెళ్లమంటున్నానని భావించవద్దు. ఈ జనాభాకు కావలసిన వృత్తులు కల్పించవలయును. ఆసియాలో ప్రబలిన నిరుద్యోగసమస్య అంతరించవలెను. ఆసియా ముఖ్యముగా వ్యవసాయం మీద ఆధారపడిన దేశం. ఉత్పత్తులు అధికముగా కావలసియున్నవి. అందుకొరకు కార్మికులకు తగిన జీతబత్తెములు ముట్టునట్లు చూడవలయును. సమ్మెలు అంతఃకలహములు లేకుండుటకు ఆర్థికవిధానం బాగుపడుచు టొక్కటే విరుగుడు. మనం పాశ్చాత్యదేశాలనుంచి సాధ్యమైనంతవరకు దిగుమతులు తగ్గించుకొనుటకు ప్రయత్నించవలయును. ఆసియాలోనే పరిశ్రమలు వృద్ధిజేసుకొనవలయును.

ఆసియా రాజ్యములు అన్నిటికంటె అవలంబించవలసిన ముఖ్యవిషయ మొకటి ఉన్నది. అది మతములపట్ల దురభిమానమును వదలుకొనుట. మహమ్మదీయ రాజ్యములనిగాని, మహమ్మదీయేతరరాజ్యములనిగాని, హిందూరాజ్యమనిగాని, బౌద్ధమతరాజ్యములనిగాని, దురభిమానంగాని, ద్వేషముగాని ఉండకూడదు. పరస్పర సహకారం, స్నేహం, ప్రేమ పెంపొందించుకొనవలయును. న్యాయం, ధర్మం పాటించవలయును. ఆసియాలో ఏ రాజ్యమైనా ఆసియారాజ్యముల మహాసభనిర్ణయములకు, ఆదర్శములకు వ్యతిరేకముగా నడిచిన ఆ రాజ్యముమీద కఠినచర్యలు తీసికొనవలయును. ఈ మహాసభకు ఒక సైన్యంకూడా ఉండవలెను. ఈ మహాసభ సర్వవిధముల బలిష్ఠమైనదిగా నున్నప్పుడే, ఇది ఆసియాయొక్క స్వాతంత్ర్యమును గౌరవమును నిలబెట్టగలదు. అన్నిరాజ్యములు అన్యోన్యముగ ఐకమత్యంగా ఉండుటకు సాధ్యమగును. ఆసియా రాజ్యము లన్నియు కలిసి పరస్పరసైనికఒడంబడిక జేసికొనవలయును.

ఆసియారాజ్యముల మహాసభ త్వరలో సమావేశమై ఇండోనీషియాయొక్క స్వాతంత్ర్యమును నిలబెట్టుటకు కృషిచేయుటయే గాక ఆసియాలోని మిగిలిన పారతంత్ర్యరాజ్యములకుకూడా స్వాతంత్ర్యం సిద్ధింపజేయుటకు కృషి సలుపవలయును. ఆసియా ప్రజలయొక్క గౌరవప్రపత్తులను అభివృద్ధిజేయుటయే ప్రధానాశయంగా పెట్టుకొనవలయును. ఆసియాప్రజ లందరూ ఒక్కటే అనే భావము అన్నిరాజ్యముల వారికీ కలుగవలెను. ఆసియాలో ఏ ఒక్క రాజ్యమైనా పాశ్చాత్యుల వశమైతే ఎన్నటికైనా ఆసియాప్రజలయొక్క స్వాతంత్ర్యమునకేముప్పు. అందుచే ఆసియారాజ్యముల మహాసభ సంకుచితాభిప్రాయములను వదలుకొని, ఏకమత్యంతో పరస్పరసహకారంతో మెలగి ఆసియాప్రజలకు స్వేచ్ఛ, శాంతిని, ఐశ్వర్యమును ప్రసాదించగలదని నమ్ముచున్నాను.

కథానిక :

దీపావళి

శ్రీ పంతుల శ్రీరామశాస్త్రి

సామాన్యంగా నాకు పనిదినాలూ, శెలవు రోజులూ అనే భేదం కనపడదు, నా యజమానిని నేనే కావడంవల్ల. అన్ని రోజులూ ఒక్కటే. లేవగానే ఉదయం ఏమో చాలా ముఖ్యమయిన పని చెయ్యాలని ఉత్సాహం, తరవాత ఏవేవో చిన్నచిన్న అవాంతరాలూ, త్రైరాశికంలో ముఖ్యం చాలా సులువుగా తప్పించుకొనబడేట్టుగా కనిపిస్తూ ఎప్పటికీ వదలని బధకం, చివరికి ఎందుకు శ్రమ, చేసినా చెయ్యకపోయినా ఒక్కటే అన్న నిరుత్సాహం—ఇదీ వరస. ప్రతిరోజూ ఇంతే. అన్నీ పనిదినాలే, అన్నీ శెలవు రోజులే?

ఇక పండుగ రోజులకీ, మామూలు రోజులకీ భేదం అసలే కనబడేది కాదు చిన్నతనంనించీ. ఎప్పుడూ, అదే హోటలు భోజనమూ, అవే ఆకులూ చక్కలూ, అవే పుస్తకాలూ, బొమ్మలూ, అవే సిగరెట్లూ. ఎప్పుడూ ఒక్కటే రుచి, ఒక్కటే గమనం.

కాని దీపావళి అంటేమాత్రం అలాగు కాదు. వస్తూందంటే ఏదో ఊహించలేని ప్రమాదం జరిగిపోతుందేమోనని బెదురు. అందులో ఒక్కొక్క సంవత్సరము దీపావళివల్ల కలిగిన నిరుత్సాహం తరవాత కొన్ని నెలలవరకూ అలాగే ఉండేది. అయితే ఈ సంవత్సరం (దీపావళి) ఇంతదగ్గరగా వచ్చేవరకూ నేను గుర్తించకుండా ఉండడము ఆశ్చర్యకరమయిన సంగతే. ప్రతి సంవత్సరం ఉత్సాహంతో కుఱ్ఱవాళ్లు మాన్చుపటాకీలు కాలుస్తున్న ధ్వనులు వినిపించినదగ్గర నుండీ నా బెదురు ప్రారంభించేది. ఈ సంవత్సరం కుఱ్ఱవాళ్లు మాన్చుపటాకీలు కాల్చనేలేదా? కాల్చే ఉంటారు. అయితే ఈను గ్నల్లా అహర్నిశలు తలుపులు వేసుకొని తదేకదీక్షతో అదివరకు బద్ధకంవల్ల పూర్తికాకుండా ఉండిపోయిన పనులు పూర్తిచేస్తూండడంవల్ల గుర్తించలేకపోయి ఉంటాను. మరొక్క నాల్రోజుల పాటు, ఆపనులు ఉండిఉంటే - ఎంత బాగుండును! దీపావళికూడా ప్రశాంతంగా దాటిపోవునే....

ఊఁహుఁ, బాకీలు పెంచి లాభం లేదు. ఎవరికి చెల్లించవలసింది వారికి చెల్లించడమే మంచిది. దీపావళికికూడా నేను చెల్లించవలసిన బాకీ సకాలంలో చెల్లించడమే న్యాయం. ఇంతకీ నేను తీర్చవలసిన బాకీ ఏమంత ఎక్కువ కాదు, కొద్దిపాటి బాష్పబిందువులు మాత్రమే. వాటికికూడా మొగమాటించే అంత వాస్తవికత్వము నాకింకా రాలేదు, బహుశః, ఈ జీవితంలో మరి రాదేమో?

ఒక్కక్షణంపాటు ఈ ముప్ఫైఅయిదునాటికే నెరసిపోయిన నా జుత్తునీ, పగలూ రాత్రీ అన్న భేదం లేకుండా బొమ్మలు రాయడంవల్ల అవసరంపడిన ఈ దళసరి కళ్లద్దాలనీ, ఎవరేమయితే నాకేం నా పని ఎప్పుడూ ఇంతే అన్నమాదిరి కొద్దిగా వంగిన నడకనూ మీరు మరచిపోవాలి. అప్పటి ఆ చురుకుదనమూ, ఆ తళతళలాడే తెల్లని బట్టలూ, అన్ని సమస్యలూ నావే అన్న మమత్వమూ - అవన్నీ తలచుకొంటే నాకే ఎవరో కొత్తమనిషినిగూర్చి తలచుకొన్నట్టుంటుంది.

ఆమనిషి నిత్యజీవితంలో ఎంత ఉత్సాహంగా ఉండేవాడు; ఎంత ఉద్రేకంతో చర్చించేవాడు ఏసమస్యనయినా. అతడు బొమ్మలు రాస్తే ఇప్పటిలా ఏదో నావిధి అన్నట్లుగా రాసేవాడా? లేదే! తప్పకుండా ప్రఖ్యాత పత్రికలలో ప్రకటితమయి తీరవలసిందే. పెద్దపెద్ద ప్రదర్శనాలలో తన చిత్రాలకు స్థానం లభించక తీరదే - అంతేకాదు, ఏమయినా ప్రతిఫలం వస్తే, పెద్ద పటాటోపంగా ముఖ్యస్నేహితులకందుము టీపార్టీ జరగవలసిందే. అంతేనా, ఊళ్లో ఉన్న ఇతరచిత్రకారులు తన ప్రతిభకి అసూయపడవలసిందే. ఇదీ అప్పటి మనిషితత్వము. ఇప్పటి సంగతి వేరు. ఏదో అలా తానుమాత్రమే ప్రత్యేకించి వ్రాయాలను కొన్నవే రాయగలను. అంతేకాదు, వర్ణమిశ్రణంలో, రేఖావిన్యాసంలో, అభిప్రాయప్రకటనలో ఏదీ ఉద్రేకమూ, ఆ ఉత్సాహమూ ఆ ఉద్ధతీ అవన్నీ అప్పటి అంత స్ఫుటంగా కనిపించడం లేదని విమర్శకు లనడంలో కొంత యాథార్థ్యం లేకపోలేదు. అయితే ఇప్పటి చిత్రాలలో ఇతర సుగుణాలు కొన్ని ఉండవచ్చును. కాని, అప్పటి ఆ మనిషిసంగతే వేరు.

ఆవేళ దీపావళి - ఉదయమే కాఫీ తాగి హుషారుగా సిగరెట్టు కాలుస్తూ కూర్చున్నాను—అంతకు ముందురోజు వచ్చిన నూరు రూపాయల మనియార్డరుమా ఏవిధంగా వినియోగించాలీ అని ఆలోచిస్తూ. సరిగ్గా ఆ సమయంలో వచ్చేడు అనంతం. అనంతం బేంకులో అసిస్టెంటు మేనేజరు. అతడికి నాతో అట్టే స్నేహం లేకపోయినా అప్పుడప్పుడు నా లాడ్జికి వచ్చి నాచిత్రాలను, నన్ను పొగిడి వెళ్లిపోతూండడము అలవాటు లేకపోలేదు. అయితే చెప్పేను కాదూ, అప్పటి నాతత్వంకూడా అటువంటి పొగడ్తను చాలా కాంక్షించేదని. అనంతం వచ్చేడంటే, నాకూ సరదాగానే ఉండేది.

కాని అనంతం ఆ వేళ మామూలు పొగడ్తతో వెళ్లిపోదలచుకోలేదు. 'పండుగనాడుకూడా హోటల్లో భోజనం ఏమిటి? మాయింటికి రాకతప్పదు' అన్నాడు. 'నాకు చిన్నతనం నుంచి హోటల్లో భోజనమే అలవాటని ఎంత చెప్పినా, అతను వినలేదు, చివరికి మరి తప్పించుకొనే సాధనం లేక ఒప్పుకొన్నాను.

చిన్నడాబా ఇల్లు. చిన్నదే అయినా చక్కగా అమర్చి ఉంది. పిల్లలగోల ఏమీ వినబడలేదు. చుట్టుపక్కలుకూడా చాలా ప్రశాంతంగా ఉన్నాయి.

అసలు నేను వస్తానని ముందే నిశ్చయం చేసుకుని వచ్చినట్టున్నాడు అనంతం. మేము వెళ్లి గదిలో కూర్చొన్న రెండు నిముషాలకే ఆవిడ కాఫీ తీసుకొని వచ్చింది. అతను 'నువ్వుకూడా తీసుకో జానకీ' అన్నాడు. ఆవిడ మామూలుగానే 'నే నిప్పుడే తీసుకొన్నాను. నాకవతల కొంచెం పని ఉంది' అని వెళ్లిపోయింది.

నేను బాహ్యంగా అతనిగది సామాన్యపర్యవేక్షణను ముగించి, పుస్తకాల బీరువాలో ఒకొక్కగ్రంథం పేరే చూస్తున్నాను. లోపల్లోపల - ఆవిడ - అతనిభార్య - అందమయిన మనిషే. మాతో కాఫీ తాగనున్నాడు అనంతం, ప్రస్తుతం ఈ సందర్భంలో అంగీకరించకపోయినప్పటికీ లేవిడకుకూడా అట్టి అభ్యంతరం ఉన్నట్టు లేదు - విశేషమే. కొద్దిగా చదువుకొనికూడా ఉండవచ్చును. చాలామందికి తమ భార్యలు చదువుకొన్నవాళ్ళనీ, తెలివయినవాళ్లనీ స్నేహితులనుకోవాలని తాపత్రయం. ఏమో, నాకూ భార్యఅంటూ ఉండి ఉంటే. నేనూ అంతేనేమో? ఇంకా నేను బీరువాలో ఒకవరస అయినా పుస్తకాల పేర్లు చూడ్డం పూర్తికాలేదు.

అంతలో అనంతం పెద్ద ఆఫీసు ఫైలు వంటి ఫైలు తీసుకొని వచ్చాడు. 'అన్నా, ఇక నన్నిలా మధ్యాహ్నందాకా జపంచేస్తూ కూర్చోమని, తన ఆఫీసుపని మెదలెడతాడు కాబోలు; అనవసరంగా ఇవాళ చెయ్యవలసిన పని దండగ. అలాగని కులాసాగా కాలక్షేపమయినా లేదు'—ఇలాగ ఆ ఒక్కక్షణంలోనూ నామనస్సు ఆందోళన పడసాగింది. అతను నా భయం కనిపెట్టినట్లుగానే, 'ఇంత పెద్ద ఫైలుందని భయపడకండి. ఇందులో మనం చదవవలసినవి కొంచమే తెక్కినవి మధ్యాహ్నం మా చెల్లెమ్మ వినిపిస్తుం' దన్నాడు.

నాకు సరిగా అర్థం కాలేదు. ఏమిటి, నేను వినవలసింది? వాళ్ళ చెల్లెమ్మ వినిపించడం ఏమిటి? ఆవిడ ఎవరు?......అతడునాకు అట్టే ఆలోచనకి సావకాశం ఇవ్వలేదు.

'ఇవి చదివే ముందు రెండు మాటలు చెప్పవలసి ఉంది. మా చెల్లెమ్మ జానకి, అంటే ఇందాకా మనకు కాఫీ ఇచ్చిందే ఆమె. పత్రికల్లో పద్యాలు రాస్తూంటుంది. అప్పుడప్పుడు కథానికలుకూడా రాస్తుంది కాని, మొత్తం మీద పద్యాలే ఎక్కువ—' అని కొంచెం ఆగేడు.

నేను ఏదో మాట్లాడకపోతే బాగుండదన్నట్లుగా 'స్త్రీలలో పద్యాలు రాయడం విశేషమే. అసలు పేరుతోనే రాస్తారా? ఏమయినా కలం పేరుతో రాస్తారా?' అన్నాను.

'ఇప్పటికి అన్నీ ఇంటిపేరు లేకుండా 'వసుమతి' అనే కలంపేరుతో నడిచినవే. కాని, వాటిలో కొన్ని తీసి, ఒక పుస్తకంగా ప్రకటించాలని చూస్తున్నాము. అసలు ముఖ్యంగా మిమ్మల్ని ఇవాళ పిలవడానికి అదీ ఒక కారణమే' అన్నాడు.

'పద్యాలయితే నేను విన్నా, వినకపోయినా ఒక్కటే' అన్నాను నేను. కాని, అతను వినిపించుకోలేదు. 'పద్యాలు పైవాళ్లు ఎలా చదివినా, అసలు రాసినవాళ్లు చదివితే అదొక గమ్మత్తు. మధ్యాహ్నం మా చెల్లెమ్మే చదువుతుందిలెండి. ఇప్పటిందాకా ఏదో కాలక్షేపం చేద్దాము' అంటూ సరాగంగా చదవడం మొదలుపెట్టేడు.

అతడు చదివే విధానమే ఆకర్షించిందో, పద్యాలలోని కవిత్వమే అంత ఆస్వాద్యంగా ఉందో, అతడు ఆపదలచుకొన్నా నేనే ఇంకా చదవండన్నాను. అలా సుమారు రెండుగంటల సేపు అనంతం పాడడం నేను వినడం జరిగింది.

అన్నిటిలోకి 'సీత' అన్న పద్యాలు నాకు చాలా నచ్చేయి. సీతాదేవిజీవితంలో ప్రధానమయిన మూడు ఘట్టాలను తీసుకొని సుమారు మూడు ఇరవైలు అరవై పద్యాలు వ్రాయబడి ఉన్నాయి. మొదటిది వనవాసానికి తనతోపాటు రావద్దని శ్రీరాముడ నేటప్పుడు సీత అనేమాటలూ, రెండవది లంకలో అశోకవృక్షంకింద ఒంటరిగా కూర్చున్నప్పటి ఆమె జ్ఞాపకాలూ, మూడవది లక్ష్మణుడు తనను విడిచిపెట్టి వెళ్లిపోయిన తరవాత ఆమె పడే ఆవేదన. ఇవేమీ కొత్త విషయాలు కావు. ఎందరెందరో మహానుభావులు ఎన్నెన్నో రకాలుగా విరచించినవే. అయితే ఎక్కడికక్కడే కొత్త - అక్కడక్కడ కొన్ని స్వీయచరిత్రాత్మకములయిన ధ్వనులుకూడా ఉన్నాయనిపించింది. తక్కిన శిల్పకలకూడా ఇంచుమించు ఇటువంటివే - మొత్తంమీద కవిత్వం నన్ను బాగానే ఆకర్షించింది.

చదవడం పూర్తయేక అతను 'ఇంకా చాలా ఉన్నాయిగాని, అవి మరీ చిన్నతనంలో రాసినవి కావడంవల్ల ఇంకా తప్పు లెక్కువ ఉంటాయిలెండి' అన్నాడు.

నేను 'ఉన్న సుగుణాలు చూసుకోవాలిగాని, తప్పులు లెక్కపెట్టుకోవడం ఎందుకులెండి?' అన్నాను సద్దుబాటుగా.

అతనుమాత్రం అంగీకరించలేదు. మనం ఇన్ని నిబంధనలకి కట్టుబడి కవిత్వం రాస్తున్నప్పుడు, తప్పులు అని నిబ్బరంగా లెక్కపెట్టబడేవి ఎందుకుండాలీ?' అన్నాడు. ఏమో నాకా వేళ వాదించా లనిపించలేదు. విశేషమే, అప్పటి నా స్థితినిబట్టి ఆలోచిస్తే.

చివరికి ఫలితాంశ మేమంటే: ఆ పద్యాలలో కొన్ని ప్రత్యేకించి, ఒక పుస్తకంగా వేయించాలనీ, ఈ ఊళ్ళో నా పేరు తెలిసిన మర్నాటినుండీ అదివరకు తాను విన్న ప్రఖ్యాత చిత్రకారుడు అవునా, కాదా అని అనుమానించి, అవునని నిశ్చయం చేసుకున్నాడనీ, పుస్తకంలో సందర్భోచితంగా కొన్ని చిత్రాలుకూడా చేర్చి ప్రకటించే ఉద్దేశం ఉందనీ, అందుకు నా సహాయం అర్థిస్తున్నాననీ తేల్చాడు అనంతం.

అప్పటి మట్టుకు మర్యాదకి 'అలాగే కానీండి' అన్నప్పటికీ, నాకు లోపల్లోపల అంతగా ఇష్టంలేదు. 'ఎందుకు వచ్చిందీ అనవసరపు తంటా' అన్నట్లుగానే అనిపించింది. కాని, తరవాత ఆవిడచరిత్ర వినడమూ, ఆవిడతో ముఖస్థంగా ఆ మధ్యాహ్నం కవిత్వంపరించీ, చిత్రలేఖనం గురించి చర్చించడమూ మూలంగా ఆపని నా స్వంతమేమో నన్నంత యావకలిగింది.

చిన్నతనంలో అంటే పధ్నాలుగవ ఏటనే ఆమెకు పెళ్లి అయిపోయిందట. ఆమె కింకా పదహారేళ్లు రాకమునుపే భర్త ఎవరికీ చెప్పకుండా ఇంట్లోది మూడువేలరూపాయిలు పట్టుకొని పరారీఅయిపోయేడట. అదివరకల్లా విదేశాలకి వెళ్లిపోవాలని బాగా కోరిక ఉండేదట. తరవాత ఎంత ప్రయత్నించినా జాడ ఏమీ దొరకలేదట. అదంతా జరిగి సుమారు తొమ్మిదేళ్లవుతుందట. మరి అతడి ఆశలేదనీ, మళ్లీ పెళ్లి చేసుకోవలసిందనీ అనంతం ఎంత చెప్పినా ఆవిడ ఇష్టపడడం లేదట. ఇలా సంగీతసాహిత్యాలతో జీవితాన్ని వెళ్లబుచ్చడమే ఆవిడఆశయమట!

తరవాత కొద్దిరోజులకే నేను ఆ కుటుంబంలో ఒకణ్ణయిపోయేను. పేరుకేమో నాబస, హోటలూ అంటూ ఉంటూ ఉండేవి గాని, మూడునంతుల కాలం వాళ్లింట్లోనే కాలక్షేపమూ, భోజనమున్నూ.

నేను ఉద్దేశించిన దాని కంటెకూడా బాగా ఆవిడ పుస్తకానికి బొమ్మలు వ్రాయగలిగేనో, లేక ఆసోదరీసోదరుల ప్రశంస, ప్రోత్సాహమూ అలా చేసాయో, నాచిత్రాలలో నా కంతగా నచ్చినవి మరికొంచెం మాత్రమే ఉన్నాయి.

'ఎంత ఖర్చయినా కానీండి, మంచి అందంగా ఆకర్షణీయంగా ప్రకటించా'లన్నాడు అనంతం. నేనూ 'సై' అన్నాను. జానకీ అంతఖర్చంటే అంతగా ఇష్టపడలేదు. అయినప్పటికీ అనంతం తన నిశ్చయాన్ని మార్చుకోలేదు.

అతను తన ప్రావిడెంటుఫండులోది వెయ్యి రూపాయలు అప్పు తీసేడు. 'ఇంకా అవసరం పడితే చూద్దాం' అన్నాడు పాపం అంతగా ఉత్సాహపడి, తాను చెల్లెలి పుస్తకాన్ని అచ్చులో చూడలేకపోయాడు. అతను ప్రెస్సు అదీ నిశ్చయంచేసివచ్చిననాడే టైఫాయిడ్ జ్వరం ఆరంభించింది. వాళ్లమామగారికి వైరు చేసేను. భార్యా, పిల్లలూ వచ్చేరు. మొత్తం మీద సులువుగానే తేలిపోయింది. పురిటి రోజులుదగ్గరగా వస్తున్నాయని, మరి ప్రమాదం లేదుకదా అనీ వాళ్లవాళ్లు అతని భార్యాపిల్లలనూ తీసుకొని వెళ్లిపోయేరు. మరొక్క పదిహేను రోజుల్లో తిరగబెట్టింది. ఈమారు మరి ప్రమాదమయిన పరిస్థితి అని గుర్తించడానికికూడా వీల్లేనంత తొందరగా సర్వమూ జరిగిపోయింది. అక్కడ పాపం మగపిల్లవాడు పుట్టేడట, నాలుగు రోజుల పురుడు.


అతను జానకిపూచీ అంతా నామీద ఉంచి మరీ వెళ్లిపోయేడు. తన ఇన్సూరెన్సు డబ్బు ప్రావిడెంటుఫండూ భార్యాపిల్లలకి వెళ్లిపోతుందనీ, కాకపోయినా వాళ్లవాళ్లుకాస్త స్థితిమంతులేననీ, జానకిని నాకిచ్చి తాను పెళ్లిచేయలేక్కపోయినా, తన అభిమతాన్ని కొనసాగించే పూచీమా ఇద్దరిదీననీ, తాను అచ్చువేయించ దలచుకొన్నట్లుగా పుస్తకాన్ని అచ్చువేయించవలసిందనీ అతను మరీమరీ చెప్పేడు. అతనిదంతా చెప్తున్నప్పుడు మేము ఉష్ణంయొక్క ఉద్ధతివల్ల వస్తున్న ప్రలాపమే అనుకున్నాంగాని, అవే అతని ఆఖరుమాట లని గ్రహించుకోలేక పోయేము.

నా పన్నాలుగవ ఏట అన్నింటికీ తానే అయి సంరక్షించేమా అక్కయ్య పోయినప్పుడు వచ్చినంత దుఃఖమూ వచ్చింది, అనంతం పోయినప్పుడు. అయితే ఇప్పుడు అప్పట్లా విచారిస్తూ కూర్చుందికి వీల్లేదు; నా తలమీద చాలా బాధ్యత ఉంచి వెళ్లిపోయేడు అనంతం.

అంతా నాకు అనంతాన్ని తెలియడమూ, అతను ఈ లోకాన్ని వదలి వెళ్ళిపోవడమూ ఎంతోకాలంగా తోచినప్పటికీ ఒక్క ఎనిమిది నెలల్లోనే జరిగిపోయింది. తరవాత ఆరు నెలల్లోను మే మిద్దరమూ కొంత కొంత అలవాటు పడిపోయేము.

ఆవేళ నరకచతుర్దశి. నేనూ, జానకీ అలా డాబామీద కూర్చొనిఉన్నాము సాయంకాలం నాలుగుగంటలనుండీ. అనంతమే బ్రతికి ఉంటే, ఆరోజు దీపావళి కంటె ఉజ్జ్వలమైన దయ ఉండును. జానకిపుస్తకం పూర్తి అయింది. ఆవేళే నమూనా ప్రతులు వచ్చాయి. మేము మొదట అనుకొన్న కంటె బాగా చేయించగలిగాము. అయితే ఏమిటి లాభం? చూసి అనం

(17 వ పేజీ చూడుము)





భారతి రజతోత్సవమునకు శ్రీబాగ్‌కు అరుదెంచిన కవిపండిత ప్రముఖబృందము. ముందు వరుస ఎడమనుంచి కుడికి. బలిజేపల్లి లక్ష్మీకాంతకవి, కోలవెన్ను రామకోటేశ్వరరావు, డా॥ నేలటూరి వెంకటరమణయ్య, స్వామి శివశంకరశాస్త్రి, సభాధ్యక్షులు శతావధాని వేలూరి శివరామశాస్త్రి, భారతి సంపాదకులు శివలెంక శంభుప్రసాద్. స్థానిక శాఖామాత్యులు కల్లూరి చంద్రమౌళి, దోర్బల శోభనాద్రిశాస్త్రి. డా॥ శ్రీపాద గోపాలకృష్ణమూర్తి. రెండో వరస: బులుసు వెంకటేశ్వర్లు, డా॥ సీతాపతి, నిడుదవోలు వెంకటరావు, కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ, దేవులపల్లి కృష్ణశాస్త్రి, పిలకా గణపతిశాస్త్రులు, గరిమెళ్ల సత్యనారాయణ, రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ, కోట సుందరరామశర్మ. మూడో వరస: జనమంచి రామకృష్ణ, కోరాడ రామకృష్ణయ్య, నోరి నరసింహశాస్త్రి, చ. పిచ్చయ్య, ఆకొండి పరబ్రహ్మశాస్త్రి, మల్లంపల్లి సోమశేఖరశర్మ, శ్రీరంగం శ్రీనివాసరావు, వేదం వెంకటరాయశాస్త్రి, న్యాయపతి రాఘవరావుగార్లు.



భారతి రజతోత్సవ సభామంటపమున భారతి సంపాదకులు శివలెంక శ

భా ర తి






విందుకు అరుదెంచిన ప్రముఖులు: (ఎడమనుంచి కుడికి) గౌ॥ కల్లూరి చంద్రమౌళి, వేలూరి శివరామశాస్త్రి, గౌ॥ వేముల కూర్మయ్య, శివలెంక శంభుప్రసాద్, ఎ. కె. రావు, ఐ. సి. ఎస్. గారలు.



సర్ కేపా రామేశంపంతులుగారు.



స్త్రీల క్రైస్తవ కళాశాల ప్రిన్సిపాలు, ప్రొఫెసరు ఓ. రెంబాట్ గారలు ప్రిన్సిపాలుతో కలిసి విందారగిం


రజతోత్సవ దృశ్యాలు




భూప్రదాన్ గారు శుభసందేశములు చదువుతున్న దృశ్యం



శ్రీ కోలవెన్ను రామకోటీశ్వరరావు, మల్లంపల్లి సోమశేఖరశర్మ, రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ, తుమ్మపాటి వెంకటేశ్వరరావుగారు, విశ్వనాథ సత్యనారాయణగారు.



...కే నా[illegible]శ్వరరావుపంతులుగారు.




భారతి రజతోత్సవసందర్భమున 'శ్రీ[illegible]' ప్రాంగణంలో తేనీటివిందుకు వచ్చిన అతిథిబృందము.





డా॥ నేలటూరి వెంకటరమణయ్య, మల్లంపల్లి సోమశేఖర శర్మగార్లు. క్రిస్టియను కాలేజి ప్రొఫెసరుతో ప్రసంగించుట.



'[illegible]పత్రిక' సంపాదకులు శ్రీ [illegible] గారు ప్రచురణకంపెనీకి చెందిన పి. ఎస్. జి. రావుగారితో ముచ్చటించుట.



‘పెద్దపులి మామ’

ఆధారం: శ్రీమతి శోభనాదేవి వ్రాసిన “The Uncle Tiger”
అనుకరణ: శ్రీ ఓగేటి శివరామకృష్ణ

చాలాకాలం క్రితం ఒక అరణ్యంలో యిద్దరన్నదమ్ములు తమ భార్యలతో కాపురాలు చేస్తూయుండేవారు. ఎంతో కాలం నుంచి ఏకముగా యుంటున్న ఆ అన్నదమ్ము లిద్దరూ వారి భార్యలు కాపురాలకి రావటం తోటే విభక్తులవటమే కాక దినదినం దెబ్బలాటలు గూడా పెట్టుకొనవలసి వచ్చేది. అందువల్ల తరుచు భార్యాభర్తలు దెబ్బలాడుకొనుచూ యుండేవారు. పెద్దవాని భార్య తాను గొప్ప అందకత్తెనని గర్వపడుతూ, వీలయినప్పుడు చిన్నామెను దూషించేది.

ఆ దూషణలూ, ఆ అగౌరవములూ చిన్నామెను ఓర్పుకోలేనట్లుగా చేశాయి. చిన్నామె భర్తకు అన్నయందు భక్తియుండటంవల్ల అన్నను కాని, అన్నభార్యను కాని ఏ విషయంలోనూ యేమీ అనేవాడు కాదు. భార్యనూ యేమీ అని ఊరుకొనబెట్టలేకపోయే వాడు. ఈలా ఉండగా ఓ దినం పెద్ద యుద్ధం యిరువురు అన్నదమ్ముల భార్యలకూ సంభవించింది. బలహీనత వల్ల పరువుమర్యాదల నిలుపుదలకోసం, చిన్నామె యేమీ ఆ సమయంలో అనక, వస్తూఉన్న దుఃఖమును ఆపు చేసుకొనలేక, సాయంకాలం చెఱువు గట్టుయొద్దునకు వెళ్లి అక్కడ యేడ్వ సాగింది.

అదే సమయంలో ఒక పెద్దపులి దాహంవల్ల మంచినీరు త్రాగుదామని వచ్చి యీ పరిస్థితి చూచి, జాలి కలిగి (ఆడవారి కన్నీళ్లు దుర్మార్గుల హృదయాలనుగూడా కరిగిస్తాయిట) ఆమె వృత్తాంతమును చెప్పవలసిందని కోరింది.

“పెద్దపులిమామా,” తన దురదృష్టమును గురించి తెలుస్తూ ఆమె యిల్లాగ చెప్పసాగింది: “నే నేలాటి కష్టములను యింటివద్ద అనుభవిస్తున్నా. నన్ను నీ నివాసగృహానికి తీసుకుపో. నీ భార్య బిడ్డలను కనిపెట్టుకొని చూస్తూ ఉంటా”

“మంచి అమ్మాయివి నువ్వు” పెద్దపులి అంది— “నువ్వు నా గృహానికి రావటం నా కానందదాయకమే. తప్పక ఆహ్వానించుతా. నువ్వు మా కేలాటి సహాయం చేయనవసరం లేదు గాని, ముందు నే నడిగే ప్రశ్నకు జవాబు చెప్పు. నువ్వు నా బోటి పెద్దపులి స్నేహితుల నేవిధంగా చూస్తావో చెప్పు... నాముఖం నీ కెల్లాగుంది?” “మామా, అల్లా నువ్వడగటం యెందుకూ? నీ ముఖం చంద్రబింబంమల్లే యుంది” —అంది అమ్మాయి.

“నాతోక యే విధంగా?” సంతోషంతో తిరిగి పెద్దపులి ప్రశ్నించింది. “ఓ నీతోకా? అది యింద్రధనుస్సు అంత అందంగా ఉంది—” అంది అమ్మాయి.

“నే నేలాటి వాసన వేస్తాను?” —ఆమె జవాబులకు సంతృప్తి పడుతూ పెద్దపులి తిరిగి ప్రశ్నించింది.

“నీవాసనా— మంచిగంధం వాసన మీద బాగుంటుంది” అని జవాబిచ్చింది అమ్మాయి.

ఆమె జవాబులకు సంతోషించి పెద్దపులి ఆమెను తనతో తీసుకొని పోయి, తన మిత్రులందరకూ యీమెను పరిచయం చేసింది. తన యింటికి తీసుకొని వెళ్లి తన భార్యను, పిల్లలను పరిచయంచేసింది. తా మింటియందు లేనప్పుడు పిల్లలను ఆడించుచూ యుండవలసిందని చెప్పింది.

తల్లిదండ్రులు ఆహారము సంపాదించుకొనుటకు వెళ్లినప్పుడు పెద్దపులి మామ పిల్లలను ఆడించుచూ, వాటితో సంతోషంతో కాలక్షేపం చేస్తోంటే ఒకదినం తిరిగి యింటికి వెళ్లవలయునని బుద్ధి పుట్టింది.

తమకూ, తమ పిల్లలకూ చేసిన సేవకు పెద్దపులిమామా, మామ భార్యా ఎంతో సంతోషించారు. ఆమెను తిరిగి మామూలుపద్ధతిలో ఆమెను పంపటం యిష్టంలేక పోయింది వారికి. అందువల్ల ఒకదినం నగలవర్తకుని దుకాణంమీదకు మామ, మామ భార్యా దాడిచేసి, కావలసినన్ని నగలూ, అదేవిధంగా వివిధవస్త్రాలూ తీసుకొని వచ్చి యింటియందు పడవేశారు.

ఆమెను వివిధ ఆభరణాలతో అందంగా అలంకరించి ముందు తాము నడుస్తూంటే వెనక తమ మిత్రులు మిగిలిన సామాను మోసుకొని వస్తూంటే అమ్మాయి పెద్దపులిమామ దంపతులతో తిరిగి అత్తవారింటికి ప్రయాణమయింది.

ఆమెను చూచి అంతా ఆశ్చర్యపోయారు. చిట్టచివరకు తోడికోడలు సహితం ఆశ్చర్యపోయింది. చిన్నభార్య, తన భర్తను కలుసుకొని పెద్దపులిమామనూ, అతని భార్యనూ వారికి పరిచయంచేసి వారు తమకు చేసిన సహాయం తెల్పింది. పెద్దపులి మామ కృతజ్ఞత చూపుచూ తిరిగి తాము వస్తామని చెప్పుతూ భార్యతో తిరిగి వెళ్లిపోయాడు.

తనతో చెప్పకుండా వెళ్లిన తన భార్య అనేక ఆభరణాలతో తిరిగి వచ్చినందుకు భర్త యెంతో సంతోషించాడు. ఎంతో చక్కగా తిరిగి వారు కాలం గడుపుతున్నారు.

పెద్దామెకీ మారు దుర్బుద్ధి పుట్టింది. తానుగూడా చిన్నామెయంత భాగ్యవంతురాలవవలెనని ఆమె యుద్దేశపడింది. అందువల్ల ఒక సాయంకాలం చెరువుగట్టునకు వచ్చి యీ విధంగా గట్టిగా అనసాగింది.

“పెద్దపులి మామా......పెద్ద పులి మామా...నన్ను నీ గృహానికి తీసుకొనిపో...నీ పిల్లలను, నీ భార్యను చూచి జీవించుతూయుంటా”.

దైవయోగమునల్ల అదే సమయంలో చిన్నామెను రక్షించిన పెద్దపులే ఆ మార్గాన వెళ్ళటం జరిగింది. ఆమెను చూచి జాలి కలిగి దగ్గరకు వచ్చి కారణ మడిగింది.

“పెద్దపులి మామా......నే యింటియందు చాలా బాధలు పడుతున్నా. నన్ను మీయింటికి తీసుకుపో. మిమ్మల్ని కనిపెట్టుకొని యుంటా” అంది, లేని యేడ్పు నటిస్తూ పెద్దామె.

చిట్టచివరకు ఆమె యుద్దేశమును తెలుసుకొని తన ఉద్దేశమును తెల్పునామనే యుద్దేశంతో పెద్దపులి మామ యిదివరకు అడిగిన విధంగానే ‘తనముఖం ఏవిధంగా ఉం’దని ప్రశ్నించింది. నవ్వుతూ పెద్దామె యీవిధంగా జవాబిచ్చింది: “నీముఖమా ... పెద్దపులి మామా అడవిపిల్లి ముఖం మల్లే నే ఉంది. కాని దానికన్నా కాస్త పెద్ద; అంతే.”

“నాతోక ఏ విధంగా ఉంది?” వస్తూ ఉన్న కోపం ఆపు చేసుకొంటూ మామ తిరిగి ప్రశ్నించాడు. “నీ తోక ... కోతి తోక... అంతే... దానిమీద కొంచెం లావూ... పొడుగూ, అంతే!” మరింత నవ్వుతూ అన్నది పెద్దామె...

పెద్దపులి మరింత కోపంతో “మరి నా వాసన?” అని ప్రశ్నించింది.

“నీవాసన... అధమాధమ జంతువు వాసనకన్న కనికష్టం” అని బిగ్గరగా అరచింది పెద్దకోడలు.

పెద్దపులి యింక కోపం భరించలేకపోయింది. కోపంతో ఆమెమీద పడి, పండ్లతో వళ్లూ, ముఖం పీకి ఆమెను తిరిగి వచ్చినదారినే యింటికి పంపించింది.

ఆవిధంగా పెద్దామెలో యున్న అసూయను పెద్దపులిమామ అణగ కొట్టాడు శాశ్వతంగా.


నవ్వేనీళ్లు-మాట్లాడే రామచిలుక

చి॥ నిష్ఠల ఇందిరాదేవి

ఒకానొక ఊరిలో ఒక రాజుగారున్నారు. రాజుకి చాలాకాలంనుండి సంతానము లేదు. ఎన్నో దానములు, యజ్ఞయాగములు చేసినప్పటికీ సంతానము కలుగలేదు. చివరకు తపస్సు చేయగా ఒక ముని ప్రత్యక్షమై, రాజా! నీ కేమి కావాలని అడుగగా, “స్వామీ, నాకు సంతానభిక్ష పెట్టు” డని రాజు పల్కెను. అప్పుడు ముని ఒక మామిడిపండు ఇచ్చి యిది నీ భార్య భుజించిన సంతానము కల్గునని చెప్పెను. రాజు మహానందంతో జరిగిన సంగతంతా భార్యకు చెప్పి మామిడిపండు భుజింపమని చెప్పెను. ఆమె భుజించిన కొలది దినములకే గర్భము దాల్చెను. క్రమంగా నవమాసాలు నిండి ఆమె ప్రసవించుటకు సిద్ధముగా ఉన్న దినమున రాజుగారు ఊరికి వెళ్ల వలసివచ్చెను. తల్లిని జాగ్రత్తగా సంరక్షణ చేయమనిచెప్పి వెళ్లలేక వెళ్లలేక ఊరికి వెళ్లెను. రాణీ ప్రసవ చిహ్నములు చూచి అత్తగారు, “అమ్మా! మన ఆనవాయితీప్రకారం ప్రసవించేసమయంలో కళ్లకు గంతలు కట్టుకొని ముమ్మారు నిచ్చెన ఎక్కి, దిగవలె”నని చెప్పగా అత్తగారి మాట త్రోసివేయలేక అల్లే చేసిన మరుక్షణంలో పూర్ణిమ చంద్రునిబోలు పుత్రుడుదయించెను. అత్తగారా బాలుని అందము చూచి ఓర్వలేక దాసీదానిచే బాలుని తోటలో పారవేయించి పందిపిల్లను ప్రక్కను పరుండబెట్టెను. పాపము రాజుగారు చాలా ఆతురతతో ‘ఏమిపిల్ల పుట్టిన’దని అడుగగా ‘పందిపిల్ల పుట్టింది నీ భార్యకు’ అని హేళనగా చెప్పెను. ఆ మాట విని రాజుగారు విచారములో మునిగిపోయెను. మరికొంతకాలానికి రాణీ మళ్లీ గర్భము దాల్చెను. మొదటి మారువలె రాజు ఊరికి వెళ్లవలసి వచ్చెను. అత్తగారు క్రిందటిమారు చేసినట్లే చేసి బాలుని తోటలో పారవేయించి కుక్కపిల్లను ప్రక్కను పరుండబెట్టెను. రాజు ‘ఏమిపిల్ల పుట్టిన’దని ఆతురతతో అడుగగా ‘కుక్కపిల్ల పుట్టిన’దని చెప్పెను. మరికొంతకాలానికి రాణీ గర్భము దాల్చెను. ఈమారు కూడ రాచకార్యమునిమిత్తమై రాజు ఊరికి వెళ్లక తప్పదయ్యెను. అత్తగారు యథాప్రకారం నిచ్చెన ఎక్కి దిగునట్లుచేసిన మరుక్షణంలో రత్నములాంటి కుమార్తె ఉదయించెను. ఆమెనుకూడా తోటలో పారవేయించి, రాళ్లు ప్రక్కలో పడవేసి రాజుగారు

'పిల్లి కన్నది నీ భార్య' అని హేళన చేసెను. రాజుగారు మనోవ్యాధిచే మంచం పట్టేరు. బిక్షగాని వేషములో ఉన్న ఒక ముని ఒకనాడు రాజుగారింటికి వచ్చి బిక్ష మడిగెను. వారు బిక్షము వేయులోపల వారికి పిల్లలు లేకపోవుట చూచి పిల్లలు లేనివారింట్లో బిక్షము స్వీకరించనని వెళ్ళిపోయెను. ఒకనాడు తోటమాలి తోటకు వెళ్లగా తేజోమయమానంగా ప్రకాశించుచున్న ముగ్గురు శిశువులను చూచి అమితసంతోషముతో సంతానము లేకపోవుటచే వారినే తన పిల్లలుగా భావించి పెంచుకొనుచుండెను. క్రమంగా పిల్లలు పెద్దవారైరి. ఒకానొక దినమున ఒక ముని వచ్చి ముగ్గురికి మూడు నిమ్మపళ్లిచ్చి ఉత్తరదిక్కు చాలా దూరములో ఉన్న నవ్వే నీళ్ళు, మాట్లాడే రామచిలుక తెమ్మని చెప్పెను. వెంటనే పెద్దకుమారుడు నును తప్పకుండా తెస్తానని చెప్పగా, తల్లిదండ్రులు కుమారుని విడిచిపెట్టలేకు విచారించుచుండగా—"అమ్మా, నాకేమీ భయంలేదు. నేనొక తులసిమొక్క నాటేను. అది చనిపోతే అప్పుడు మీరు విచారించండిగాని, యిప్పుడు విచారించవద్దని చెప్పి బయలుదేరెను. అలాగ వెళ్లగా వెళ్లగా ఒకచోట ఒక ముని కనబడెను. రాజకుమారుడు ముని నవ్వే నీళ్లు, మాట్లాడే రామచిలుక తేడానికి మార్గమేమిటని అడుగగా ఇక్కడికి కొంతదూరములో మరొక ముని ఉన్నాడు. అతని నడిగి తెలుసుకొమ్మని చెప్పగా, అతడు రెండవ మునివద్దకు వెళ్లగా అతడు మరొక మునివద్దకు వెళ్లమనెను. అతడు మూడవ మునివద్దకు వెళ్లగా, "నీవు చాలా చిన్నవాడివి. నీకన్న హేమాహేమీలు వెళ్లి తిరిగి రాలేదు. నీవు వెళ్లడం నాకిష్టం లేదు. కాని, అడుగుతున్నావు కాబట్టి చెప్పుతున్నాను. నీవు ఈ నిమ్మపండు విసురుతూ వెళ్ళగా వెళ్లగా నీకు చెట్టుమీద రామచిలుక, ఆ ప్రక్కనే నవ్వే నీళ్లు ఉంటాయి. నీవు చిలకను పట్టుకొనునప్పుడు పెద్దగోల, తిట్లు వినబడతాయి. వెనుకకు తిరిగి చూస్తేవా, రాయివైపోతావు"అని చెప్పగా అతడు ముని చెప్పిన విధముగా చేసి చిలకను పట్టుకొనునప్పుడు పెద్దగోల, తిట్లు వినబడగా, వెనుకకు తిరిగి చూచిన వెంటనే రాతిరూపము దాల్చెను తన యింటివద్ద నున్న తులసిమొక్క వాడిపోయిన వెంటనే రెండవ కుమారుడు తల్లిదండ్రులను ఒప్పించి తులసిమొక్క వేసి నిమ్మపండు పట్టుకొని బయలుదేరి క్రమంగా మొదటివానివలె మూడవ మునివద్దకు వచ్చి నవ్వే నీళ్లు, మాట్లాడే రామచిలక తెచ్చుటకు మార్గము తెలిసికొని బయలుదేరి చిలుకను పట్టుకొనునప్పుడు పెద్దగోల, తిట్లు వినబడగా వెనుకకు తిరిగి చూచిన వెంటనే రాతిరూపము దాల్చెను. అక్కడ తులసిమొక్క చనిపోగానే రాజకుమార్తె తల్లిదండ్రులకు ధైర్యము చెప్పి, తులసిమొక్కను వేసి నిమ్మపండు పట్టుకొని మూడవ మునివద్దకు వచ్చి అడుగగా, 'నిన్ను పోలినవారు యిద్దరు వెళ్లి యింకా రాలేదు. అయినా అడుగుతున్నావు కాబట్టి చెప్పుతున్నా'నని వాటిని సంపాదించే మార్గము చెప్పగా, ఆమె బయలుదేరి వెళ్లగా రామచిలుక కనబడెను. ఎంత గోల, తిట్లు వినబడినప్పటికీ లెక్క చెయ్యకుండా రామచిలుకను పట్టుకొని, నవ్వే నీళ్లను ఒక తామరదొప్పలో వేసి వచ్చుచుండగా ఆమె పాదము తగిలిన రాతిబొమ్మలన్నీ మానవరూపములు దాల్చెను. క్రమంగా తన యిరువురన్నలుకూడ చెల్లెలిని కలుసుకొని యింటికి వెళ్లునరికి చిక్కి, శల్యమైన తండ్రి తనవితర పిల్లలను చూచుకొని చనిపోయెను. చిలుక రాజుగారిని భోజనమునకు పిలచి అన్నములో వజ్రాలు, కూరలో కెంపులు వేసి వండమని చెప్పెను. రాజు భోజనము చేయునపుడు "అన్నములో వజ్రాలేమిటి? కూరలో కెంపులేమి?"టని హేళన చేయుగా, చిలుక "మనిషికి పందిపిల్ల, కుక్కపిల్ల, రాళ్లు పుడతాయా వెర్రి రాజా?" అని అడుగగా రాజుకేమీ బోధపడక, సవిస్తరంగా చెప్పుమని చిలుకను కోరగా, "నీ తల్లి ఇప్పుడు నిన్ను విందుకు పిలిచిన కుమారులను, కుమార్తెను తోటలో పారివేయించి పందిపిల్ల, కుక్కపిల్ల, రాళ్లు పుట్టేయని నిన్ను మోసము చేసింది. వీరు నీ పిల్లలే అని చెప్పగా రాజు తల్లిని దేశమునుండి వెడలగొట్టించి తన కుమారులతోను, కుమార్తెతోను సుఖంగా రాజ్య మేలుచుండెను. కథ కంచికీ మన మింటికీ!

———



తాళ్ళపాకవారి పదములు

శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ

అన్నమాచార్యుల రచన: (సంపు ౪; పదం. ౭౮)

౧౦

(వరాళి రాగం - ఝంపెతాళం)

[పల్లవి]

(౧) సాం నిధ గధప పప పప నా | గగ మ పధ సాం , , [illegible]
నీకు వలచిన సతికి నెనలు కలదా

(౨) సాం , రి ని స ని రి ని ని ధ ప ని స ప మ | గ గ మ ప ని సా సాం , , మ ప ధ ని
నీ కు వలచిన సతికి నెనలు కలదా

(౩) స రి గ రి స ని స రి స ని ధ రి స స ని ధ ప స మ | గ గ మ ప ద నీ ధ సా , ప గ మా మా
నీ కు వ ల చిన సతికి నెనలు కలదా మీ ద

(౧) ప ధ ని స ప మ గ గ రి సా | స ని గా గ గ గ మ ప ధ ప మ గ మ ప ధ నీ
నీ కగణ నూ త కిం రి యా నా లు ను

(౨) ప ధ సాం స ని ని ధ ప మ గ మ గ రి సా , ని | స ని గా గ గ మ ప మ గ మ ప ధ ని స రి గ | (నీకు)
నీ క న ణ మ రా కిం రి య చా లు ను

[చరణం]

, ప ప ప మ గా గ గ గ గ గ గ రి | , సా స గ స స స స రి
నీ రం టి వ తు వ వ కు ని క్కం బు గా వ ల చి

స ని స్ గా గ మ మ ప ధ ప మ గా , , గ గ ప మ గ మ పా , , ,
జే ం బు వి డి చి నా నే గ టా

(౧) స ధ సా మ ప ధ ని ని ధ స ధ స సా | స రి సా రి స ధ ధా ప ధ నీ
భా వ ము న ను ద లం చి ప తి యి ట్లా యో న ని

(౨) , ప ధ ప మ గ మ మ ప ధ ధ స స రి గ రి సా | , స స మ గ రి రి స ని ధ నీ ధ ని స రి
భా వ ము న ను స ల చి ప తి యి ట్లా యో న ని

రి ప ధ ని స రి గ రి స స రి స స ప ధ ని | సా ధ ప ప మ మ ప ధ ని స రి గ ||(నీకు)
ఆ వే శ న ను ద లం చు నుం తే చా లు

ఇట్లే వాక్కిన రెండు చరణాలు:

(౨) తగిలి నిలు బాసి సం—తాపశాపాగ్నినిటు
నొగిలినా నా కిందు—నొప్పి గలదా?
పగడీర మరుని భ్రూ—బాణముల దగిన జొం
గుగ నప్పుడైన వగ—కప్పుగా నీవు ||(నీకు)

(౩) కూరుగుల నిటు నిన్ను—గూడిన లతాంగికిని
వేరె యిక మగుదేల—వలపు గలదా?
సారమతి వెంకటే—శ్వర సన్నలయించి
యీరీతినైన జన—విస్తగా నీవు ||(నీకు)

లఘుటీక :

నెనలు = బాగు; నేని = నష్టము; పగడీర = మన్మథునికి నామీడ పగ తీరునట్లు.

ముద్రిత పాఠములు :

భావముల; పగదీర; తెగినపొంగుగ.

నాటిక :

రత్న - మాణిక్యాలు

శ్రీ వి. డి. ప్రసాదరావు

[శివుడు, లక్ష్మి 12, 9 ఏళ్ల పిల్లలు. అన్న చెల్లెలు పంచాదగ్గర కూర్చుని అన్నం తింటూంటారు.]

శివు—అబ్బ! రోజూ ఈ ఊరగాయే, విసుగెత్తుతూంది. లచ్చీ, కొద్దిగా చింతకాయ తీసి వేస్తావు టే.

లక్ష్మి—నువ్వు నిమ్మని బంతికి, ఈ దొర గారికోసం ఇస్తే నెయ్యి కదుక్కోని ఊరగాయ తియ్యటానికి బట్టలు విప్పుకోంటా.

శివు—అబ్బ. నెయ్యి లేకుండా ఎల్లా మింగాలే?

లచ్చి—ఏం అబ్బరాల్రా. రోజూ నెయ్యి కావాలి అయ్యగార్కి, రోజూ తమకు నెయ్యి వేస్తే అన్నయ్యకు పట్టణం పంపడానిక్కి డబ్బెక్కడి నుంచి వస్తుందో.

శివు—ఎందుకేమిటి అన్నయ్యకు డబ్బు పంపటం, మన నెయ్యి మాన్పి

లచ్చి—లేకపోతే తనుకి పెట్టే ఏముంది? అన్నయ పట్టణంలో లాయరు చేస్తున్నాడా! కొన్నాళ్లలో సంపాదించి మళ్లీ పంపిస్తాడు. ఈ లోపుగా వదిన గారి ఖర్చు, అన్నయ్య సూట్లకూ ఖర్చుకు ఎక్కడికి పెడితే ఏముంది? ఆగినా ఇవాళ నుంచి తనకి సూట్లు కొత్తవేం కూడా లేకుగా—ఒక్కో తిండికి తొందర ఎందుకు? తీరుబడిగా తినొచ్చు.

శివు—నాకేం తొందరా? అమ్మ రేపు స్కూలు జీతం కట్టేస్తానందిగా—అయినా నీ కెందుకూ? నాకు కొంచెం పచ్చడేసినా నెయ్యి.

లక్ష్మి—జీతం ఎల్లా కట్టుందోయ్ నాయనమ్మా! ఇందాకేగా కోమటి అచ్చయ్య వస్తే రేపిస్తా ఇస్తా పొమ్మంది.

లోపల్నుంచి తల్లి కేక (—) 'ఏమే లక్ష్మీ ఏమ్మాటలూ చెవులరేమే. త్వరగా తిని, ఇల్లా వచ్చి ఆ దొడ్లో గిన్నెలు రెండు పొయ్యిలోకి పోసెయ్యవే. నా స్నానం అయిపోతుంది, త్వరగా రా.'

శివు—(గట్టిగా) అమ్మా. కొద్దిగా పచ్చడి తీసెయ్యానంటే పయ్యటం లేదు చూడూ.

లక్ష్మి—(గట్టిగా) ఆ కాదే కానే అమ్మా. దొరగారు మరి అబ్బరాలు పోతున్నారు.

తల్లి—కొట్లాడకోక త్వరగా తెములండిరా.

శివు—ఒక్క చేయానంటే..... (అని లేవపోతాడు)

(జేబులో పావలా కాసు ఒకటి కింద పడుతుంది.)

లక్ష్మి—(గుక్కున పావలా తీసి) నాకో పావలా దొరికిందోయ్.

శివు—నాదది. ఇచ్చెయ్. (అని సుప్పి ల్లోంచి లాక్కుంటాడు)

లక్ష్మి—అంత నాకొక్క అక్కర్లేదులే, తీసుకోవోయ్, [illegible] పావలా. (అని అన్న తింటూ కంచంలో నవ్వుతూ మళ్లీ చెల్లెంపుగా) అన్నయ్యా, పావులా ఎక్కడిదిరా. నాకో [illegible] యియ్యవూ?

శివు—మాట్లాడకు, మరిస్తే, ఇస్తా, కొత్త పచ్చడియ్యనంటే నయ్యలేవుగానీ—

లక్ష్మి—కానీరా అన్నయ్యా, [illegible] ఎక్కడిదిరా?

శివు—అమ్మతో చెప్పవుకదా?

లక్ష్మి—చెప్పను. ఎక్కడ్నించి వచ్చిందో చెప్పవ?

శివు—నిండలేదు నాటకం అమ్మితే నీ అబ్బాయి ఇచ్చాడు.

లక్ష్మి—ఓ, ఓ, ఓ, ప్రుస్తకాలు అమ్ముతున్నావా? అమ్మతో చెప్పతా, అరె, అమ్మోయ్!

శివు—(కోపంతో), ఉంతానమ్మా.

తల్లి—(తడి బట్టతో ప్రవేశించి) ఏమ్మా, ఇంకా తిన్లు తెములలేదు. పటంది నజ్జ గోస్తాను.

లక్ష్మి—(పకపకా నవ్వుతూ) అమ్మోయ్ వీడేం..

శివు—(కోపంతో) లక్ష్మీ, అంతానమ్మాయ్.

తల్లి—ఎందుకురా దాన్ని అన్నటం గాడిద లాగా.

లచ్చి—(నవ్వుతూ) కాదమ్మా, వీడికో పావులా దొరికింది.

తల్లి—ఎల్లా దొరికిందిరా? సరేలే, పారేయక దాచుకో. త్వరగా తెములండి.

లక్ష్మి—అమ్మా, నాకో జేబి యిమ్మనవే.

తల్లి—ఎందుకూ! పితూరీ చెప్పానా. చాలు గాని త్వరగా తెములండి. నేను దొడ్లో పనిలోకి పోతున్నాను (వెళ్తుంది).

లక్ష్మి—ఏరా అన్నయ్యా, నాకో జేబి యియ్యవుగా?

శివు—ఇస్తా, ఇస్తా. ఇంకా అమ్మతో పితూరీలు చెప్పు.

లక్ష్మి—నిస్సిగ్గుగా పితూరి అనేంకరు! ఈలు పుస్తకాలు అమ్మ పనే చెప్పాల్సింది; చెప్పలేగా.

శివు—చెప్పకపోయావు. నీవు పగిలేది. సరే ఒకసారి, మరి అమ్మతో చెప్పవుగదా?

(తల్లి కేక—'లక్ష్మీ, త్వరగా తెములిరా తల్లీ'.)

లక్ష్మి—నీకంటం కడగను (అని లేచి పోతుంది).

శివు—ఇదిగో సొద్ద. వ్యేక గాలి. (అని వాకిట్లోకి పారిపోయి, వచ్చి) లక్ష్మీ, లక్ష్మీ, అక్కయ్య బావా వచ్చారేవ్! అమ్మా! అక్కయ్య వచ్చింది. (గొడ్లోకి పరుగెత్తుతాడు)

లక్ష్మి—ఏరి, ఏరీ, (అంటూ వీధిలోకి పరుగెత్తుతుంది.)

(సమ్మంలోకి తల్లి వస్తూ)

'ఏమమ్మా సుభద్రా, అంతా కులాసా. రండి బాబూ లోపలికి రండి. లక్ష్మీ, బావగార్కి కాళ్లు కడుక్కోనేందుకు కాసి నీళ్లియ్యవే.'

(రెంబునిస్తూ కాళ్లు కడుక్కొని వాళ్లిద్దరూ లోపలికి వస్తారు.)

బైట బండివాడు—'నన్ను పంపించండమ్మా!')

సుభ—అమ్మా బండివాడికి, ఓ పావులా ఇచ్చిపంపించవే.

తల్లి—అల్లా నేనమ్మా. లోపలికి పదండి. [illegible], ఇల్లా రా, (రహస్యంగా) ఆ ఇందాకటి పావలా బండి అబ్బాయి కియ్యరా.

లక్ష్మి—(కొంటెం నవ్వుతూ) అబ్బాయిగారి దగ్గర ఆఖరు.

తల్లి—(నెమ్మదిగా బదమాయిస్తూ) హుష్. కోపగు యో. నాయనగామూ! శివా ఇచ్చిరా.

శివు—(ఒక్క ఆ హంతో ఏడుపు స్వరంతో) అబ్బ పోనీవే అమ్మా, (అంటూ పోతాడు.)

అల్లు—(గదిలోనుంచి ఇవతలకు వచ్చి) ఉప్ఫు ఇది ఎక్కడా కూర్చోనేందుకే జాగా లేదు. ఏయ్ ఆ గదిలో ఓ కుర్చీ అన్నా తగలెయ్యి. [illegible] ప్రయాణం. కాఫీ లేదు పాడూ లేదు. (గొణుక్కుంటాడు)

తల్లి (సిగ్గుతో) అమ్మాయ్, అక్కడ గదిలో కుర్చీ ఇయ్యవా.

సుభ—ఏమిటే ఇంకుంటీ కుర్చీ నయ్యనుంటావా? అక్క, [illegible] అలా గదిలో కాసేపు పడుకుంటే, కాఫీ తాగే దాకా.

అల్లు—నా మొహంలాగే ఉంది. పద్దంటే [illegible] దాకా సంప్రతిలిస్తావ్. (అంటూ గదిలోకి పోతాడు)

సుభ—అమ్మా, కాఫీ యేమన్నా కాచావుటే ఆయన అసలు ఆగలేరు త్వరగా కావాలి. ఆయన అసలే మంచిపడుతున్నారు.

తల్లి—కాస్తున్నానమ్మా, ఇప్పుడే ఇస్తాను. ఈలోపుగా దగ్గిరుండి ఆయనకు కొంత ఉపశమనంగా ఏం కావాలో చూడు.

సుభ—ఊ! లేకపోతే మరీ ఇప్పుడే బయలు దేరుతానంటారు. డికాక్షను వేసేప్పుడు నన్ను పిలువమ్మోయ్. మళ్లీ ఆయనకు బాగుండక పోతే నాపుకున్న నామొగాన ఊస్తారు. (లోపలికి వస్తూ ఉంటుంది).

తల్లి—అల్లాగే నమ్మా, (సుభద్ర వెళ్లాక) లక్ష్మీ! నానమ్మగారి నడిగి గ్లాసెడు కాఫీ పొడుం, పంచదార బరులు తెస్తావమ్మా?

లక్ష్మి—అబ్బ అవిడ మొహం మాడ్చుకొని దెప్పుతుంది. బాబూ! మొన్న అల్లాగే ఉప్పుకే దెప్పి పంపించింది.

తల్లి—పోనీలే అమ్మా, నేనే వస్తానే.

లక్ష్మి—సరేలే అన్నిటికీ బయలుదేరావ్ మహా. వెళ్తోస్తాలే. ఆ గ్లాసులిల్లా యియ్యి.

తల్లి—అల్లా వెళ్ళిరా అమ్మా. మంచి తల్లివి కాదూ.

లక్ష్మి—మంచి తల్లి కాదు నా మొహం (అంటూ వెళ్లబోతుంది).

శివు—(పరుగెత్తుకుంటూ వచ్చి) అమ్మోయ్ అన్నయ్య వదినా బండిలో వస్తున్నారు. నే పరుగెత్తుకొచ్చేశా.

లక్ష్మి—ఈ మాటు బండివాడికి పావలా ఏదీ.

శివు—ఊ, అన్నయ్యే ఇయ్యడా ఏమిటి? (తల్లి కాళ్లు కడుక్కొందుకు నీళ్లు తెస్తుంది)

(పరంధామరావు ప్రవేశించి) అమ్మా చిల్లర లేదు. బండివాడికి ఓ పావలా ఇయ్యమ్మా.

తల్లి—ఇస్తాలే నాయనా. దా అమ్మ రాజ్యం కాళ్లు కడుక్కో. దా

రాజ్యం—నా కాలికి జోళ్లున్నాయి లెండి. కాళ్లు కడుక్కో అక్కరలేదు. ఆయనకు కావాలి నీళ్లియ్యండి.

సుభ (ప్రవేశించి) ఏమరూ! అన్నయ్యా వదినా వచ్చారే. అదేం వేషం వదినా. (అని నవ్వుతుంది) — జోళ్లేమిటి — ఆ రెలకట్టేమిటి పావురంపాటు వేషంలో లాగు.

రాజ్యం—(పళుకు కొంటూ) ఏదో పల్లెటూరి గబ్బాయి వేషంలే.

సుభ—(కోపంతో) ఉహూ. అల్లాగా, చెప్పావు కాదు! పట్టణం సినిమా వేషాలన్నీ మా మొగాన్నే వెలుగుతున్నాయిలే.

పరం—ఎప్పుడొచ్చావే సుబ్బా, బావకూడా తయారయ్యాడా. మొహం మటమట కొంత తగ్గిందా ఏమన్నా?

తల్లి—హుష్. ఆయన వింటారు. ఏమిటా మాటలు.

పరం—ఏమిటమ్మా బావ మరదులు వదిన మరదళ్లు - వేళాకోళాలాడకోరా - ఇప్పుడు సుభద్ర రాజ్యాన్ని పరాచకాలాడలేదూ?

రాజ్యం—(మొగం ముడుపుగా) మీకు పరాచకాలాడున్నాయి కాబోలు. మా లాంటి తెలివితక్కువ వాళ్లకేం తెలుస్తాయి. అబ్బ! ఈ ప్రయాణంనీరసంతో ప్రాణాలు పోతున్నాయి.

పరం—స్టేషనలో కాఫీ తాగావుగా?

రాజ్యం—ఊ, కాఫీకాదు నా మొహం.

తల్లి—కాఫీ అవుతుంది, తాగుదువుగానమ్మా. కొంచెం జోళ్లువిప్పి విశ్రాంతి తీసుకో.

రాజ్యం—అల్లాగే తీసుకొంటా లెండి. జోళ్లూ, వేషంమాటలెత్తి, ఎత్తిపొడవ్వక్కర్లేదు.

తల్లి—ఆమాట కనలేదా అమ్మా, పోనీలే లోపలికి పద.

రాజ్యం—మీరనకపోయినా అనిపిస్తుంటుంది. (లోపలికి పోతుంది)

పరం—(తల్లి చెల్లెళ్లతో) ఓపికసలు నిలువనియ్యదు కదమ్మా. అదికాదు రాజ్యం, (అని బతిమాలుతూ వెంటబోతాడు)

సుభ—ఏం పొగరెక్కిందే అమ్మగార్కి, అన్నయ్యా కూడా సిగ్గులేక మరి కుక్కల్లే అయిపోయాడు అవిడెదర.

తల్లి—ఎందుకమ్మా, ఎవళ్ళ ఎల్లా ఏమీ అనకండి. రాకరాక వచ్చారు. అందరూ ఈ నాల్గు నాళ్లు కులాసాగా కలిసి ఉండండి.

సుభ—అదికాదే అమ్మా, ఈ ఇంటి కోడలు కదా, ఇక్కడ చాకిరి చేస్తూ పడి ఉండాల్సిందిపోయి, ఏదో దేవతలాగ దిగి వచ్చి అందరినీ ఇలా పెత్తనం చలాయిస్తుంటే?

తల్లి—పోనీలే అమ్మాయ్. అది పట్నంలో సుకుమారంగా పెరిగింది. మన పల్లెటూరి పద్ధతులు దానికి అలవాటుండవ్

సుభ—ఉండవ్, ఉండవ్, ఎందుకుండవ్, నువ్వు అలుసిస్తే ఉండవ్—నాల్గు నాళ్లు నాదగ్గరుంటే తెలుస్తుంది. అయినా వీలు ఇవాళ నువ్వు వంటంతా దానిచేత చేయిస్తేనే గాని వీలులేదు.

తల్లి—(నవ్వుతూ) దాని మొహం దానికేం చేతవుతుందే. నే చేస్తాగా, నీకెందుకూ నువ్వు పోయి మీ ఆయనకేంకావాలో చూడు. (లోపలి నుంచి 'సుభద్రా' అని పిలుపు. సుభద్ర 'ఓయ్, అ')

సుభ—జో, అన్నట్టు? కాఫీ అందిందా (గట్టిగా) వస్తున్నా

తల్లి—నే తెస్తానే పదమ్మా, (సుభద్ర వెళ్తుంది)

శివు—(బైటనుంచి వచ్చి) అమ్మా అన్నయ్య వచ్చిన బండిఅబ్బాయి డబ్బియ్యమంటున్నాడు. అన్నయ్యనడగనా?

తల్లి—వద్దులే, అను, వెంకయ్యగారి దగ్గరకెళ్లి...

శివు—సోమయ్య బండే అమ్మ

తల్లి—(తీసుకొన్నట్టుగా) సోమయ్యదా? అయితే నే చెప్తానే పోయి. పోనీ, సాయంత్రం మళ్లీ రమ్మని నువ్వే చెప్పరా సోమయ్యకి.

లక్ష్మి—ఇదిగో అమ్మా పొడీ పంచదారా, ఎన్ని దెప్పులు దెప్పింది. చిన్నన్నయ్యగారి చదువుకి డబ్బిచ్చారుగా.

తల్లి—నీకెందుకే నోరుమూసుకోక (వెళ్తుంది)

శివు—లక్షీ, అన్నయ్య అక్కయ్య కూడా మారిపోయారే, ఎంత రగడ జరుగుతుందో చూస్తున్నావు ఇందాకటి నుంచీ.

లక్ష్మి—ఏం జరిగిందేమిట్రా, వదిన మరీ సినిమాస్టార్ లాగా అల్లా తయారైందేమిటిరా?

శివు—ఆరె, అదే, నెమ్మదిగా పద.

2 రంగము

(అల్లుడు, పరంధాము కూర్చొని [illegible] చేస్తూంటారు. తలుపు నాటున తల్లి వైపు మరోవైపు తలుపు కానుకొని సుభద్ర రాజ్యం, నిల్చి ఉంటారు.)

సుభద్ర—అమ్మా, నా పొలం [illegible] ఈ రెండేళ్లనుంచి పంపించటం లేదు, నీ అల్లుడుగారు అన్నారు?

తల్లి—పంటలు నరదమ్మా [illegible] పంపిస్తాను.

అల్లు—[illegible] విన్నావా? ఏదేదో [illegible] పేరు

పరం—[illegible] నీకు ఏదేదో [illegible] రహస్య, [illegible] మ్మా! అసలు నన్ను [illegible] డబ్బేందుకు [illegible]?

అల్లు—ఏ మానాలు పోయాయి [illegible] పొలం ఇచ్చారు కులుకుతున్నావు బైట పడదా బండారం!

సుభ—ఏం, నాకు నాన్న పొలం ఇయ్యలేదేమో? దాంట్లో ఐవేలుతోటా మింగి [illegible] టానికి ఓ రెండు వందలు పంపితే [illegible] ఏమిటి?

(17 వ పేజీ చూడు

తల్లి—ఇచ్చేసుమాన్యా, కాదనటంలేదు. తప్పా పరంధామా, అల్లా అనకూడదు. (అల్లునితో) అది కాదు నాయనా, పేరుకు పాతిక ఎకరాలన్నమాటే గాని, పది ఎకరాలకన్న సాగుబడికొకాటం లేదు. అందులో కట్టుబడి పదిపుట్లగింజల్లోను ఒక పిచ్యువస్తే 200 దాకా కిస్తీలకూ మరమ్మతులకూ పోతుంది. మిగిలినదాంట్లో తనఖా అప్పు ఏకేశా 100 తీరుస్తూ, 300 అబ్బాయికి క్రిష్ణాపట్నం పంపుతున్నారు. మీ రెండువందలూ మీకు పంపాను.

పరం—ఏం మూడువందలో, నా మొహం. రెండు సూట్లు కొన్నాక గొను కొనడానికన్నా మిగల్లా.

రాజ్యం—(దీర్ఘాలు తీస్తూ) ఇంకా నాకేదో చెక్ లేసు కూడా కొంటానన్నారుగా.

సుభ—మాకేమిటి మిగిలి ఏడిసింది? పెళ్లినాడు పెట్టిన కట్టకాసుల పేరుతప్ప మళ్లీ ముక్కుపుడకకేనా పుట్టింటాగు పెట్టిన పాపాన పోలేదు. ఎల్లా అయినా కోడలిలా గౌరవం దేవి! కూతురు!

రాజ్యం—కూతురుగవు కాబట్టే ఆ మాత్రమన్నా చేసుకున్నారు. పుస్తెకట్టడంతప్ప నాకు పెట్టిందిమాత్రం ఏముందో, అత్తయ్య పెట్టుకొని పెట్టుకొని అరిగిపోయిన ఆ ముసలి రేకుపడ్డాణం ఒకటి నా మొహాన పారేశారు. అది అమ్మితే రెండుగాజులన్నా రాలేదు.

తల్లి—పోనీండమ్మా. మాకు అంతకన్నా శక్తి లేదు. ఏం చెయ్యలేం.

అల్లు—ఏం చెయ్యటమేమిటి, అవపెత్తనాలు కాకపోతే 25 ఎకరాల మాగాణి పరక గింజలైనా రాలకపోవడమేమిటి? మా ఏడెకరాలు స్వాధీనం చేసి మాకు అప్పగించండి. నేనే చూసుకొంటాను.

రాజ్యం—అత్తయ్యా, ఆవిడపేర పొలం జిరాయితీ ఉండా అండీ?

సుభ—అబ్బా, లాయరు కూతురివి! అవి (రిజిస్ట్రీ) లేందే నాకు దక్కనియ్యవు కాబోలు. అమ్మా, మా పొలం మాకు ఇప్పటికిప్పుడు స్వాధీనం చేయించు, మేమే చూసుకొంటాం.

పరం—రిజిస్ట్రీలు అక్కరలేకేం, శుభ్రంగా కావాలి. అమ్మా, ఒక్క సెంటునేల అటూ ఇటూ పోవటానికి వీల్లేదు.

తల్లి—ఎందుకు నాయినా, అదెప్పుడిపుడు తోరు. ఎక్కడి వాళ్ల కుంటుందిలే, తొందరపడకండి.

రాజ్యం—ఏమండి, నాన్నగారితో ఏం మాట్లాడి వచ్చారు? ఇక్కడ అమ్మేసి చెల్లాయిని చూసేటప్పటికి ఇల్లా జావై పోతున్నారు.

అల్లు—ఏం పురమాయించారయ్యా మామగారు? ఇల్లరికపు అల్లుడివి! ఇక్కడ అందరి ఆస్తి అంతా అమ్మేసి డబ్బు మూటకట్టుకొని తన కర్పించమన్నాడా? సెబాస్!

పరం—షటప్. ఇది నా ఆస్తి. నీ కిక్కడేం పెత్తనం లేదు.

అల్లు—షటప్పా? గూబ కదలేస్తా నవుకో. పట్టణంవీళ్లు పంటపట్టాయే. సుభ్రీ, నే పోతున్నాను. ఏడు ఎకరాలూ, కోనీలం రాయించుకొని స్వాధీనం చేసుకొస్తేనే నా ఇంట్లో కాలు పెట్టు. నే పోతున్నా. (అంటూ విసురుగా వెళ్లి పోతాడు.)

తల్లి—అయ్యయ్యో! ఆగండి. ఆగండి. అల్లా వెళ్లకండి. కాయితాలు అవీ అల్లాగే రాయిస్తాను, ఉండండి. అల్లా వెళ్లకూడదు, నా మాట వినండి.—పరంధామా, కాస్త పోయి బతిమాలి పిలుచుకురా, నాయినా!

పరం—పోతే పోనీ. ఎవళ్లకు వదిలేస్తాడు. ఈయన్ను వెళ్లి బతిమాలేందుకు నాకేం పట్టింది?

సుభ—(ఏడుస్తూ) ఔను నీకేం పట్టుంది? ఇంటి కొస్తే అమర్యాదగా వెళ్లగొట్టి పంపకం పట్టుంది కాని....

పరం—ఔను, నా యిల్లు; నా యిష్టం.

సుభ—(కోపంతో) నీ యిల్లేం కాదు. నీ యిల్లుగా ఏనాడు నీకు పట్టింది? అత్తారింట్లో మామకు గులాంవయి పడిఉండి, ఏ సెంటూం పెట్టుకొని నా యిల్లనవచ్చావ్. అసలు యీ యిల్లు నాన్న అమ్మ పేరే కట్టారు తెలుసా? పొలం ఇల్లూ అమ్మపేరిటే ఉన్నాయిగానీ తమరేవేం కావు. తల్లిఆస్తి కూతుర్ని నాకు రావాలి. ఈ ఇంట్లో నీకుగాని, నీ పెళ్లానికిగాని, అధికారం ఏమీ లేదు, తెలుసా!

రాజ్యం—అల్లాగా! ఏమండీ అత్తయ్యా, నిజమా? అయితే ఈ యిల్లు ఆడపడుచులకేగాని కోడళ్లకు కాదన్నమాటా! ఏమండీ, మీ కేదో సొంతయిల్లులాగా యిక్కడికి తీసుకొచ్చారెందుకూ?

తల్లి—ఎవళ్లదేరంటే నేనమ్మా? అంతా, మీదే కదా? నేనేం కట్టుకొని పోను. చిన్నవాడికి కాస్త రెక్కలు వచ్చి చిన్నదానిక్కూడా పెళ్లిచేస్తే ఎవళ్లని వాళ్లు తీసుకోండి.

పరం—ఎవళ్లది వాళ్లంటే, అంతా పప్పుబెల్లాలుగా అఖరు చేశాక పంచుకోమంటావు కాబోలు! నా సగం పన్నెండున్నరా నాకు ఇవాళే పంచి యిచ్చేయి.

తల్లి—దాని ఏడెకరాలూ పోయి, అప్పులు తీర్చి, నువ్వు పన్నెండున్నరా నాదే అంటూ కూర్చుంటే, ఆ పిల్లపెళ్లి ఎల్లా చెయ్యను? వాడి నేం చదివించను నాయనా? ఇక్కడుండి నువ్వే అన్నీ సరిచూసుకోరాదూ?

రాజ్యం—అన్నీ ఎక్కడివక్కడ పాడుపెట్టి సరిజూసుకోమంటం తేలికే.

పరం—ఇంకోర ఆస్తికోసం నా ప్రాక్టీసంతా వదులుకొని, ఇక్కడ ఈ పల్లెటూళ్లో వచ్చి వెధవనయి కూర్చోమంటావేమిటి? నా పన్నెండున్నర ఎకరాలు ఇవాళే అమ్మేసుకుపోతాను. నాకు తక్కిన సంగతులేవీ తెలియవు. ఇదంతా నేను యీనాడేలేను. తక్కిన పన్నెండున్నర ఎకరాలతో వాళ్లను చదివించుకో, మానుకో; పెళ్లిళ్లు చేసుకో, ఏమన్నా చేసుకో.

రాజ్యం—(దీర్ఘంతో) అయినా చెల్లెలు పెళ్లి అప్పగారు పూనుకొని చేయదా ఏమిటి?

సుభ—చేస్తాను. పుట్టింటారు నా కాపురం ఇంత వెలగబెట్టారుకదా అని, దాని పెళ్లి పూనుకొని చెయ్యటం?

రాజ్యం—ఏమో, ఈ యిల్లు నాది. ఇంటి పెత్తనం నాది అన్నావుగా.

సుభ—నాదే, నాది కాక నీదా? ఇంటిపేరు అత్తింటిపేరు వచ్చిందిగాని, అయింటి నా ఋత నీకేమన్నా పట్టిందా?—నోరు మూసుకోక.

రాజ్యం—నువ్వే మూసుకో. ఇక్కడ నీ పెత్తనం ఏమీ లేదు.

తల్లి—ఊరుకోండమ్మా. ఎందుకు వచ్చిందీ ఒక్కరోజులో ఇల్లా అవుతారు, ఎవళ్ల ఆస్తులు వాళ్లకే ఉంటాయిలెండి.

సుభ—(ఏడుస్తూ) ఈ ఇల్లు నాది కాదు. ఏదీ నాది కాదు. నాకిక్కడేం పని, పోతాను. నా పుట్టింటారు లేరనుకుంటాను. (ఏడుస్తుంది)

తల్లి—ఊరుకో అమ్మా. ఏమిటా ఏడుపు? నీ కాగితం నీకు రాసి ఇస్తాలే.

పరం—ఎల్లా ఇస్తావ్? నా భాగంలో గజం నేల పోవడానికి వీల్లేదు.

తల్లి—పోనీలే నాయనా. పిల్లల భాగమే ఇస్తాలే.

రాజ్యం—ఒక్క తగలెయ్యదలుచుకుంటే, ఎలాగన్నా తగలెయ్యొచ్చు. పిల్లల నోటిముందరిది తీసి ఉసురుపసటం ఎందుకు?

సుభ—పిల్లల నోటిముందరది ఉసురేం అక్కర్లేదు. నా కాపురమే ఉసురు కొట్టుకుపోనీ! (ఏడుస్తూ) ఇంకా ఇక్కడ నిలుస్తానా? ఇంటి కోడలు వచ్చాక నే నెందుకిక్కడ? దేవుడోయ్. దేవుడా!

తల్లి—ఛీ! ఏమిటే ఆ ఏడుపు? తప్పు. (సుభద్ర ఏడుస్తూ వెళ్లిపోతుంది) అమ్మాయి. పోకే, రావే. ఇదు రామా!

రాజ్యం—నా మూలాన్న పోయిందన్న ఉసు రెందుకు? నేను క్షణం నిల్వను. మీ ఆస్తేమిటో. పాస్తేమిటో చూసుకొని మామగారికి చెప్పుకోండి. నాకెందుకు? అబ్బాయి శివుడూ, ఇందాకటి బండివాణ్ణి రమ్మనవయ్యా. అన్నట్టు నీకు అభిమానం గాబోలు. నేనే పిల్చుకుంటాలే. లేకపోతే నడిచేపోతాను (వెళ్తుంది).

పరం—ఆగు రాజ్యం. నేనూ వస్తాను. అమ్మా, రేపు కెల్లుండిలో ఆ పదగూడు ఎకరాలు అమ్మేసి నాకు డబ్బు పంపించు (పోతాడు).

(తల్లి కూలబడి కళ్లు తుడుచుకొంటుంది)

లక్ష్మి—ఏమిటే అమ్మా, అంతా ఇల్లా వెళ్లి పోయారు?

శివు—అమ్మా, ఏడవకే అమ్మా. నాకు చదువు అక్కర్లేదు. ఎల్లాగో బతక లేకపోను.

తల్లి—ఏం బుద్ధో, ఎల్లాగో తోచటం లేదు. వాళ్ల అస్తులు వాళ్లకిమ్మని ఇద్దరూ రాద్ధాంతాలు చేసిపోయారు. కాస్త పెద్దలయితే మీరూ అంతే.

శివు—(తల్లి ఒళ్లో చేరి) ఇచ్చేయమ్మా, మన కేం వద్దు. ఎల్లాగో బతుకుతాంగా. నే నెల్లాగో సంపాదిస్తాగా. అమ్మా, నేను అన్నయ్యలాగా అనను. అమ్మా! (బిక్కగా నెక్కులు పెట్టాడు)

లక్ష్మి—(తల్లి ఒళ్లో చేరి) నాకేం ఏడు వకు అమ్మా. వాళ్లకే అన్నీ ఇచ్చెయ్. నాకు పెళ్లివద్దు. నీ తోటే ఉంటాను. చిన్నన్నయ్యా నేనూ నిన్ను పోషిస్తాంగా. మేం అల్లాంటి వాళ్లం కాదమ్మా! (ఏడుస్తుంది)

తల్లి—(తేరుకొని సంతోషంతో ఇద్దర్నీ కౌగిలించుకొని) కాదులెండి, నాయనలారా, అల్లాంటివాళ్లు కాదులెండి. మీరు నా రత్నమాణిక్యాలు. (అంటూ ఇద్దర్నీ ముద్దు పెట్టుకొంటుంది.)

దీపావళి

(11-వ పేజీ తరవాయి)

దించేందుకు అనంతం లేదు. అంతకు కొద్దిరోజుల క్రితమే బొంబాయిలో జరిగిన చిత్రకళా ప్రదర్శనంలో నా చిత్రాలు కొన్ని మంచి ఖరీదులకే అమ్ముడుపోయేయి. అయితేనేం, అనంతం మరి లేదు.

ఇద్దరం నిశ్శబ్దంగా అలా చాలాసేపు కూర్చున్నాము. నాకు మనస్సులో అస్పటంగా ఉన్న కోరికని బైట పెట్టే సాహసం లేకపోయినది. అలా నక్షత్రాలవంక ఒకదానికొకటి కలుపుతూ ఎన్నెన్ని రకాలుగా బొమ్మలు గీయబడతాయి అన్నట్టుగా అయోమయంగా చూస్తూ కూర్చున్నాను.

నేను చెప్పలేని కోరికను జానకే బైటపెట్టింది—అణుమాత్రమూ గాభరా, సంకోచమూ లేకుండా.

'నావల్ల ఎవళ్లో ఒకళ్ళు చిన్నదటనించీ శ్రమపడవలసి జరుగుతూంది. నన్ను అభిమానించే వాళ్ళను బాధపెట్టడానికే నేను పుట్టినట్టున్నాను. ఇన్నాళ్లూ అన్నయ్య నాగురించి బాధపడ్డాడు. నేను హాయిగా సుఖపడాలనే తన కోరిక. నా నించి తన సుఖం పాడుచేసుకొనేవాడు, ఇప్పుడు నాగురించి మీరు బాధపడుతున్నారు. మిమ్మల్ని సుఖపెట్టగలనని నాకేమంత నమ్మకం లేదుగాని, అన్నయ్య కోరిక అది. మీకూ అభ్యంతరం లేదుకదా? మరింక వేరే ఉండడం ఎందుకు? కలిసే ఉందాము. నాకు పెళ్లి అని పెద్ద తంతుఅంతా జరగడం ఇష్టం లేదు. మనం ఇద్దరం కలిసేఉంటాము. ఏమంటారు?'—అంది జానకి.

అంతసేపూ ఆమె మాటలను ఏదో అతిలోక సంగీతంగా వింటున్న నేను, ఆమె ప్రశ్నకు వెంటనే సమాధానం చెప్పలేకపోయేను.

అంతలో నేను వేరే ఉద్దేశంతో ఉన్నాననుకొని జానకి—'మీ రంతగా కావాలంటే నాకేమీ పెద్ద అభ్యంతరం లేదుగాని, పెళ్లి అని పదిమందిలో ఆడంబరంగా ప్రచారం జరగడం ఎందుకని నా ఉద్దేశం. అంతలోనూ నా వయస్సు మనిషికి....

ఇంకా ఆవిడ ఏదో అనబోతూఉంటే నేను వారించి, 'అహా, నాకేం అటువంటి పట్టింపు లేదు. కాకపోయినా మీకు మనస్సు బాగులేకపోతే మరికొంతకాలం ఉండడానికి నాకేం అభ్యంతరం లేదన్నాను.

అవిడ ఒప్పలేదు. ఎంతకాలమయినా ఇలాగే ఉంటుంది. అన్నయ్యని మరి ఈ జన్మలో నే మరిచిపోలేను. మిమ్మల్ని తెలిసి సరిగా రేపటికి ఒక సంవత్సరం అవుతుంది.' అని, తనలో తాను లెక్కపెట్టుకొన్నట్టుగా, 'సరిగ్గా పదేళ్లవుతుంది' - అనుకొని - మళ్లీ మామూలుగా, 'సరే, నిరుడు మిమ్మల్ని మా అన్నయ్య ఆహ్వానించేడు. ఇవాళ నేను పిలుస్తున్నాను—రేపట్నించి మీరు యింట్లో మీ రుండడానికి రావలసిందని' - అంది.

ఆరాత్రి నా జీవితమంతటిలోకీ లెక్కపెట్టుకోవలసినది. ఆ ఉత్సాహంలో ఎంతలేసి పనులయినా చెయ్యగలననిపించింది. మరికొద్ది గంటలలో జానకి నా సహధర్మిణి అవుతుంది. అందువల్లేను అనంతం కూడా బ్రతికి ఉంటేనా? అసలు ఉత్సాహగరిమ నన్ను ఎంత ఎంతవాణ్ణయినా చేసిఉండును. అవేని స్మృతి కారణంగానయినా మా దాంపత్యం చిరకాలం సగిల్లవచ్చును......ఏవో ఆశలు - ఆలోచనలున్నా - ఆరాత్రి మరి నిద్రపోనేలేను.

మర్నాడు (దీపావళి) ఉదయం తెల్లవారేసరికే నా కాలకృత్యాలు నిర్వహించుకోవడం అయిపోయింది. కాని, అంత వేకువనే వస్తే బాగుంటుందా అని కొంతసేపు తటపటాయించేను. మళ్లీ నాలో నేనే నవ్వుకొన్నాను. ఇది కేవలం ఆత్మీయుల దగ్గరకి వెళ్లడమే కదా అనీ, రేపటినుండి ఇలా మరి వెళ్లవలసిన అవసరమే ఉండదనీ సగర్వంగా మాటలు చెప్పుకొని, ఇంకొకటి గంటలకే మరి ఆలస్యానికి సహించలేక సైకిలుమీద బయలుదేరేను.

సగందార్లోనే వాళ్ల ఇంటి పనిమనిషి ఎదురయి "బాబూ, తమ దగ్గరకే అమ్మగారు పంపించినా"రంది. అప్పటికే నా మనస్సు ఏకముఖంగానే పనిచేస్తుంది. మరోకలా ప్రవర్తించడానికి నా వకాశం అంటూ ఉంటేకదూ. నాలాగే ఎదురుచూడడం చికాకు వేసి, వేగం రమ్మని జానకి కబురు పంపించి ఉంటుందనుకొన్నాను. అసలుచెప్పవలసిన కబురేదో నేను సైకిలుదిగేవరకు పనిమనిషి చెప్పలేదు. కొంచెం రహస్యం చెప్పినట్టుగా 'బాబూ, నిన్న రాత్రి వేళ్ళల్లో ఆ బాబుగా రొచ్చేరు' అంది.

ఆ చెప్పిన తీరణిని బట్టి నాకు పర్యవసానం తెలిసిపోయినా ఉండలేక అడిగేను—'ఎవరు? ఎప్పుడు? దేశాలంట పారిపోయిన ఆవిడభర్తా? - ఆవిడ నీతో చెప్పేరా? నిన్నరాత్రి వచ్చేరా?' అవి.

అన్ని ప్రశ్నలకీ అవుననే అంది పనిమనిషి.

చిట్టచివరికి ఇంకా ఆశ పూర్తిగా పోక—'అంతేనా? మరేమయినా చెప్పేరా?' అన్నాను.

'మరేటీ నేదు బాబూ, అంతే, తమరికి తోచెప్పేసి రమ్మన్నా'రంది.

నేను 'సరే నువ్వు వెళ్ళు' అని అప్రక్కనే ఉన్న వీథిఅరుగుమీద కూలబడ్డాను.

తరువాత రెండుమూడు రోజులవరకూ ఎలా ఉన్నానో, ఏం చేసేనో ఏమీ స్మరణలేదు. తరవాత ఒకనాడు బాగా చీకటిపడ్డాక నిరాశగానే అలా వెళ్లేను. తలుపులు వేసి ఉన్నాయి. తాళంకూడా స్ఫుటంగానే కనిపించింది. వీథిలోని ఎలక్ట్రికు దీపం వెలుగులో.

అక్కడితో సరిపోయేమాటయితే ఆ ఆశాభంగానికి స్థైర్యంగానే ఓర్చుకొని ఉందును. నాకు దీపావళి అంటే 'ఏమి మాట వినవలసి వస్తుందో, ఏమి ఉత్తరం వస్తుందో!' అని ఇంత భయం లేకపోవును.

సరిగ్గా మళ్ళీ దీపావళినాడు నాకు వచ్చిన ఉత్తరం - అది నాకు ఇంతిభయానికి కారణం. అది జానకే వ్రాసిందని వేరే చెప్పాలా? అది ఇంకొకరికి చూపకూడదని ఆమె ఆజ్ఞ. ఆ ఆజ్ఞ జవదాటను.

వెంటనే ఉత్తరం అందిన తక్షణం బయలుదేరేను, వ్యవధి లేదని తెలుస్తూనే.

నాకు ఉత్తరం రాసిన కొద్ది క్షణాలకే, అంటే అంతకు రెండురోజులముందే ఆమె చెయ్యదలచిన పని ఏమో చేసేసింది.

నేను వెళ్లిననాటికి అక్కడే తలుపు తాళం వేసి సీలు వేసి ఉంది.

ఆమెభర్త స్వభావం తెలిసిన ఇరుగుపొరుగులవారు ఆత్మహత్యకంటే హత్యే అయి ఉండడానికి ఎక్కువ అవకాశం ఉందన్నారు. అతగాణ్ణి పోలీసులు అరెస్టుచేసేరట. తక్కిన నిదర్శనాలుకూడా బాగానే దొరికాయట!

నాదగ్గర ఉన్న ఉత్తరంతో అతణ్ణి నేను సంరక్షించగలిగి ఉందునేమో! కాని, ఆ మనిషిని రక్షించడమా? అయినా ఆ ఉత్తరంలోని విషయాలు ఇతరులకి చూపించేందుకు నాకు అనుమతి లేదుకదా!

తరువాత కేసు ఏమయిందో నిజంగా నేనేను తెలుసుకోలేదు.

కాని, ఇప్పటికీ (ఎప్పటికీ ఇంతే కాబోలు) దీపావళి అంటే నాకు కలిగే చింతనా, వేదనా అలాగే అంత బలంగానే ఉన్నాయి.

ప్రేమ, దాని కమామిషు

శ్రీ జి. కృష్ణ

శ్రీ మన్య హైదరాబాదు కవితాసంఘం (పొయెట్రీసొసైటీ) వారు నవాబ్ సర్ మీర్జా జంగ్ ఇంట్లో సమావేశ మయ్యారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఇంగ్లీషు ప్రొఫెసరుగా బహుకాలం పనిచేసిన ప్రొఫెసర్ [illegible] రఘుభద్రుడు "సాహిత్యంలో ప్రేమ" ను గూర్చి గంటకు పైగా మాట్లాడారు. సమావేశానికి మేజర్ జనరల్ చౌదరి, శ్రీమతి చౌదరి, శ్రీ ఎ. వి. శాస్త్రి, శ్రీమతి శాస్త్రి, శ్రీ విద్యాసాగర్, శ్రీమతి విద్యాసాగర్, మేజర్ జనరల్ ఎల్‌డ్రూస్ మొదలయిన అనేకులు అధికారులు ప్రముఖులు - ముఖ్యంగా సగంమంది స్త్రీలే — వచ్చారు.

అధ్యక్షుడు ప్రొఫెసర్ గారు ముందుగా మాట్లాడుతూ, కొంతకాలం క్రిందట కవితాసంఘం వారు షేక్స్పియర్ రచించిన మర్చంట్ ఆఫ్ వెనిస్ (వెనిస్ వర్తకుడు) అనే నాటకాన్ని ప్రదర్శించారు. అప్పట్లో సికింద్రాబాదు మిలిటరీలో ఒక [illegible]యిన యువకుడుండేవాడు. యువకుడు బెసానియో పాత్రను ధరించి అందరూ మెప్పించాడు. తీరా ఆ సైనికాధికారి నేడు మిలిటరీ గవర్నరైనాడు అని ప్రొఫెసర్ గారు హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. కంకణాలు గలవైన కరతాళ్లలో, కరతాళధ్వనులకు కంకణ క్వాణం తోడు గాకపోవటం రసికుల కొరతగా కల్పించింది. అయినా నాగరికులైన స్త్రీలు నవ్వటంలోనే ఒక ప్రత్యేకత ఉంది. వారి ఉనికి ప్రస్ఫుటమునకానికి ఆ నవ్వు చాలు. నవ్వు పురుషులనవ్వులండా [illegible] లాగా యుల్పడక తప్పదు.

శ్రీ వీరభద్రుడు 65 ఏళ్ల వసిమకుడు. మాట్లాడిన ప్రేమను గురించి. అను భవా తిమిశితమైన సాహిత్యజ్ఞానం సభికుల్ని ఆనందపరవశుల్ని చేయకమానదు.

ప్రేమ అంటే ఇంగ్లీషులో లవ్. అది "లుభ్" నే సంస్కృతశబ్దంనుంచి ఉత్పన్నమైనది. దానిలోంచి లుబ్ధత్వంకూడా వచ్చింది. తప్పదు. ప్రేమలు బుద్ధత్వాన్ని కల్గజేస్తుంది! అసలు ఇది వరకు 'లవ్' అనే పదాన్ని ఇంగ్లీషువారు దయ అనే అర్థం వచ్చేటట్లు వాడేవాళ్లు. తీరా లవ్ అనేది చాలా ఉత్కృష్టతను సంపాదించింది. దేవుడి ప్రేమ అని ప్రారంభమైంది. దేవుడి మాట ఎట్లా ఉన్నా ప్రేమను ప్రచారం చేసి పెట్టింది కవులు. [illegible] ఎరుగక బ్రతికేకన్న, [illegible] విఫలమయ్యింది విలపింపమేలుగా అని [illegible] అభిప్రాయపడ్డాడు. షేక్స్పియర్ అనేక ప్రేమకుల్ని సృష్టించాడు — వాళ్లకి [illegible], [illegible], వియోగాలు, సంయోగాలు — అనేకం కల్పించాడు. అయినా ఒకొక్కచోట లవర్స్ (ప్రేమికులు) అనే దాన్ని స్నేహితులు అనే అర్థంలోకూడా ఉపయోగించాడు. ఆంటోనియో, బెసానియో లవర్స్ అని షేక్స్పియర్ వ్రాశాడు.

కాని ప్రేమ అనేకరకాల, స్త్రీపురుషుల కుండే [illegible]మే తప్పకుండ. పైగా ప్రేమ అనేది ఒక చర్చనీయాంశం కాదు - కాదనడు కూడాను! అదొక అనుభవం. కవుల్లో చాలా మంది ప్రేమోపాసకులే కొందరు కావ్యాల్లోంచి ప్రేమరసాన్ని [illegible], వాట్లో మరే రసమూ మిగలకు ప్రేమ అత్యధికమైపోయేటట్లే గాక, ఆధ్యాత్మిక సాధనకూడా ఉపకరణమని మన కవుల [illegible].

షేక్స్పియర్ వ్రాసిన కామెడీల్లో (హాస్య నాటికల్లో) ప్రేమైకజీవితానందాన్ని చిత్రించాడు. [illegible] ట్రాజెడీల్లో (విషాంత నాటకల్లో) ప్రేమజీవితంలో సంభవించే [illegible] ఖాల్ని చూపాడు. ప్రేమను కవి, విద్యావైన [illegible] వారికి. వివి, [illegible] చూపాడు. [illegible] ఏళ్లు దాటితే [illegible]. [illegible] ఇద్దరి ప్రేమ వారి జీవితాల్లో ప్రథమానుభవం కాదు. ప్రేమకోసం ఇద్దరూ వివులే. అయితే మటుకేం! ప్రణయ ప్రారంభంలో ఉండే ఉద్రేకం మాత్రం వారిని వదల లేదు. షెల్లీ, కీట్స్, బైరన్ — అంతా ప్రేమ తత్వంలో [illegible] ప్రణాలే — ఎన్ని పాపాలైనా ప్రేమ కడిగేస్తుందని షెల్లీ భావించాడు. విక్టర్ హ్యూగో, సరోజినీ దేవి, [illegible], స్పెన్సర్, జయదేవుడు, అంతా నైతిక ఆధ్యాత్మిక సాధనలకు ప్రేమమాత్రమే ప్రాతిపదిక కాగలదని విశ్వసించారు.

ప్రేమ ఎన్నాళ్లనాటిదని కొందరడుగుతారు. ప్రేమకు వయస్సు ఉందా? ప్రేమించటానికి వయస్సు అడ్డమా? అలాంటి దేమీ లేదు. భారతదేశం పుట్టిననాడు ప్రేమకూడా పుట్టింది. ప్రేమ [illegible]నోన్ముఖంగా పెరుగుతోంది. రోజు రోజుకు ప్రేమరంగాలు ఎక్కువగా నిర్మిత మౌతున్నాయి. కాలేజీలు, క్లబ్బులు, సినిమాలు, సభలు, సమావేశాలు, - ఒకటేమిటి - బోలెడు. పూర్వం లతానికుంజాలు, ఉద్యానవనాలు మాత్రం ప్రేమరంగాలు. ఇప్పటి రంగాలపట్టికలో వీటినికూడా ఉంచవచ్చు.

అయితే ఒకమాట. ప్రేమ చాలా గొప్పది. అందులోకూడా ప్రేమింపబడటంకంటే ప్రేమించటమే మరీ గొప్ప. ప్రేమతో పరిచయంలేని వారికి జీవం లేదనే చెప్పాల్యాలి. కొందరికీ వాదన నచ్చదు. దీనిపైన అటూ ఇటూ కూడా బోలెడు మాట్లాడొచ్చు. ప్రేమ అనేది పొరపాటుకు పర్యాయపదం అని కొందరంటారు. ప్రేమించటం, పెళ్లిచేసికోటం, పశ్చాత్తాపపడటం అనేవి సహజక్రమానుగతులని "మచ్ [illegible] నథింగ్" అనే నాటికలో షేక్స్పియర్ వ్రాశాడు. ఒక ఫ్రెంచికవి ప్రేమ చాలా కొంటెదని, ప్రేమిస్తూ యుగని నిలుపుకోటం అసాధ్యమని వ్రాశాడు. డా. జాన్సన్ ప్రేమించి పెళ్లిచేసికునేవాడు వట్టి మూర్ఖుడు అన్నాడు. కాని ఏంచేశాడు తీరా! తన 21 వ ఏట 48 ఏళ్లపిల్లను ప్రేమించి, పెండ్లి చేసికొని, ఆవిడ చనిపోయాక ఆవిడనే ధ్యానిస్తూ తిరిగి పెళ్లికూడా చేసుకోకుండా ఉండిపోయాడు. కవి, పిచ్చివాడు, ప్రేమికుడు ఏకోదరులని షేక్స్పియర్ హాస్యం పట్టించాడు. కవి, ఏవో ఊహలు, కలలు కని, వాటిల్లోనే జీవిస్తాడు. అతగాడికి ప్రతివస్తువులోను ఒక అసాధారణత్వం, ప్రతిసంఘటనలో ఒక అతిశయోక్తి గోచరిస్తాయి. పిచ్చాడికి దయ్యాలు దేవతలు కనపడ్తాయి. ప్రేమికుడికి ఒక కురూపి రతీదేవిలాగా గోచరిస్తుంది. మెరిడిత్ అనే రచయిత, [illegible] దాన్ని ప్రేమించటం విషపు కథ అన్నాడు. స్త్రీని పొందటమే ఒక కఠినపరీక్ష సుమా అని హెచ్చరించాడు. [illegible] తెలుసుకవి కొంకూట జ్వాలనైనా భరింగవచ్చుగాని, అతివలతో మాటాడ [illegible] అని, పులులమీసాలైనా మెలిపెట్ట వచ్చుగాని, వారికుక్షిల [illegible] అని వ్రాసుకున్నాడు.

[illegible] ప్రేమలోనూ, యుద్ధాల్లోను, స్నేహితులు, విరోధులు అనే పట్టింపులుండవుట. [illegible] నియమాలుండవు. [illegible] ముఖ్యం. ప్రేమికునికి న్యాయశాస్త్రం అంటూ లేదని [illegible] సెల్లవిచ్చాడు. ఇద్దరు స్నేహితులు ఒక స్త్రీని ప్రేమించారట. ఇద్దరూ ఆవిడ్ని కలిసి, ఆవిడ నాకు కావాలంటే, నాకు కావాలని వాదనలో పడ్డారు. ఒకడు ఆవిడను నేను ఆరాధిస్తున్నాను సుమా అని [illegible] ప్రకటించాడు. [illegible] — అయితే ఆవిడ ఎక్కడున్నా నువ్వు ఆరాధించటానికి అభ్యంతరం ఉండదు. నేను మాత్రం ఆవిడను మానవుల [illegible] ప్రేమిస్తున్నాను. కాబట్టి ఆవిడ నాదగ్గరే ఉంటుంది — అని వాదన [illegible]. ప్రపంచయుద్ధాలన్నింటికీ [illegible] కారణం అని కొందరు మేధావుల అభిప్రాయం. ఈ ప్రేమకు ఎవ్వరూ [illegible] పెట్టలేరు. ప్రేమోన్మాదాన్ని [illegible] తేరు.

గిబ్బన్ ఒకామెన్ని ప్రేమించాడు. కాని ఆవిడను పెండ్లిచేసుకోరాదని చెప్పి, మరొక స్త్రీని తెచ్చి గిబ్బన్‌కు అంటగట్టాడు అతని తండ్రి. గిబ్బన్ స్వీయచరిత్రలో వ్రాసు కున్నాడు - ప్రేమికుడిలా నిట్టూర్పు విడిచి, పుత్రునిలాగా విధేయుణ్ణయినాను, అని. షేక్స్పియర్ ఒకచోట ప్రేమపలుకుల్ని వినవద్దు - ప్రేమ సమాగమాల్ని [illegible] అని ఒక పాత్ర చేత అనిపించి, మరొకచో తరాత దానికి సమాధానంగా, "వాటినుంచి తప్పించుకోట మెట్లాగ?" అనిపించాడు. బాగున్నారు, ప్రేమ జీవితపరిపక్వతి అన్నాడు.

అతి సర్వత్ర వర్జయేత్ అంటారు పెద్దలు. కాని ప్రేమలో ఆ నియమం పనికిరాదు. అతి ఏమిటి ప్రేమించిన కొద్దీ, ప్రేమ పెరిగి పోతుంది! విద్యార్థిదృష్టి పుస్తకాలనుంచి పోతున్నట్లు, ప్రేమ ప్రేమవంకకు పోతోందని గోమియో, జూలియట్ను చూసి అనుకున్నాడు. ఇక షెల్లీది కేవలం ప్రణయతత్వం. కాలువలు నదుల్లోను, నదులు సాగరాల్లోనూ, వాయువు విశ్వంతోనూ కలుస్తాయి - ఏదీ ఏకాంతంగా ఉండదు. కాబట్టి మనమూ ఏకాంత జీవితాల్ని గడపవద్దు. చంద్రకిరణాలు సముద్రతరంగాల్ని, సూర్యరశ్మి [illegible], మేఘాలు ఆకాశాన్ని ముద్దుపెట్టుకుంటున్నాయి. కాబట్టి మనం మాత్రం ఊరికే ఉండటం అసహజం అని షెల్లీ ప్రేమసందేశం. మనం పసిపిల్లల్ని తప్ప, ఇతరుల్ని బహిరంగంగా ముద్దుపెట్టుకోము! అసలు, పశువు పక్షులు మాతులు ముక్కులు రాచుకుని ప్రేమ ప్రకటన చేసుకుంటాయి. దానినుంచే ముద్దు పుట్టుకొచ్చింది. ముద్దు ప్రేమకేళిలో ముఖ్యమైన భాగం. [illegible]ను, ముద్దును విభజించి పరిశీలింప రావచ్చి ఒక ప్రేమికుడు శాసించేశాడు. దాని రుచి ఇచ్చేవారికీ, పుచ్చుకునేవారికీ తెలియాలి.

ఈ ప్రేమ, హృదయంలో చాలా నాటకం జరుపుతుంది. సరోజినీదేవి ఇట్లా వ్రాసింది: "నా ప్రేమా, (ప్రేమికుడా) — నువ్వు సంశోషిస్తుంటే, నాకు తెలియకుండగానే నా హృదయం ఆనంద డోలికల్లో ఊగుతుంది. ఓ ప్రేమా, నువ్వు విచారిస్తుంటే, నాకు తెలియకుండానే నా హృదయం విషణ్ణమవుతుంది.

కొందరు ప్రేమికులకు, ప్రేమికుడు లేని ప్రతిక్షణం [illegible] గంటలాగా ఉంటం మాట అట్లా ఉంచి రాత్రింబవళ్లు తమ ప్రేమకుని ముఖం చూస్తూనే ఉండటానికి కళ్లకి అతడి ముఖానికి మధ్య కనురెప్పలు అడ్డొస్తున్నాయట! ప్రేమికుడు ఏ పూరైనా వస్తే, ప్రేమిక అపూరువచ్చే చూస్తూ ఉంటుంది. పైగా ప్రేమికుడు పరిసరాల్లోనే సంచరించటం మరీ బాగు. ఉంటే దగ్గరైనా ఉండాలి. పోతే దూరమైనా పోవాలి. పైగా కూర్చున్నకొద్దీ ఏవేవో తెగ మాట్లాడటం. ఆ మాటలకు కొక అంతూ పొంతూ ఉండదు.

సీతారాములు పంచవటిలో గడిపిన రోజుల్ని స్మరించి పట్టాభిషేకానంతరం మాట్లాడుకుంటున్నట్లు భవభూతి వ్రాస్తాడు - ఏమని - రాత్రులైనా అంతమయ్యేవికాని, మనమాటలు మాత్రం అంతమయ్యేవి కావు అని రాముడు సీతతో అన్నాడట! అవును. ప్రేమ ముఖం మొత్తించదు. ప్రేమించినకొద్దీ, ప్రేమ ఇంకా గంభీర మవుతుంది — అని తమిళకవి కురళ్ వ్రాశాడు. పైగా ప్రేమికులు మాట్లాడేవన్నీ పిచ్చిమాటలు. వనక జన్మలోనూ, రాబోయే జన్మలోకూడా ప్రేమికులుగానే ఉండి ఉండాలని వాళ్ల కోర్కె. శ్రీ నండూరి సుబ్బారావు "ఎంకజన్మ యింతోన ఏరమానం సై" అనే [illegible]న్ని ప్రస్ఫుటం చేస్తుంది. పైగా తాను [illegible]చింది రంభ. అదే నండూరివారి "ఎంకి వంటి పిల్ల లేదోయి లేదోయి." కాని ఒక ఫ్రెంచి [illegible] వ్రాస్తాడు కదా - ఆవిడ బాగానే ఉంటుంది కాని, కొద్ది [illegible]గా ఉంది! అని. ఎక్కుపల్చగా ఉన్నది ప్రేమకు అనుకూలంగా ఉండేటట్లుంది. శృంగార నాయిక లందరి నడుములూ సన్నవే! [illegible]

ప్రియురాలి లక్షణాలకి అనేకళ్లు పోలికలున్నాయి. కాని ప్రియురాలికి మాత్రమే పోలిక లేదు! కన్నులు కల్వపూలుకావచ్చు - ముఖం చంద్రబింబం కావచ్చు. కాని అన్నింటినీ కలిపి ఒక పోలిక నివ్వటానికి ప్రేమికుడు ఒప్పుకోడు. [illegible] ఆవిడే సాటి! ఆవిడా, పైగా, ఎవ్వరూ — ప్రియుడు తప్ప — వర్ణించలేరు! బ్రహ్మ కాదు — వాడి అబ్బకైనా వర్ణింప తరం కాదు.

మేఘసందేశంలో నాయిక ప్రియుణ్ణి వదలిపెట్టిన పన్నెండు నెలలను లెక్కించటానికి నెలకో పువ్వు చొప్పున గడపపై పెట్టసాగింది. నాలుగు నెలలయిందనుకోండి — ఇక — ఇంకా ఎనిమిది నెలలేగా అని లెక్కలపంచుకోవచ్చు, కాని ఎనిమిది నెలలే! చూడని [illegible] ఏమగా తోచే ప్రాణికి ఎనిమిదినెలలా? స్త్రీలకు లెక్కలు పనికిరావు. వాళ్లు లెక్కల్ని నమ్మరు.

ఏమైనప్పటికి కవులంతా ప్రేమను కళ్యాణం [illegible] లాక్కెళ్లారు. ప్రేమ నిలవాలంటే, దాన్ని పెళ్లి క్రిందకు మార్చాలి. మనకవులకు ప్రేమ అనేది ధర్మానికి, భక్తికీకూడా ఉపకరణం అయింది. జయదేవగీతులన్నీ భక్తి. శృంగార సంయుతానే. శృంగారంద్వారా భక్తి నల్పవర్చుకోవటం, భజించటం. విక్టర్ హ్యూగో ఇల్లా వ్రాశాడు — ప్రేమాలయ ప్రాంగణంలో ఒక దేవత నిలబడి, ముక్కుమీద వేలు వేసుకుని, అతిథుల్ని నిశ్శబ్దత వహించమని [illegible], ఆ గది ఒక దేవాలయం, ప్రేమ ఒక్కటే ఆనందం, మిగిలినది విలాసం — అని చెపుతుంది అని. మరొకడు, "నా దేవిని తల్చుకోటమే దేవతను తల్చుట" అన్నాడు.

ఏకో రసః కరుణ ఏవ

ఏకో రసః శృంగార ఏవ

ఆచార్య వీరభద్రుడు చేసిన ఉపన్యాససార మిది. ఉపన్యాస వస్తువు అందరికీ [illegible]న్నట్లుంది. గంటసేపు నిశ్శబ్దంగా — మధ్య మధ్య నవ్వులు మినహా — విన్నారు. కాని వీరభద్రుడు గారు ఇంకా బోలెడు విషయం ఉందని, కాల పరిమితికి బద్ధులై కొద్దితోనే ముగించాల్సి వచ్చిందని చెప్పారు. అంతే — ప్రేమ విషయం కదా — దానికో అంతు ఏమిటి!

భారతి రజతోత్సవము

(8 వ పేజీ తరువాయి)

రాష్ట్రబుద్ధినీ ఎవరు లోకహితము చేసనూ, సౌందర్యము చేసనూ దైనందినమూ, పదను పెడుతూవుంటారో, బృహస్పతుల కడ నుండీ అంధసప్తులవరకూ ఉన్న రచయితలు ఎవరి సహాయ సంపత్తిచే పేరు ప్రతిష్ఠలకు వస్తారో, ఎవరు శబ్దంవలన కలిగే పీడావమానాలను కూలివాండ్రవలె మోస్తారో అట్టి పత్రికాసంపాదకులూ—లోకుల తిట్లనూ దీవనలనూ సమానంగా చూచుకుంటూ నిత్యోకాదసులకు పాలుపడినా తమరచనానందము వలననే నిర్విచారంగా బ్రతుకుతూ లోకసేవకోసం శిల్పంకోసం కలము పట్టిన రచయితలూ: అవరుద్ధములయిన వీరి హృదయాంతరాళాలలోని నాలుగు ముక్కలు చెప్పగలిగితే, అవి తమకు సానుభూతి కలిగించ గలిగితే, నేను ధన్యుడను.

సాహిత్య పత్రికలు

అముద్రిత గ్రంథ చింతామణితో ఆంధ్ర సాహిత్యపత్రిక లారంభమైన వని అనుకుంటాను. ఆ సంచికలు తిరగవేస్తే అముద్రిత గ్రంథాలతోపాటు ఆనాటి సాహిత్యమహారథుల ప్రబంధ రచనలూ సాహిత్య చర్చలూ కనబడతవి. ఆ మహారథులు మండపాక పార్వతీశ్వరశాస్త్రిగారు, మచ్చ వెంకట కవిగారు, వేదం వెంకటరాయశాస్త్రిగారు, శతఘంటం వంకటరంగశాస్త్రిగారు, నాగపూడి కుప్పుస్వామయ్యగారు, దుర్భా సుబ్రహ్మణ్యశర్మగారు - దేముడు మేల్ చేస్తే-కొక్కొండ వెంకటరత్నం పంతులుగారు, వావిలికొలను సుబ్బారావు పంతులుగారు మొదలయినవారు నాటి సాహిత్య విమర్శన యావత్తూ పదాలచుట్టూ రసనా టంకార పూర్వకంగా వ్యాకరణంచే శరసంధానంచేసి బహుదూరంనుంచి ఒకరిమీద మరొకరు ధూళిక్రీడ చేసికోవడముగా ఇప్పటివారికి కనిపిస్తుంది. అయితే ఈ పత్రికలలో కనబడే శబ్ద విచారం వాని పాండిత్యం అపారం అని అనడానికి సోఫ రకం. నేటికాలంవారు శబ్దసాధుత్వాన్ని బహిష్కరించి అర్థావిష్కరణానికి ఎట్లా భల్లూకపుపట్టు పట్టుతున్నారో నాటికాలంవారు అర్థాన్ని అభాండ్రాయిగాడుంచి శబ్దంకోసమే పెనగులాడుతూవుండేవారు. అప్పుడు ప్రబంధ నాయికానాయకులు ఓయలపాటలవలన పుప్పుసంలో (Lung) కలిగే ఊర్పునిట్టూర్పులలో మాత్రమే వైచిత్రి కనబడుతుంది.

వాడుక భాషలో అందె వేసిన శ్రీ గురుజాడ అప్పారావుగారి కన్యాశుల్కంలోని సీసపద్యం ఒకటి సదరు అముద్రిత గ్రంథ చింతామణిలో చూచి నేనాశ్చర్యపోయి 1913 లోనో 14 లోనో ప్రెసిడెన్సీ కాలేజిలో జరిగిన ఒక సభలో దానిని గురించి నేను అప్పారావుగారి నడిగాను. ‘మొదట ప్రబంధ భాషలోనే కన్యాశుల్కం వ్రాసి అది రుచించక పోవటంచేత గ్రామ్యంలో తిరుగ వ్రాశా’నని వారప్పుడు చెప్పారు. శ్రీ రెంటాల వెంకట సుబ్బారావుగారు కన్యాశుల్కానికి పోటీగా వరశుల్కం వ్రాశారుగాని దానికి పాఠకసుల్కం దొరకలేదు. అప్పుడే శ్రీ సోమంచి భీమశంకరం గారు రఘువంశం కొన్ని సర్గలు (వాడుక భాషలో)పద్యాలలో వ్రాశారు. అవేమయినవో తెలియదు.

ఆ అముద్రితగ్రంథ చింతామణిలో శ్రీ శతఘంటం వంకటరంగశాస్త్రిగారు తాము పాటూరు వెళ్ళడంగా తిక్కనగారి వంశవృక్షమును ప్రదక్షిణించడమూ, తిక్కనగారి గంటమును చూడడమూ ఈ మొదలుగా వ్రాసిన విషయాలు చదువుతూ వుంటే మనం సజీవులయినతిక్కనగారిని సాక్షాత్కరించుకొంటాము.

తరువాత వచ్చిన సాహిత్య పత్రికలకు అముద్రితగ్రంథచింతామణియే ఒరవడియై ఉంటుంది. కల్పలత మొదలయిన పత్రి



కలలో ప్రాచీన ప్రబంధములూ నవీన ప్రబంధములూ కొందరు పండితుల ద్వంద్వ యుద్ధాలూ సంకుల సమరాలూ మాత్రమే ప్రధానంగా కంటబడతవి. శ్రీ వీరేశలింగం పంతులవారి వివేకవర్ధనిలో మాత్రం మాత్ర సాహిత్యపురుషుని సహస్ర ముఖాలు స్పష్టాస్పష్టంగా గోచరిస్తవి. ఈ రీతిని క్రమవికాసం పొందుతూ వచ్చిన సాహిత్యపత్రికలన్నీ ఆయా సంపాదకుల ఏకైకాభి ప్రాయమునే ప్రచారం చేస్తూ రావడంవలననో, ఆంధ్రమహాజనులకు ఆ సాహిత్యంలో రసగ్రహణశక్తి లేకపోవడంవలననో, మరి రచయితల లోపంవల్లనో మెలమెల్లగా అస్తమిస్తూ వచ్చినవి.

వార్తా-సాహిత్య పత్రికలు

నేను కొంచెం కళ్లు తెరిచేసరికి సాహిత్య పత్రికలయినా వార్తా పత్రికలయినా బందరులో కృష్ణ ఒకటి. ఈ చెన్నపట్నంలో శశిలేఖ ఒకటి, శశిలేఖ దినపత్రిక. శ్రీ గట్టుపల్లి శేషాచార్యులుగారు కాబోలు దీనిని ప్రచురించేవారు. ఈ రెండు పత్రికలున్నూ రాజకీయాలు ప్రధానంగా సామయికకవుల పద్యాలనూ పండితుల విమర్శనములనూ ప్రకటిస్తూ ఉండేవి. కొలది రోజులలోనే శశిలేఖ లేఖ లేకుండా పోయింది.

కాంగ్రెస్—వాణి గాలివలె మూల మూలలకు పాకుతున్న రోజులవి. జన సామాన్యంలో కాకున్నా నాయకులలో చైతన్యాగ్ని లేవుమని మండజొచ్చిన రోజు లవి. సాహిత్యంలోనికి కూడా రాజకీయాలు అమ్ములవలె దూసుకొని వచ్చిన రోజు లవి. అప్పుడు దేశాభిమానం మాత్ర కట్టుగా పద్యాలలో మింగడానికి కనువు పడ్డది—.

సీ. పాయిజామా మాని పంచెను కట్టువాం
డుండునా దొరలలో నొక్కడయిన,
ఈ మొదలగు పద్యా లానాటివే.

సంస్కృత పత్రికలు

ఈ సమయంలోనే మహామహోపాధ్యాయ అప్పాశర్మ విద్యావాచస్పతులు చంద్రిక అనే మాసపత్రికనూ, సూనృతవాదిని అనే రాజకీయ వార పత్రికనూ ప్రకటిస్తూ ఉండేవారు. చంద్రికకు అప్పటికి సుమారు ఇరవై యేండ్లు ఉండవచ్చును ఈ చంద్రిక ఫిజిక్సును సూత్రాలలో వ్రాయ మొదలుపెట్టింది. సూనృతవాదని శిశువు. ఈ శిశువు రాజకీయాలలో తిలక్ కన్న ఏ కాకు లెక్కువ చదువుకొన్నది. ఆ పత్రికలోనుంచి ప్రతివారమూ శ్లోక రూపంతో కొన్ని తుపాకిగుండ్లు మోగుతూ ఉండేవి. ఈ రెండు పత్రికలూ తమకు చాలా బలాధానం చేసిన వవి శ్రీ నాగేశ్వర రావు పంతులుగారు చెప్పారు. ఇంకా కొన్ని సంస్కృత సాహిత్య మాసపత్రికలు ఈయేడు కాంగ్రెస్ జరిగిన జయపురం మొదలగు ప్రదేశాలనుంచీ, కాశీనుంచీ, నవద్వీపంనుంచీ, కలకత్తానుంచీ, కొన్ని సంస్కృత వారపత్రికలు మంజు భాషిణి మొదలయినవి కంచినుంచీ, పట్టాంబినుంచీ వస్తూ ఉండేవి. ఇప్పుడొక్కసారి యీ సంస్కృత పత్రికలకేసి సింహావలోకనం చేస్తే కృశించిపోతున్న యీ సంస్కృతానికి ఇంత సింహశౌర్యం ఎక్కడ ఉన్నదా అని తోచక మానదు. అట్టి సంస్కృతాన్ని రాష్ట్రభాషగా తీసుకోక హిందూస్తానీనో, హిందీనో తీసుకోడం ఏమి రాజకీయ పరిజ్ఞానమో, ఏమి భాషావిజ్ఞానమో తెలియదు.

ఆంధ్రపత్రిక

ఆంధ్రపత్రిక బొంబాయినుండి చెన్నపట్నానికి మారి దినపత్రికగా వికసించింది. చర్చిలో ప్రతి ఆదివారమూ జరిగే సాముదాయికోపాసనవలె ఈఆంధ్రపత్రికలో ప్రతి ఆదివారమూ సాహిత్యోపాసన జరుగుతూ ఉండేది. ఇలు ఇరకటం అలి మరకటం అన్నట్లు ఇది బాగానే ఇరకటంగా ఉండేది. ఆకాలంలోకూడా వార్తాపత్రిక అన్నా, సాహిత్య పత్రిక అన్నా ఒకటే. ఆంధ్రులకప్పుడు ముఖ్యంగా ఆంధ్రపత్రికా కృష్ణాపత్రికా ఈ రెండూ రెండు కళ్లు. మరచాను,— సావిత్రి హిందూసుందరి సువర్ణలేఖ మొదలయిన మాసపత్రికలు కూడా చాలా సాహిత్యప్రచారం చేస్తూ వచ్చినవి.

పత్రికయే పాథేయం

నేటి జీవయాత్రలో పత్రికయే పాథేయం. అన్నం లేకున్నా బ్రతుకవచ్చుగాని పత్రిక లేకుంటే బతకడంకష్టం. అందువల్లనే పత్రికలకు ఇప్పుడు ఆదివారంనాడుకూడా సెలవు లేదు.

సైన్సూ యంత్రములూ వచ్చి వేలకొలది మైళ్లదూరంలో ఉన్న మానవసమాజాలనూ, మానవసభ్యతలనూ ప్రతిరోజూ నట్టింటికి తెస్తున్నవి. భూగోళంలో ఉండే మానవ సమాజాల కర్మకలాపాలూ, సభ్యతా సంపత్తుల సంస్కారాలూ అనేకవిధాలు. పత్రికల ప్రదేశం, ప్రాదేశమాత్రం. ఈ అంగుష్ఠమాత్రపురుషుడు ఈ ప్రాదేశ మాత్రంలోనే జనబాహుళ్యానికి నచ్చే విషయాలను ఏరి ప్రకటించాలి. ఏ భాషలో వీనికి స్వరూప ప్రకాశం ఇవ్వాలి అనే మాట పిదప.

పత్రికల భాష

‘అల్పాక్షరముల ననల్పార్థరచన
కల్పించుటయకాదె కవివివేకంబు’

అని పాలకురికి సోమనాథు డనినట్టులు ఎంత పెద్దవిషయాన్ని ఎంత కొలది మాటలలో ప్రకటన చేయగలిగితే అంత మంచిదనేది వార్తాపత్రికలకు ముఖ్యాంశం. విఖ్యాతుడయిన విలాతీ వ్రాయసకాడొకడు—

‘వార్తాపత్రికల సాహిత్యం ఆడువారి దుస్తులె విషయము నంతా ఆవరింపదగినంత పొడుగుగానూ, ఆహ్లాదింపగలిగినంత పొట్టిగానూ ఉండాలి’

అని అన్నాడు, ఈ యీడువారు ఆ పాదము స్తకమూ ఆచ్ఛాదన చేసికొనే హిందూదేశపు ఆడువారుగాని కాసెనమాత్రంచే భాగ్యవంతులయిన హాలీవుడ్ తారలుగాని కారని వేరే చెప్పనక్కరలేదు. వీరు గౌరవింపదగిన ఆంగ్లగృహిణులు.

సంపాదకుల ఓర్మి

నేల నాలుగు చెరగులనుంచీ ఇంగ్లీషులో వార్తలు వస్తవి. మన సంపాదకులు ఊపిరి బిగబట్టుకొని రెండు మూడు గంటలలో ఆ యింగ్లీషు ప్రవాహానికి తెలుగుకట్ట వేయవలసి ఉంటుంది. భాషాసముద్రం మింగి కూర్చున్న అగస్త్యులు ఆలోచించి ఆలోచించి తూకంగా వాడే శబ్దాలు మన సంపాదకుల మనస్సులో సద్యోజాతాలు కావాలి. వానిని వెంటనే అచ్చుయంత్రం ముందు బలిపెట్టాలి. ఇంగ్లీషు పారిభాషిక శబ్దాలకు సరియైన దేశ్యాలు లేవు. వానిని ఈ సంపాదకులు అప్పటికప్పుడు పూరించాలి. చరిత్రకు సంబంధించిన కారణాల చేత పుట్టిన శబ్దాలనూ సైన్సుకు సంబంధించిన శబ్దాలనూ తెలుగుచేయడ మసాధ్యం. సంపాదకు లీ యసాధ్యాలను దైనందినమూ సాధించాలి. వీరు ఇంతా తంటాలుపడి ఈ అసాధ్యసాధన చేస్తే విమర్శకులు వీరివ్రాతను ‘బ్రహ్మవ్రాత’ అని వెక్కిరిస్తూ వుంటారు. ఈ వెక్కిరింతల నన్నిటినీ సహిస్తూ తమ యెక్కిరింతలతోనే తమఘనినిర్వహించుకుంటూపోయే ఓరిమి ఒక్క సంపాదకులకే ఉన్నది. కవులకుగాని తదితర రచయితలకుగాని ఈ సహనం ఉండదు.

భాషాలోపం

కొందఱు తెలుగుభాషలోనే ఈలోపం ఉన్నదని అంటారు. అది తెలుగు భాషాలోపం కాదు. మరి ఏ భాషాలోపమూ కాదు. అది మన ప్రయత్నలోపం. కావ్యాలకుమాత్రం ఉపయోగపడే భాష రాజనీతి అర్థనీతి గణితము భూగోళవిజ్ఞానము ఖగోళవిజ్ఞానము యంత్రవిజ్ఞానము మొదలైన విషయాలలో వేగవంతం కాదు. అసలుఅనువాదమంటేనే అప్పనాలు చెప్పాలి సింహాద్రి అప్పన్నకు. అటువంటప్పుడు పారిభాషిక భాషకు అనువాదం చెయ్యాలంటే ఒకాళ్ళ రావాలి. మన వేదాంతభాషను ఇంగ్లీషులో పెట్టబోతుంటే చూదాం. వెర్క్లషు తొలుసుకొట్టు మరొకభాషలో ఒదిగింపబడుతుందా? ‘స్వధర్మకర్మదక్షతచ్చిన్నా భావం’ అనే దానికి ఇంగ్లీషు ఏట్లా? ఇటువంటివి దీర్ఘకాలంమీద పరిపుష్టులు సాధింపవలసిన పనులు. ఈ లోపం అన్ని భాషలకూ వుంది. ప్రయత్నం చేస్తే అన్ని భాషలకూ లేదు.

పత్రికా సాహిత్యాలకు అంగాంగీభావం

పత్రికలు వార్తలనేకాక న్యాయమైన తమ మతాన్ని ప్రజాప్రవాహముమీద తైలబిందువులె వ్యాపింప జేయవలసి ఉంటుంది. దానినిబట్టియే జాతీయ జీవన ప్రభావం విశాలమవుతుంది! ఏపత్రిక ఈపని చేయగలిగితే ఆ పత్రికకు జనప్రియత్వం హెచ్చుతుంది. అన్యాయంనుండి అవ్యవస్థనుండి తొలగించి ప్రజలను న్యాయందిస తిప్పుకొనేందుకు సంపాదకులు వ్రాసిన వ్యాసాలు క్షణభంగురాలయినా వానికి సాహిత్యోత్సవంలో పాంక్తేయత ఉన్నది. జనసామాన్యానికి నచ్చేటట్టులు చెప్పే నేర్పూ, సంక్షేపంగానూ సరళంగానూ విషయావిష్కరణ చేయగల నేర్పూ, గొప్ప సాహిత్యరచన కాకపోయినా అది బుద్ధికుశలతకు పరినాయకం. భాషలో అతిఘంకారమూ ఔషధోద్దీపనమూ బాణవేగమూ మోహిని హాస్యమూ ఇటువంటి గుణాలు ఉంటే ఆ సంపాదకుడు జనప్రియుడు కాగలడు. సంపాదకుడు గొప్ప సాహిత్య రచయిత కానక్కరలేదు; పండితుడు కానక్కరలేదు. కాని హృదయగూ వేగవంతము తీవ్రమైన అనుభూతీ, జాతితోనే జాతిగతములయిన ఆకాంక్షలతోటే సామరస్యంబంధమూ లేకపోతే మంచి సంపాదకీయాలు రావు. సంపాదకుడు నిత్యయాత్రికుడు. అతనికి నిన్న లేదు, రేపు లేదు; అతని కున్నది నేడే.

తెలుగుభాషలో పత్రికలే రాజనీతికీ, అర్థనీతికీ నడిచినయాలు. వీని వలనే ఆంధ్ర దేశాని కంతటికీ ఎరుక. చింతాశీలురయిన దేశభక్తులు రాజనీతినిగురించి, అర్థనీతిని గురించి చేసే ఆలోచనలకు పత్రికలే క్షేత్రాలు. పత్రికలే ఈ శాస్త్రాలకు సంచారభాండాగారాలు.

పలువురు రచయితలు సంపాదకులను అనుకరించడమూ, అనుసరించడమూ కలదు: కవులూ రచయితలూ ఈ పత్రికల సహాయంచేతనే కీర్తిప్రచారాలను పొందుతున్నారు. ఈ పత్రికలు ఎన్నో నవలలు కథలను నాటకముల పద్యాలను పదాలను ప్రకటించినవి. ప్రకటిస్తున్నవి. ఇవన్నీ పుస్తకాకారంగా ఎటువంటి ప్రకాశాస్త్రాలను అలంకరించినవి, అలంకరిస్తున్నవి. ఈ రీతిగా పత్రికలకున్నూ సాహిత్యమునకున్నూ అంగాంగిభావ మున్నది.

శారద

రాజకీయాలతో సాహిత్యం కలగా

(21 వ పేజీ చూడుడు)

సంక్రాంతి - సూర్యోపాసన

(6 వ పేజీ తరువాయి)

మన్మథుడు (ధనుస్సు) మొదట మీనకేతనుడు. తరువాత అజును మకరంగా భావితం కావటం ప్రారంభం కాగానే మకరకేతను డైనాడు.

సంక్రాంతి సూర్యోపాసన, 'రావణునితో యుద్ధంచేస్తూ అలసిపోయిన రామచంద్రునికి అగస్త్యులవారు ఉపదేశించినట్లు ఆదిత్యహృదయాన్ని మహర్షి వాల్మీకి పురూ ఆదిత్యుడు సమస్తమని చెప్పినాడు.

'సర్వదేవాత్మకో హ్యేష
తేజస్వీ రశ్మిభావనః
ఏష దేవాసుర గణాన్
లోకాన్ పాతి గభస్తిభిః;
ఏష బ్రహ్మా చ విష్ణుశ్చ
శివస్స్కందః ప్రజాపతిః
మహేంద్రో ధనదః కాలో
యమస్సోమోహ్యపాంపతిః
పితరో వసవస్సాధ్యో
హ్యశ్వినౌ మరుతో మనుః
వాయుర్వహ్నిః ప్రజాప్రాణ
ఋతుకర్తా ప్రభాకరః'

అని పలికి 'సూర్య ఆత్మా జగతస్తస్థుషశ్చ' అన్న శ్రుతి ప్రమాణాన్ని ప్రపంచీకరించాడు. ఆ అభిప్రాయాన్నే సంధ్యావందన మంత్రం 'హిరణ్మయేన పాత్రేణ సత్యస్యాపిహితం ముఖం' అనే [illegible] 'యా గర్భం దధిరే విశ్వాః ప్రాప్తాన అపత్యాస్ సోయానాళ్ ఆప్ (బంగారురంగులు కలవి, పరిశుద్ధను లైనవి, పావనం చేసేవి, వేని యందు సూర్యుడు ఇంద్రుడు పుట్టినారో ఏపరమాత్మ అగ్నిని గర్భాన ధరించినాడో విశ్వరూపి ఐన ఆపరమాత్మ మాకు శుభాలు ఇచ్చుగాక)' అంగీకరిస్తున్నది.

ఋగ్వేదంలో 'ఆదిత్యః స్వర్గం' కనిపిస్తున్నది. అందులో సూర్యుడు తప్ప తక్కినవారు జ్యోతిశ్శోభ్యరూపాన్ని పొందినట్లున్నది. కొన్ని సందర్భాలలో వారు సూర్యునికి పర్యాయనామములుగా కర్తిథులైనారు. ఋగ్వేదంలో (మం VII 36-2) సూర్యుడు, సావిత్రి ఉషానామములనీ, (మం VII ఋ 75-(8) సూర్యుడు అదితి పుత్రుడనీ ఉన్నది. సావిత్రీ మొదలైనవి అదితి పుత్రులు (మం VIII-18-3; 11-27 1.) సూర్యుడు ఏడుగుర్రాల రథాన్ని ఎక్కివస్తాడని (VII-60-3.) సావిత్రి రెండు గుర్రముల రథాన్ని ఎక్కుతాడట (మం 1-35-2) వీరు దుస్వప్న దోషాపహరులనీ, పితాపాలను పారద్రోలగలవారనీ, (X-37(4)1-37-4) ఉన్నది. శాపనిమిత్తులో కర్తిథులైన పూషుడు మొదలైన ఆదిత్యులు [illegible] ద్వాదశాదిత్యులైనారు. సూర్యుడు విష్ణువని [illegible] నాడు. విష్ణుపురాణంలోని 'విష్ణువో సకల [illegible] జ్యోతి రసమం, అ [illegible] ఓంకారం తస్య తత్పరకం పరమ్' అన్న వాక్యాలన్ని సూర్యుడు విష్ణువని సంభూతుడనీ ఓంకారము అతనిని ప్రవేశింపగలదనీ తెలుస్తున్నది క్రమంగా ఆయన సూర్యనారాయణుడైనాడు.

యాస్క సిద్ధాంతాన్ని బట్టి దేవతలు ముగ్గురే. 1. భూమ్యాదు 2. అగ్ని. 3 వాయువు. భూలోకదేవత అగ్ని, అంతరిక్షదేవత వాయువు, ద్యులోకదేవత సూర్యుడు. ఈ ముగ్గురిలోనూ మిగిలినవారు సూర్యునివల్ల ఉద్భవించినట్లు నిరుక్తం నిరూపిస్తుంది. 'పత్యదేవాగ్ని దిత్య ఉదకం చంద్రమస్సర్వ్య శేషాణాం ప్రకృతిం వ్యాప్యాదిత్యమేవ' అన్న వాయుపురాణ వాక్యంవల్ల (53 10) సూర్యునికి కారణం జ్యోతి అని అర్థమౌతున్నది. గాయత్రి మనువుకాలంలో అదితికి కశ్యపునివల్ల విశాఖ నక్షత్రాన సూర్యుడు పుట్టినాడనీ, (53. 3) వర్షానికి ఆతడే కారకుడనీ (51. 21) విష్ణుపురాణ, వాయుపురాణాలవల్ల స్పష్టమౌతున్నది ఆదిత్య శబ్దాన్ని యాస్కాచార్యులు అదత్తే రసాన్ భాసాన్ జ్యోతిషి' అని నిర్వచించారు. [illegible] సూర్యునికి సుషుమ్న, హరికేశ, విశ్వకర్మ, విశ్వశ్రవ, సంపద్వసు, అర్వావసు, స్వరాట్ అనే ఏడు కిరణాలు (సప్తాశ్వాలు) ఉన్నట్లు తెలుస్తున్నది. నను కేలు సూర్యునిగురించి బృహత్సంహితలో ఈ [illegible] విషయం నిరూపితమైంది 'నక్షత్ర గ్రహ తారాగణ సుధి హో విశ్వభానుః తేజస్వీ, ద్వాదశాత్మా నమోనమః' అన్న విష్ణుపురాణ వాక్యం వల్ల (10-40) కాలాధిదేవుడుగా సూర్యుడు ధ్యానింపబడుతున్నాడు.

సూర్యుణ్ణిగురించి అనేక ఇతిహాసాలు వేదాల్లోనూ పురాణాల్లోనూ కనిపిస్తున్నవి. ఋగ్వేదంలో (175-4) ఇంద్రుడు సూర్యుని రథచక్రాలను గ్రహించినట్లు ఒకగాథ ఉంది. గాధు కేశవుడు గ్రహించారు రామాయణము (కాం II అ) లో ఉన్నది. సూర్యునికి 'సూర్యా' అనే కుమార్తె ఉన్నట్లును ఆమె అశ్వినీదేవతలతో కలిసి వారి రథముమీద తిరిగినట్లు ఋగ్వేదమున అనేకస్థలములందు గన్పడు. ఆమెకు పూషునితో నూ, చంద్రునితోనూ సంబంధమున్నట్లు (మం VI-ఋ 58-4) తెలియుచున్నది.

సూర్యుడు కవి ఐనట్లు ఋగ్వేదమంత్రము లున్నవి. యాజ్ఞవల్క్యునికి వేదాగములను బోధించాడట. సూర్యుడు సంజ్ఞ్ఞ్ఞ వివాహమాడగా నామె అతని ప్రతిభను సహింపలేక ఛాయ యను పరిచారికను అతని కిచ్చి అరణ్యములకు పోయి ఆడుగుర్రపు రూపమును పొంది ఉండగా సూర్యుడు మొగుర్రమై ఆమెతో విహరింపగ అశ్వినీదేవతలు జన్మించినట్లు ఒక ఇతిహాసమున్నది. సంజ్ఞాదేవి తండ్రి అల్లుని ప్రతిభను తగ్గించటానికి ఒక కొలతబద్ద నెక్కించి ఎనిమిదవవంతు తెగగొట్టగా విరిగినభాగంవల్ల విష్ణుచక్రము, శివుని త్రిశూలము, కార్తికేయుడి బరిసె కలిగినట్లు పురాణాల్లో కొన్ని ఇతిహాసాలు కనిపిస్తున్నవి.

భారతదేశంలో అనాదికాలంనుంచీ నానారూపాల సూర్యోపాసన కనిపిస్తున్నది. ఛాందోగ్యాది ఉపనిషత్తులలోనూ సౌరమంత్రపాఠములలోనూ సూర్యకిరణ గానాన మున్నది. సూర్యుడు భారతములో అష్టోత్తరనామాలతో కీర్తితుడైనాడు. స్కాందమున సూర్యుని అష్టోత్తరము గాయత్రీ ప్రభావము కన్పించుచున్నది. 'దైవం సైన సావిత్రి అప్రతిహతమహిమ నాకు ప్రాప్తించుగాక' అన్నది గాయత్రికి అర్థము. వేదకాలంలో సూర్యోపాసన ఉన్నది. బౌద్ధులనాపమే ఉదయసూర్యునికి సంజ్ఞ.

భారతదేశంలోని సూర్యోపాసనవల్ల మొదట కొందరు సౌరులు ఏర్పడ్డారు. వారు క్రమంగా నశించి వైష్ణవులైనారు. ఒరిస్సాలో బౌద్ధం వ్యాప్తి ప్రభావం మరి సూర్యోపాసన నశించింది. కోణార్క దేవాలయం భారతదేశ సూర్యదేవాలయాలలో ముఖ్యమైనది. భువనేశ్వరంలోనూ, [illegible] ఆలయాలలో కనిపిస్తున్నవి. ఎల్లోరాలో కేలం శిల్పమే ఉన్నది.

ఒరిస్సా చరిత్ర వ్రాసిన హంటరు మహాశయుడు *'Sun-worship in Orissa formed one of the religious into which Buddism disintegrated, a religion of Vaishnavite type, identified with the Vaishnavite dynasty. From the earliest times Vaishnavaism and sun-worship stand to-gather in close affinity, indeed, in the Vedas, Vishnu Who developed into the second diety of the Hindu triad, appears only as a form of the Sun' (Hunter's Orissa pp '28)* ఈ అభిప్రాయాన్నే బలిబుచ్చినాడు.

సూర్యదేవుని విగ్రహనిర్మాణవిధి నుంలో శిల్పశాస్త్రాలు రెండు విధాలుగా ఉన్నవి. రథం మీద పద్మంలో కూర్చునిగాని నిలుచునిగాని పద్మాక్షాలు లాగుతూ ఉన్నట్లు చిత్రితుడు కావలెనని నియమం ఉంది. ముఖము అనాగుడు సారథి ఉంటాడు. కొన్ని సందర్భాల్లో అతని భార్యలు ఇద్దరూ ఉంటారు. ఉషాదేవి, ఉంపుడుగత్తెగా మూడవ భార్యగా. దండి, పింగళుడు అతని ద్వారపాలురు. పింగళుడు కుంభోదరుడై కత్తిగాని, పుస్తకంగాని కాని ఉంటాడు. దండుడు చేతులో కత్తి, దండము, శంఖములలో ఒకదానిని పట్టుకొని ఉంటాడు. మత్స్యపురాణంలోనూ, బృహత్సంహితలోనూ సూర్యవిగ్రహాలు నిర్మించేటప్పుడు స్తనం మొకాలి క్రిందికి క్రిందిభాగాన్ని చిత్రించకూడదని ఉన్నది. నాటికి స్పష్టమైన [illegible] *[Iconography of Buddist and Brahminical Sculptures N K Bhattasali p. 157]* అందువలన ఈ భాగం నిర్మాణానికి నిషేధించారు. కొన్ని సందర్భాలలో పాదాలు ఆయనరథాన్ని అధిష్ఠించుతున్నట్లు చిత్రిస్తారు. దీనిని గురించి భోజరాజుఆసమరాంగణంలో ఒక స్వర్ణ కన్య కత్తి చెప్పిన వాటవులో 'రథస్తైకం చక్రం భుజగనమితాః సప్తతురగాః, నిరాలంబో మార్గః, చరణవికల స్సారథి రపి, రవి ర్యాత్యేవాంతం ప్రతిదిన మపారస్య నభసః, క్రియాసిద్ధి స్సత్వే భవతి మహతాం నోపకరణే' అని 'మహగనిమత' అన్న పదం కలన అర్థమౌతున్నది. ఈ నాగాలు మెడకే హస్తాన్ని లవి బ్రాహ్మణుల మంత్రజలాలవల్ల వారు తొలగిపోతారని ప్రమాణాలు కనిపిస్తున్నవి.

సమస్తజగదాధారభూతుడైన ఆదిత్యుణ్ణి భారతీయులు 'పశ్యేమ సూర్యం దృశే' బుద్ధితో, పశ్యేమ శరదశ్శతం జీవేమ శరదశ్శతం నందామ శరదశ్శతం మోదామ శరదశ్శతం భవామ శరదశ్శతగ్ం శృణువామ శరదశ్శతం ప్రబ్రవామ శరదశ్శత మజీతాస్స్యామ శరదశ్శతం' అని ఆశించారు. అయన్నే పరమాత్మస్వరూపుణ్ణిగా ధ్యానిస్తారు 'ఉద్యన్న ద్య మిత్రమహ ఆరోహన్నుత్తరాం దివం, హృద్రోగం మమ సూర్య హరిమాణం చ నాశయ' (ఉదయాస్తమయాలు కలిగి స్వయంప్రకాశంగల సూర్యుని ధ్యానించేసూ, ప్రదక్షిణం చేస్తూ ఈ సూర్యదేవ భగవంతునిగా ఎరిగిన జ్ఞాని సకల శుభాలనూ పొందుతాడు.) అన్న శ్రుతిప్రమాణాన్ని శిరసా వహిస్తారు.

అదుగో—ఆదికవి, ద్రష్ట—
'చిరసాన బట్టించి చిక్కిలి కియించిన
గండ్రగొడ్డలి నిశాగహనలతికు,
గార్కొన్న నిబిడాంధకారధారాచ్ఛటా
స్తంభితాళికి వీతిహోత్రజిహ్వ,
నక్షత్రకుముదకానన [illegible] గిల్లెడు బోటి
ప్రాచి నెత్తిన హంసపల్లకి,
మరనీ [illegible] కైక్యసంకేతాంబు
బరిహరింపగ బాల్పు యాధి,
సృష్టి కట్టిన తోరణంజాలిమికారు,
[illegible] మహోదేవికి గర్భరుచ్చ,
సవిత్రిసారథి కట్టెర్చాయ వెలుప
సరణు దయించె [illegible] ప్రాగ్దిశాభ్యంతరమున'

పరమానందాయ్

(7 వ పేజీ తరువాయి)

మొచ్చింది అని తరకో వర్ణించాడండి - బలే బాగుందండి మేడ - ఈ కుక్కను తెచ్చియిచ్చినవాళ్లకు ఏదో గావ యిలకూడా ఇస్తానన్నారండి - సామాన్యంగా ఇల్లాంటివాటిల్లో సూరురూపాయలు ఇస్తామని ప్రకటిస్తారండి-ఈయన ఎందుకో తగ్గించాడండి'

"నో స్కయ్!" అని ఉరిమి లూకాష్ పేపర్లు లాక్కున్నాడు.

ఆ రాత్రి లూకాష్ కలలో పరమాయి మహారాజుగారి సత్యాన్ని ఎత్తుకొచ్చినట్లూ తానా గుర్రంమీద వెళ్తుండగా - మహారాజు తనను నిలవేసి సత్యాన్ని లాగేసి, తనకు సంకెళ్లు వేయించినట్లూ కలవరపాటుగా కలలు కంటున్నాడు. ఇంతలో కర్నల్ క్రాస్ దగ్గరనుంచి కాకర వచ్చి అర్జెంటుగా రమ్మంటున్నారని లూకాష్ కు కబురందాడు.

లూకాష్ రాగానే కర్నల్ క్రాస్ దీర్ఘంగా మొగంపెట్టి. "నీద ఏ రెజిమెంటు" అని అడిగాడు.

"నేను ఉన్నది.."

"స్వంత ముసు పున్నది కాదు నేను అడిగింది- ఇప్పుడుంటున్నది - ఏం శిక్షించలయ్యా, మాట లన్నా ఆడలేరు సరిగ్గా!"

లూకాష్ గాపల పళ్లు పటపట కొరుక్కొంటూ, మొగం ముడ్చుకొని, గుక్కిళ్లు మింగాడు. కర్నల్ క్రాస్ సాగిస్తున్నాడు.

"ఎండెల్లండ, 91 రెజిమెంటుకు ట్రాన్స్ఫర్ చెయ్యమని నువ్వే పరిభాషిస్తూ పెట్టుకొన్న ట్రాన్స్ఫర్, కొమ్మాకి ఇప్పుడు నిన్ను 91 రెజిమెంటుకు ట్రాన్స్ఫర్ చేస్తున్నాను. 91 రెజిమెంటు ఎక్కడ వుందో తెలుసా? యుద్ధరంగంలో ఉంది. అక్కడ అఫీసర్లు చాలా అంది చచ్చిపోయారట - కొరతగా ఉన్నారట - నేను లాంటివాళ్ళు అక్కడికి వెళితేనే మంచిది - కాని పాపం, అక్కడ దొంగకుక్కలను అంత చేరుకొని ఓ కాకుల కాల్చేటంగుకు వీలుండదా! అహహా! ఫకే వెళ్లిరా. రేపే ప్రయాణం సయిపెట్టు, డిస్మిస్!"

లూకాష్ తల వాల్చుకొని ఇంటికి వచ్చాడు.

"ఒకేయ్ శ్వేక్ - మన మొక్కడికే, 'లో తెలుసా?"

"చిత్తమండయ్యా! తెలియదండి, శరురసాతో చెప్పలేదండి."

"సరాసరి యుద్ధరంగంలోకి వెళ్లాలి. అక్కడ నీ ఈ ఆట లేవీ సాగవు - యుద్ధరంగం అంటే తెలుసా!"

"చిత్తమండయ్యా తెలుసండి! దొంగలందం జరిపేవాళ్ళే కాదండి - మా పెంపేశం డే నేను కూడా యుద్ధం చేస్తానండి - ఇద్దరమూ కలిసి కలిసే, మహారాజుగారికి మన ప్రాణాల్ని త్యాగం చేద్దామండి - నాకు చాలా సంతోషంగా ఉందండి."

అవిరంగా పరమాయి లూకాష్ తో కలిసి యుద్ధరంగానికి బయలుదేరాడు. రైల్పు ప్రయాణం దగ్గరనుంచీ పరమాయికి అనేకఘటనలు జరిగాయి. అవన్నీ తీర్థాతిమల్నీ ఎప్పుడైనా చెప్పకొందాం. పరమాయి తత్వంమాత్రం అదేరీగా గడిచింది. శ్వేక్ లో మనకు ముఖ్యమైనది, ఆ పరమానందాయి తత్వమే.

సమాప్తం.

జరోస్లావ్ హాసెక్

"గుడ్ సోల్జరు శ్వేక్" అనేక భవ ధారావాహికగా రచించినవాడు. జెక్ మహారచయిత జరోస్లావ్ హాసెక్. హాసెక్ 1884 లో ప్రేగులో జన్మించాడు. తండ్రి గణితఉపాధ్యాయుడు. హాసెక్ ఆ వృత్తినే అవలంబించ లేదు. తను జీవితాన్ని కాలంబనంగా అవలంభించిన బ్యాంకు గుమాస్తావృత్తి కొనసాగించలేదు. రచయితగా అవాలని వాంఛించాడు. క్రమంగా ప్రపంచయుద్ధానికి పూర్వమే పదహారు సంపుటాలుగా "కథానికలు" ప్రకటించాడు. తూర్పురంగం యుద్ధంలో రష్యన్ల చేతిలో చిక్కాడు. రష్యన్ జైళ్లలో చాలాకాలం మ్రగ్గాడు. అక్కడినుంచి తిరిగివచ్చాక "గుడ్ సోల్జరు శ్వేక్" వ్రాయటం ప్రారంభించాడు. ఆ గ్రంథం, యూరప్ ఖండాన్నంతటినీ ఒక్కసారిగా ఉర్రూతలూగించింది. జాతికి ధైర్యస్థైర్యాలను సమకూర్చి, స్వాతంత్ర్యాన్ని సమకూర్చటంలో ఈ గ్రంథం చాలా తోడ్పడింది. అసలు ఈ కథ అరుపుండాలుగా ప్రకటించాలనుకొన్నాడు హాసెక్. కాని 1923 నాటికి నాల్గింటితోనే పూర్తిచేశాడు. 1923 లో హాసెక్ చనిపోయాడు.

ఈ గ్రంథానికి పీఠిక వ్రాస్తూ తన ఆదర్శాన్ని హాసెక్ ఇల్లా వివరించాడు:

"ఒక మహాకాలం అంటూ ఉండటానికి, ఒక మహాపురుషుడు అవసరం. నెపోలియన్ కున్నంత కీర్తిసంపద గాని, అంత చరిత్రెవి మొనర్చుకొన్న జీవితకథగాని లేని, అజ్ఞాతవీరులూ, వినయసంపన్నులూ అనేకులంది ఉన్నారు. వాళ్ల జీవితాలను, నడవడినీ పరిశీలించుకోగల్గితే, వాళ్లముందు అలెగ్జాండర్ మహాచక్రవర్తి ప్రతిభకూడా వెలవెలపోతుంది. ఈనాడు ప్రేగ్ వీథులలో తన ప్రాముఖ్యమేదో, తానే ఎరుగని, ఎరుగబోని అతిసామాన్యమనిషిడు మనకు కనపడతాడు. ఈ నూతనమహాకాలానికి గర్వనే మహాపురుషుడైనట్లు అతనికి తెలియదు. ఎవ్వరికీ ఏ బాదరాబందీ కల్పించకుండా అజ్ఞాతంగా తనదోవను తాను కనుక్కుంటాడు అతను. కార్లా విలేఖరు లెవ్వరూ అతనితో 'భేటీ'కు ఉత్సాహం చూపరు. అతన్ని నీ పేరేమి అడిగితే అతిసామాన్యంగా, వినయంతో, "నా పేరు శ్వేక్" అని చెప్పుకొంటాడు.

"మాసిన బట్టలతో, నిరాడంబరంగా, అతిసామాన్యంగా, సంచరిస్తూన్న ఇతడే సుప్రసిద్ధమైన శ్వేక్. ఇతని మహత్వాన్నే, ఆస్ట్రియాక్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు వింజ్ మియాక్ దేశీయులు చెప్పుకొనేవారు.

"నాకు శ్వేక్ అంటే మహాప్రేమ. అతని

పునర్మెరుగని కాళిదాసకవి

మూలం : శ్రీ నాథసింహ

అనువాదం : శ్రీ అడుసుమల్లి రామచంద్రరావు

కాళిదాసు తా నధిరోహించిన శాఖనే తెగ నరికిన మూర్ఖుడని మాత్రము మన మెరుగుదుము. ఇది బహుళ ప్రచారము చెంది ఆబాలగోపాలమునకు తెలిసిన విషయము. ఇది సత్యదూరమగు విషయము.

కాళిదాసు తన తండ్రి వలెనే విద్వాంసుడు. ఇతడు గొప్ప సాహసికుడు. ప్రజాపక్షవాది. గొప్ప విప్లవకారుడు. తన కాలములో స్వేచ్ఛాచారులగు రాజులకు విరుద్ధముగా ప్రజలకు విప్లవ సందేశమిచ్చి, వారి ద్వారా రాజులకు ఒక విప్లవ సందేశము అందజేసెను: "రాజు ఒకవేళ తన కర్తవ్యమును మరచినచో అతనిని సింహాసనము నుండి తొలగించి, పరిపాలనాసూత్రములు తమ హస్తగతము చేసికొనుట ప్రజల కర్తవ్యము"— ఈ ఉద్దేశముతోనే కాళిదాసు 'రఘువంశ మహాకావ్యము' వ్రాసి, రాజులకు, ప్రజలకు గల కర్తవ్యము పేర్కొనెను. దీనిమూలమున ఆ కాలమున రాజులకందరికి వ్యాకులత హెచ్చెను. ప్రజలలో గొప్ప జాగృతి కలిగెను. ప్రజలు విప్లవము లేవదీసి స్వేచ్ఛాచారులైన రాజుల సింహాసనములను తల్లక్రిందులు చేయు సూచనలు పొడకట్టుచుండెను.

ఈ ఆందోళనకు ప్రప్రథమమున 'దేహాసు' రాజ్యము గురి ఆయెను. (ప్రస్తుతము ఇది దేవాసు రాజ్యమని ప్రసిద్ధి) దేహాసురాజు గొప్ప విలాసపురుషుడు. సుందరులైన స్త్రీలనుండి సుధ్యకూర్చుని సురాపానము చేయుట అతని పని. అతని రాజ్యములోని ఉద్యోగులు మిక్కిలి స్వార్థపరులుగాను, లంచగొండులుగాను ఉండిరి.

ప్రజలందరు అత్యాచారపీడితులై 'త్రాహి, త్రాహి' యని విలపించుచుండిరి...

ఈ పరిస్థితులలో కాళిదాసు ఈ రాజ్యంలోనికి వచ్చి రాజుకు విరుద్ధముగా విప్లవశంఖము పూరించెను. ప్రజలు ఒక్కుమ్మడి ఉత్సాహముతో ఉప్పొంగి వచ్చిరి. రాజమార్గములను భేదింప ప్రారంభించిరి. రాజోద్యోగులకు హాతమార్చుచుండిరి. ప్రజలు క్రమముగా రాజ్యపరిపాలనము స్తంభింపజేసిరి...

రాజు మిక్కిలి భయపడెను. అపుడు తన మంత్రులను పిలిపించి సలహా అడిగెను. ప్రధానమంత్రి చాల కుటిలుడు. "కాళిదాసుకు ఒక సౌందర్యవతియగు స్త్రీతో ప్రేమ కల్పించిన మన పరిస్థితులు చక్కబడగలవు. ఆమె ప్రేమలో చిక్కుకొని, విప్లవవిషయము మరచిపోగలడు" - అని సలహా ఇచ్చెను. రాజుగారికి

జీవితచరిత్రలు వ్రాయదలచుకొంటే, మీరందరూ కూడా, నాతోపాటు నా ... తప్పిదాలు, అభినందనలకనీ, ... రనీ దృఢ నమ్మకం ఉండబట్టే వ్రాస్తున్నాను. అతను వినయశీలి. కేవలం తన పేరు పత్రికలలో చరిత్రలో ఎక్కాలని ఉబలాటంతో, ... లయాలు నాశనంచేసిన ఎఫిసిస్ లాంటివాడు కాడు. షీవర్‌ను అభినందించేందుకు ఆ ఒక్క విషయమే చాలు" అని వ్రాశాడు.

ఈ సలహా బాగున్నది. సుందరిని వెదకుటకై నలుదిశలకు మనుష్యులు పంపబడిరి...

కాశ్మీరదేశమునకు ఒక సుప్రసిద్ధవిద్వాంసుని కుమార్తె విద్యోత్తమ ధారానగరమునకు వచ్చినట్లు తెలిసెను. ఆమె కేవలము సౌందర్యవతియే కాక మిక్కిలి విదుషీమణి. చాలమంది పండితులు ఆమెతో శాస్త్రచర్చలలో ఓడిపోయిరి...

దేహాసురాజుయొక్క ప్రార్థనపై భోజమహారాజు తన ఆస్థానపండితులతో అతని కార్యవిషయమున సాయపడమని చెప్పెను. అప్పుడు పండితులు ఒక సభ చేసిరి. ఆ సభకు కాళిదాసుని పిలిచి సన్మానము చేసిరి. ఆ సభకు విద్యోత్తమ కూడా పిలువబడెను.

విద్యోత్తమ కాళిదాసుపాండిత్యము చూచి ఆశ్చర్యపడెను. కాళిదాసు విద్యోత్తమసౌందర్యము గాంచి ముగ్ధుడాయెను......

విద్యోత్తమయొక్క ప్రేమలో చిక్కుకొని కాళిదాసు రాజుల అత్యాచారము, ప్రజల కష్టము, దేహాసు సేన—అన్నియు మరచిపోయెను. విద్యోత్తమను చూడకున్న అతనికి ఆనందము లేదు. ఆమె విరహము సహింపజాలక ఎట్టకేలకు కాళిదాసు విద్యోత్తమఇంటికి వెళ్లెను......

చాలరాత్రి గడచినది. విద్యోత్తమ మేడపై అంతస్తునున్న తన గదికిటికీకి ఎదుట నిలచి చంద్రునియొక్క అనేకప్రభలను పరికించుచుండెను. కాళిదాసు ఒక శ్లోకము చదివి, ఆమె దృష్టిని తనవైపునకు ఆకర్షించెను. విద్యోత్తమ క్రిందికి దిగివచ్చి కాళిదాసుని వెంట తీసికొనిపోయి మరల కిటికీకెదుట నిలబడెను. చాలసేపు దూరముగా నుండి ఒకరి నొకరు చూచుకొనిరి. వారి హృదయములు వేగముగా స్పందించుచుండెను. క్రమముగా ఒకరి నొకరు సమీపించి పరస్పరగాఢాలింగనమునందు బంధితులైరి... ...

తెల్లవారినదికూడా తెలిసికొనలేనంతటి విస్మృతిలో నుండిరి. సమీపమున ఉన్న కోవెల గంటలు వారిని నిద్రనుండి మేల్కొల్పెను. రాత్రి అంధకారముతోపాటు ప్రేమదేవతకూడా అదృశ్య మాయెను. సంయమము - కర్తవ్యము - ఉద్యోగ్యము, సూర్యకాంతిలో తిరిగి మెరిసెను. అపుడు తనస్థితిపై విద్యోత్తమకు చాల క్షోభ కలిగెను. ఆమె జీవితాంతము కుమారిగానుండి సరస్వతీదేవిని ఉపాసింపవలెనని ప్రతిన పూనెను. పిమ్మట కాళిదాసుని తన గృహము విడిచి పొమ్మని కఠినస్వరముతో చెప్పెను. "నీవు లేనిదే జీవించియుండలేనని" కాళిదాసు పలికెను. "ప్రేమ జనులకల్యాణమునకు కాక" మని చెప్పి అతనిని బయటకు వెళ్లగొట్టి తలుపు వేసికొనెను...

కాళిదాసు రాజకార్యమునకు బదులు ప్రేమగీతములు ఆలపించుచుండెను. అతని కవితలు స్త్రీసౌందర్యవర్ణనతో నిండిపోవుచుండెను. అప్పుడప్పుడు కాళిదాసు తన పూర్వస్థితిని తలచికొని పరితపించుచుండెను. కాని అతని కా దుఃఖము క్షణికమగుచుండెను. అతడు కలము చేతబట్టగనే విద్యోత్తమ కల్పనలలో ప్రవేశించుచుండెను. విద్యోత్తమవియోగమును సహింపజాలక కాళిదాసు మరల ఒక దినమున ఆమెయింటికి వెళ్లెను.

"నాయికాగానముచే నీజిహ్వను కళంకితము చేసికొనకుము. ఈశ్వరోపాసనకై నీ కవనము సమర్పింపుము." అని విద్యోత్తమ ఉపదేశించి అతనిని తిరిగి పొమ్మని చెప్పెను. "విద్యోత్తమను తప్పనా జిహ్వ ఎవరినామమును గ్రహింపలే"దని కాళిదాసు తన అశక్తిని వెల్లడించెను. "అట్టి జిహ్వను మాతేశ్వరియగు దుర్గకు బలి పెట్టుము" అని విద్యోత్తమ చెప్పెను. "అలా చేసినా అది విద్యోత్తమను మరవకపోతే?" అని కాళిదాసు అడిగెను.

"ఒక సంవత్సరం గడచిన తర్వాత నీవు వచ్చి నన్ను కలసికొనుము. అపుడు నిన్ను తప్పక పెండ్లియాడెద" అని విద్యోత్తమ చెప్పెను...

అచటినుండి తిన్నగా కాళిదాసు గర్భగుడికి వెళ్లెను అతడు తాను విద్యోత్తమనుమ అచటనున్న దేవిగుణగానమునందు తన హృదయమును లగ్నమగుటకును ప్రార్థించెను. కాని అతని హృదయము అతని వశములో లేదు. కాళిదాసు విద్యోత్తమను తన స్మృతిపథమునుండి తొలగింపలేకపోయెను. అపుడు కాళిదాసు తన నాల్కను ఖండించి కాళిచరణములపై ఉంచెను. "ఆమె గుణగానమునకు రెండవ జిహ్వను ప్రసాదించుమని దుర్గను కాళిదాసు వేడుకొనెను...

విద్యోత్తమ ఈవార్త వినగానే ధైర్యము కోల్పోయెను. వెంటనే వెళ్లి కాళిదాసుకు ఆత్మసమర్పణ చేయవలెనని, ఆమె హృదయమున నభిలాష కలిగెను.

కాని మరల, ఒక వేళ కాళిదాసు బుద్ధి కలిగి మంచిమార్గమునకు వచ్చినచో ఒక పురుషుని పదభ్రష్టుని చేయు కళంకము వచ్చునని ఆమె పోజాలకపోయెను...

కాళిదాసు మరల తన హృదయమును సంబాళించుకొనలేకపోయెను. హృదయమునుండి ఉప్పొంగి, పెల్లుబికి వచ్చే సరసఛందస్సులను అతడు ఆపుకోలేకపోయెను. వర్షాకాలములో ఆకాశమంతా మేఘములు ఆవరించియున్నపుడు కవి ఛందస్సు 'మేఘ-దూత' మహాకావ్యస్వరూపములో అతని కంఠమునుండి పుట్టపడినది...

అతని ఈ విరహగీతికలు విద్యోత్తమహృదయమును కలచివేసెను. మరియు ఆమె అవధి ముగియక పూర్వమే కాళిదాసమహాకవిని పెండ్లియాడెను.......

భారతి రజతోత్సవము

(19 వ పేజీ తరువాయి)

ఫలగం అవుతున్న ఆ రోజులలో వంగభాషలో కలువకనే ప్రేమశాస్త్రిగారు శారదను సాహిత్య పత్రికగా అవతరింపజేశారు. అప్పుడు బందర్ నేషనల్ కాలేజిలో శిల్పాచార్యులు ప్రమోదకుమార చట్టోపాధ్యాయులు తమ శారదతో ఆ శారదను రంజింపజేశారు. 'ప్రథమ కబళే మక్షికాపాతః' అన్నట్టులు పోస్టల్ డిపార్టుమెంటువారి దృష్టిదోషం దానికి తగలడమూ, దానికి వారు ఆంక్ష వేయడమూ, తరువాత ఉపసంహరించుకోవడమూ జరిగింది. ఏమయితే నేం? సంపాదకుల లోటు లేకపోయినా, రచయితల లోటు లేకపోయినా, ఎత్తుకు తగినంత ధనం లేకపోవడంవలన, చందాదారులు తగినంత మంది లేకపోవడంవలన సాహిత్యజగత్తులో మళ్లా కృష్ణపక్షం వచ్చింది.

భారతి

ఆ కృష్ణపక్షం ఎన్నాళ్ళో ఉండలేదు. కొద్దిరోజులలోనే సాహిత్య ప్రపంచానికి శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారి ప్రయత్నంతో సాహిత్య ప్రపంచంలో మరల భారతీముఖంగాచంద్రోదయ మయింది. అప్పుడు తెలుగుప్రజ లందరూ 'నవో నవో భవతి' అని తలా ఒక నూలుపోగూ వేసి చంద్రదర్శనం చేసికోవడం మొదలు పెట్టారు.

శ్రీ నాగేశ్వరరావుగారి కిరణాలు మూలమూలలకూ ప్రసరించినవి. తెలుగు రచయితలందరూ క్రమక్రమంగా ఆ వెన్నెల కిరణాలలో ప్రకాశించారు. ఆ చంద్రోదయానికి ప్రజాసముద్రం పొంగింది. రచయితలూ పాఠకులూ నాటి నుండీ భారతిని ఆధ్యాత్మిక మైత్రేయం మొదలు పెట్టారు. దానితో తెలుగు సాహిత్యం తెలుగు మారింది. ఇంక ఈ భారతిలో ప్రాచీనసాహిత్యమూ, నవీనసాహిత్యమూ కలిసి గంగాయమునలలై ప్రవహిస్తూ అటు పెద్దలకూ, ఇటు చిన్నలకూ ఆనందం కలిగించినది.

నవీన సాహిత్యమూ ప్రాచీన సాహిత్యమూ

నిక్కానికి నవీన సాహిత్య మంటూ, ప్రాచీన సాహిత్య మంటూ రెండు సాహిత్యాలు లేవు. ఇవి విభక్తులు సోదరుల వంటివి కావు. కవలలుకూడా కావు. ఇవి ఒకటంటే ఒకటే. ప్రాచీనతా నవీనతలు కాలంవల్ల కలుగుతవి. సజీవమయిన సమాజంలో నిరీటి సాహిత్యం ఈ యేటికి పాతబడిపోతుంది. మన దేశంలోనే, మన భాషలోనే అభ్యుదయపత్రికను చూడండి. ఈ పాతికసంవత్సరాలలో ఒక యేటికి మరొక యేటికి భాగమైనే పోయింది! ఎంత తేడా ఉందో!

సాంఘిక కాచారాలూ, పరిసరాలూ, రాజ్యపరిస్థితులూ ఆరాటాలూ విప్లవాలూ ... ఈ మధ్యయుగానికి ప్రాబల్యం సాహిత్యాన్ని పరిణమింపజేస్తూనే వుంటుంది. జగత్తు ప్రతిదినమూ కాలముచే పక్వమవుతూ పరిణామం చెందుతూనే వుంది. దానిలో పాటు సాహిత్యం పరిణామం చెందకపోతే కవులు చైతన్యంగా, రచయితలు వైరస్యమూ నిర్ప్రాణమై ఉన్నదన్నమాట. దానిని సంపాదకులు మెలుకొల్పాలి. భారతి కూడా తెలుగువారి ప్రతిభ ననుసరించి పరిణమిస్తూ పాఠకులలో ప్రవర్తించేటట్టు. అంగలకే నేటి యీ ఆనందసమావేశం. ఈ ఉత్సవానికి శ్రీ నాగేశ్వరరావుగారే ఉంటే భారతి బహుళాంగసంపత్తితో భాసిస్తూ ఉండేది. అయినా భారతికి లోపమేమిటి? శంభు ప్రసాదం వలసినంత ఉంది.

రచయితలే భారతి

ఈ భారతి దేవాలయంలో భారతి కాదు. భారతి అంటూ విడిగా ఇదియొక విగ్రహం కాదు. తెలుగుదేశంలో ఉండే రచయితలే భారతి. భారతి అంటే రచయితలు, వారు వహించిన వాఙ్మూర్తిమే భారతి. భారతికి ఉత్సవము జరుగుచున్న దనగా రచయితలకు జరుగుచున్న దన్న మాట.

విగ్రహరూపమైన భారతికి మనం అనేకములయిన నైవేద్యాలంకారాలు కల్పించి నిత్యమై వేద్యాలు చేస్తూ ఆరాధిస్తాం, అటువంటప్పుడు ఈ సజీవ భారతులగు రచయితలు ఏలాగు బ్రతుకుతున్నారో పత్రికాధిపతులకు తెలియకపోదు.

తెలుగు దేశంలో పత్రికా పాఠకులు నేటికి కొన్నిమంది, సాహిత్య పత్రికా పాఠకులు మరి కొద్దిమంది, రచయితలు లక్ష కొక్కెంటూరో ఉంటారు? ఇనంతా కూపమండూక వ్యవహారం. పత్రికాధిపతులు యీ కూపంలోనే ఆధారం చిక్కు పడిపోయ్యాలి.

శ్రీ నాగేశ్వరరావుగారు-భారతి

ఆంధ్రదేశంలో ఉన్నతమైన ఉద్యమ మహాప్రాసాదానికి తమ బాహుసహస్రంతో శ్రీ నాగేశ్వరరావుగారు ఎట్టి గట్టి పునాదులు వేశారో సాహిత్యానికికూడా అట్టి గట్టి పునాదులు వేశారు. బంగారంతో రచయితలకు లక్ష్మీ ప్రసాదం వారితోనే ప్రారంభం అని నేను చెపితే మీ రెవరూ వివదింపరని అనుకుంటాను. సాహిత్యానికి ఇట్టి బంగారు పునాది వేసిన శ్రీ నాగేశ్వరరావుగారికి ఆంధ్రదేశంలో సువర్ణప్రతిమ ప్రతిష్ఠించడం సముచితం. కవులూ రచయితలూ శ్రీ నాగేశ్వరరావుగారి సువర్ణ ప్రతిమ ప్రతిష్ఠించలేకపోయినా సువర్ణ-ప్రతిమ, హృదయంలోనూ ప్రతిష్ఠ చేస్తూనే వుంటారు. శ్రీ నాగేశ్వరరావుగారు వేసిన ఈ బంగారుపునాదిమీద శ్రీ శంభుప్రసాదుగారు రజతోత్సవమూ సువర్ణోత్సవమూ చేసి భారతివిషయంలో ఆంధ్రదేశాన్ని కాశ్మీరాన్ని చేస్తారని మనమంతా కోరుకుందాం.

కలాసాకబుర్లు :

"ప్రకటనల మజా"

శ్రీ జి. యన్. సూరి

ఏ భాషకు అయినా తిట్టుకోగలంగాని ప్రకటన్ల భాషకు తిరుగు లేదు. దీని ప్రభావం సమ్మోహనాస్త్రాన్ని మించిపోతుంది. తెలియకుండా, నొప్పి కలుగకుండా ఈ అస్త్రం మన మీదికి ప్రయోగమవుతుంది. పక్కమీదినుంచి లేచినది మొదలు పడుకోబోయేదాకా అడ్వర్టయిజమెంట్ల విశ్వరూపాన్ని ఏదో విధంగా చూస్తూనే ఉంటాం. అయితే అలవాటు పడి ఉన్నాము కొబట్టి అర్జునుడి మాదిరిగా ఉల్టా సీదా కావటంలేదు.

ఒక చేతిలో కాఫీకప్పు, రెండవ చేతిలో వార్తాపత్రిక ఉండగా రోజూ మనకు తెల్లవారుతుంది. పత్రిక పట్టుకోగానే మన దృష్టిని ఆకర్షించేది కొంపలంటుకుపోయేవార్తలు కాదు; పొన్నంగి రంగుల ప్రకటన చిత్రం! తారీఖు ఏమిటా అని క్యాలెండరువంక చూస్తే అక్కడొక ప్రకటన ప్రత్యక్షం. సిగరెట్టు వెలిగింతామని నిప్పుపెట్టె తీసుకుంటే దాని అడుగునైపున ఒక ప్రకటన తయారు. ఇంతలో పోస్టుబంట్రోతు ఉత్తరాలను తెస్తే వాటిలో సగం ప్రకటన సరంజామాలే. గడప దాటేప్పటికి ఎదురింటి ప్రహరీగోడనిండా ప్రకటనలే. ఆఫీసుకు పోతే కాళ్లు తుడుపు పట్టా మొదలు గోడమీది గడియారం వరకూ ప్రతి వస్తువుమీదా ప్రకటనలే. చేతిసంచీమీద ప్రకటన, జేబురుమాలుమీద ప్రకటన, మీది ఉత్తరీయంమీద ప్రకటన, బస్సు టిక్కెట్టుమీద ప్రకటన, తీగెదీపాలలో ప్రకటన, జొన్న పొగలో ప్రకటన—అన్నీ ప్రకటనలే! ఇందు గలదు అందు లేదని ఎంతమాత్రం సందేహ పడనవసరం లేదు. వెతికి చూడకుండానే ప్రత్యక్షం.

అమాంబాపతు సరుకులు అమ్ముడు పోవటానికి జరిపే గందరగోళానికి పబ్లిసిటీ అనేగౌరవనామం ఇచ్చారు ఈనాడు. ఇది శాస్త్రంలో శాస్త్రం, విద్యలలో విద్య, గొడవలలో గొడవ. కొందరు సరసులు దీనిని ఒక కళగాకూడ పరిగణిస్తారు. అనవసరమైనవాటిని అత్యంత అవసరమైనవిగా చూపిస్తుంది. గుడ్డిగా పడిపోతున్నా ఇకలించేట్లు చేస్తుంది. లేని పోని కోర్కెలను రెచ్చగొట్టి వ్యాపారస్థుల ఖజానాలను హెచ్చిస్తుంది. అసంతృప్తిని సృష్టిస్తుంది. శూన్యహస్తాలకు దారి తీస్తుంది

ఇదంతా నిజమని తెలిసినప్పటికీ ప్రకటన్లకు విముఖులం కాలేము. అక్కడే ఉన్నది తమాషా. చక్కని ప్రకటనకు విపరీతమైన ఆకర్షణ ఉంటుంది. ముందు మోజు బుద్ధి పుట్టుతుంది. చూడగానే వాంఛ కలుగుతుంది. అది నెరవేరకపోతే తృప్తి ఉండదని తోస్తుంది. తృప్తికోసం ఎంత దుబారా అయినా చేస్తాం. మానసిక స్వభావాన్ని ఈ విధంగా ఉపయోగించుకుంటుంది పబ్లిసిటీ. అందువల్లనే ప్రకటన్లకు మనం దాసులమై పోయినాం. నిత్యమూ చదివే పత్రిక ప్రకటనలు లేకుండా అన్నీ వార్తలతోనే ఒకనాడు వచ్చిందనుకోండి. ఎట్లా ఉంటుందో ఊహించగలరా? కేవలం ఘోరంగా ఉంటుంది. అలవాటు పడ్డవి మనకు అందచేయక పోటానా పత్రికాధిపతి మనల్ని దగా చేసినట్లు అనిపిస్తుంది... చిన్నిచిన్నిల బొమ్మలకోసం, వ్యాపారస్థుల కోతలకోసం, నవ్వు వచ్చే మాటలకోసం తహతహలాడిపోతాం. విసుగు పుట్టి విసిరి పారేస్తాం. నిజానికి పత్రికాధిపతులకు లాభాలు తెచ్చిపెట్టేవి, చదివేవాళ్లకు సరదాను ఇచ్చేవి ఈ ప్రకటనలే.

పత్రికలు హుషారుగాను రసవంతంగాను ఉండటానికి కారణం ప్రకటన్లు. ద్రవ్యోల్బణం మీదనో, పక్షిణాఫ్రికా భారతీయులమీదనో, గంభీరమైన సంపాదకీయం చదివిన తరువాత "ఉల్లాసానికి టీ సేవించండి" అనే ప్రకటన చదివితే ఎంత హాయిగా ఉంటుందో గమనించారా! డేరాలలో తలదాచుకుంటున్న కొండి కులను గురించో, కాశ్మీరు సైనికుల గురించో చదివిన తరువాత సినిమా తార బొమ్మతో తయారయే సబ్బు ప్రకటన ఎంత ఆహ్లాదకరంగా ఉంటుందో అభినించారా! మూడవ తరగతి రైలు పెట్టెలోనో, మునసిపల్ బొగ్గుబస్సులోనో ఒంటి కాలుమీద నిలబడి ప్రయాణం చేస్తూ ఐరావతం వంటి మోటారు కారు ప్రకటన చిత్రాన్ని చూస్తే ఎంత కులాసాగా ఉంటుందో కనిపెట్టారా? శరీరపటుత్వం తగ్గుతున్నదని కుమిలిపోతూ వారంరోజులలో పీనుగవంటి మనిషిని ఏనుగలాగ చేస్తామనే ప్రకటనను చూస్తే ఎంత ఆనందంగా ఉంటుందో యోచించారా! అటువంటప్పుడు ప్రకటన్లు నిరర్థకమని ఎవరు అనగలరు?

రకరకాల ప్రకటన్లను పత్రికలలో మనం చూస్తూ ఉంటాం. సినిమాప్రకటన్లకు అగ్రస్థానం ఇవ్వక తప్పదు. మహోజ్వలపౌరాణిక చిత్రాలు, అత్యద్భుత జానపదచిత్రాలు, గుక్క తిప్పుకోలేని సాంఘికచిత్రాలు రంగురంగుల బొమ్మలతోను, తాటికాయలంత అక్షరాలతోను మనల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నవి. చంపకు చారడేసి కళ్లు, ముత్యాలవంటి పళ్లు, శిలాప్రతిమలాంటి ఒళ్లు మొదలైన సరకుసరంజామాతో సినిమా నటి పేజీని అలంకరిస్తే పైకి ఏమన్నా లోపల ఆనందించనివారు ఉంటారా? గుటకలు మింగనివాళ్లు ఉంటారా?

పేటెంటు మందులు, సౌందర్యసాధనాలు పత్రికా ప్రకటనలలో మూడవ వంతుకి మూడుపాళ్లు ఉంటున్నవి. కుబ్జస్య ముఖం ఉన్మాదం వగైరా రుగ్మతలు పోతాయంటారు. పాతికేళ్లనాడు వనకారిపోయిన పదిహేనురోజులు పది గుళికలు సేవిస్తే తిరిగి ప్రత్యక్షమవుతుం దంటారు. ముస్తాబు సామగ్రి ప్రకటనల వర్ణించటం మాతరం కాదు; ఆపాదమస్తకం ప్రతి అంగుళానికి ఒక్కొక్క వస్తువు ఆవశ్యకమని తెలియజేస్తారు. నెరసిన వెంట్రుకలు తుమ్మెదరెక్కలుగా మారుతవిట; బానెడు జుట్టు అవుతుందిట; నేరేడుపండులాంటి దేహం దబ్బపండులాగా వెలిసిపోతుందిట. తాటిపట్టలాంటి చర్మం ముఖమల్ గుడ్డలాగా మారిపోతుందిట. చీకిరికళ్లు పద్మాలల్లే వికసిస్తవిట. జుట్టుకు క్రీము, కంటికి కాటిక, పంటికి పేస్టు, పాతికి లత్తుక, బుగ్గకు స్నో, నొసటికి తిలకం, మెడకు ఆభరణం, రెడీమేడ్ బాడీలు, గోళ్లకు లక్క, కాళ్లకు రంగు—ఎన్నిటినైనా పేర్కొనవచ్చు.

కాని అసలైన మజా ఇతర ప్రకటనలలో ఉంటుంది. నమూనాగా ఇది చూడండి. "ప్రియమైన ఓబయ్యా, నీవు చెప్పకుండా ఇల్లు వదలి వెళ్లినప్పటినుంచి అమ్మ అన్నం తినటం లేదు. ఇష్టం లేక పోతే చదువు మానివేయవచ్చు; తాంబూలం పుచ్చుకొనవచ్చు. ఇక మీదట నీ మాటకు తిరుగు లేదు. వెంటనే రావలసింది.—గణపయ్య". ఇంకొకటి చూడండి." "మద్రాసు మెయిలులో మొన్న రాత్రి మూడవ తరగతి పెట్టెలో నా చేతి సంచి మరచిపోయినాను. నా గర్భశత్రువును హతమార్చగల కోర్టు కాగితాలు, ఇన్‌కంటాక్సు తప్పడు లెక్కల పుస్తకాలు అందులో ఉన్నవి. దొరికినవారు నాకు అందచేస్తే బహుమానం.—చలమయ్య, అగ్రహారం మెత్తని పాలెం." ఏదో కష్టలింగ పని సంతోషించవయ్యా అని అన బుద్ధివేయదూ?

ఈ వింత ప్రకటన చూడండి. "అయోమయంగారు అనే నా మూడవ పెళ్లిభర్త మతి భ్రమణంవల్ల బాధపడుతూ మోసకారి స్నేహితుల చేతులలో పడి అవకతవక పత్రాలను వ్రాస్తున్నాడు. సదరు అయోమయంగారికి కుటుంబ ఆస్తిలో ఎటువంటి హక్కులూ లేవు. నేనుగాని నా మైనరు కుమాళ్లుగాని అందుకు ఎంతమాత్రం బాధ్యులం కాము—నిర్వాకల్యాణి." అలాంటిదే మరొకటి. "రంగమ్మ అనే నా భార్య రత్నమాల అనే పేరుతో నా సంరక్షణనుండి తొలగిపోయి సినిమాతారగా చేరటానికి ప్రయత్నిస్తున్నట్లున్న, నా స్నేహితులదగ్గర అప్పులు చేస్తున్నట్లు తెలియవచ్చింది. ఆమె అప్పులతోగాని కొంటెతనాలతోగాని నాకు ఎటువంటి సంబంధమూ లేదని తెలిసికొనేది. సంసారపక్షంగా ఉండే కుమారై ఉన్న వారు సంబంధానికి జాతకచక్రంతో వివరాలను పంపవలసింది."

వధూవరులకోసం ప్రకటన్లు ఎంతో తమాషాగా ఉంటాయి. "కావలెను. అందచందాలు ఉండి పాతికేళ్లు దాటి గృహకృత్యాలలో ఆరితేరిన వధువు కావలెను. ఏ కులమైనా ఇబ్బంది లేదు. బాలవితంతువైతే ఫరవాలేదు. వరుడికి రెండవ పెండ్లి. మొదటి భార్యకు, మైనరు కుమారుడికి భాగం ఇచ్చి తెగతెంపులు చేసుకొనవలసినది. ఉత్తర ప్రత్యుత్తరాలు రహస్యంగా నడపాలి." "కావలెను. వరుడు కావలెను. కులగోత్రాలతోగాని, అందంతోగాని, చదువుతోగాని నిమిత్తం లేదు. నెలకు అయిదువందల రూపాయలు పైబడినవాళ్లుగాని, లక్ష రూపాయల ఆస్తి ఉన్నవాళ్లుగాని తిరుగుటపాలో వివరాలు పంపవలెను. ఆలసించిన ఆశాభంగం." వీటికి ఏ మంటారు?

అందాకా ఎందుకు మరణ ప్రకటనలు ఎంత వింతగా ఉంటవనుకున్నారు? దీనిని చూడండి. "అఖిల భారత భోజన పోటీలలో మూడు మార్లు ప్రథమబహుమతి బడసిన శ్రీ సాపాటు రామన్నగారు వైద్యు డిచ్చిన సలహా వల్ల కుండా అగిపోయి తన ముప్పది రెండవ ఏట ఆకస్మికంగా మరణించారు. భార్య, బిడ్డలు, హోటలు యజమానులు తమ సంతాపాన్ని వెలిబుచ్చుతున్నారు." డాక్టరుగా రిచ్చిన సలహా ఏమైనా ఉంటుందంటారు?


వీటినీ తరచు చూస్తూ ఉంటాము. "తాయత్తులు: పెండ్లికి, బిడ్డలకు, పరీక్షలలో ప్యాసు కావటానికి, దావాలు గెలవటానికి, లాటరీలలో కట్టుడియంగా డబ్బు సంజటానికి, వశీకరణానికి, శత్రువులను జయించటానికి మా తాయత్తులు అమోఘమైనవి. అవసరం వస్తే విభూతికూడ పంపగలం. లక్షోపలక్ష ప్రశ్నలకు సమాధానం ఇస్తాం. వేలకు వేలు యోగ్యతాపత్రాలను చదవండి. వివరాలకు పోస్టేజీ పావలా పంపండి"... "కామమ్మ వదినా! నీ ముఖం ఈ వేళ ఎందుకనే ఇంత ఒయ్యారంగా ఉన్నదీ? మరేం లేదే పిచ్చమ్మ వదినా? గిటపటాలవారి బూడిద పూసుకున్నాను. అందుకని ఈ ఒయారం." ఈలాంటి అడ్వర్టయిజుమెంట్లు ఆహ్లాదకరంగా ఉండవంటారా? వెతికి చూడాలన్నమాటేగాని ఎందులోనైనా సరదా ఉంటుంది. ప్రకటనలలో మరీ ఎక్కువగా కనబడుతుంది. ఇప్పుడైనా కాదంటారా?

ఆంధ్రదేశంలో వయోజనవిద్యావ్యాప్తి


శ్రీ గా. హరిసర్వోత్తమరావు

ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘాధ్యక్షులూ, వయోజనవిద్యా గౌరవడైరెక్టరూ అయిన శ్రీ గా. హరిసర్వోత్తమరావు యిట్లు వ్రాస్తున్నారు:

1914 వ సంవత్సరంనుంచి ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘం యెన్నియెన్నో మార్గాలలోనో వయోజనవిద్యకు ప్రచారం చేసింది. వయోజన విద్యకు యితరాంగములు యెంత అవసరమయినా, చదువనూ వ్రాయనూ రాకపోతే అవి యేవీ బాగా తోడ్పడజాలవని గుర్తించి యీ సంఘం 1934 వ సం॥నుంచీ అక్షరాస్యతావ్యాప్తికి సంకల్పించింది 1939 కి తరువాత దక్షిణ యిండియా వయోజనవిద్యాసంఘంతో చేయి కలిపి పనిచేసింది. దానిఫలితంగా యీయేడు మద్రాసుప్రభుత్వమువారు అక్షరాస్యత నాథారంగా స్వీకరించి వయోజనవిద్యాప్రణాళికలు వేసినారు. అందులో బోధకుల శిక్షణ ప్రథమంగా జరుపుతున్నారు. పటమాటలంకలో సారస్వతనికేతనం స్థానంగా రెండు శిక్షణకేంద్రాలు నడచినవి. మరియొకటి మహానందిలో, యింకొకటి నందలూరులో జరిగినవి. ఇంకా వొకటి చంద్రగిరిదగ్గర మంగాపురంలో యిప్పుడు సాగుచూవుంది. యీ సంవత్సరానికి కడపటిది, 1949 సం॥ము మార్చిలోపుగా పూర్తియయ్యేదీ ఆరవ కేంద్రము అనకాపల్లిలో శారదా గ్రంథాలయంలో 1949 జనవరి 17 వ తేదిని వుపక్రమిస్తున్నాము. వచ్చే మార్చిలోపల సుమారు 200 మంది తరిఫీదుపొందినవారు ఆంధ్రదేశంలో వుంటారు. కేవలదరూ వయోజనవిద్య కేంద్రాలు ఆరంభించి చదువుట కష్టాలు. గవర్నమెంటువారిచ్చదలచిన రు, 8-|-4 ల గ్రాంటు నెలనెల యీ పొందడానికి యోగ్యతకలవారు. వీరు సంఘంగా యేర్పడికూడ పనిచేయ నారంభించినారు. కాని కడచిన యేప్రిలులో గవర్నమెంటువారు యీ పని తలపెట్టినప్పుడు తెనుగు దేశంలో 60 మందికంటె యెక్కువమందికి తరిఫీ దియ్యదలచియుండలేదు. కోస్తా అంతటా 100 వయోజనకేంద్రాలకంటె యెక్కువగా తమ గ్రాంటుద్వారా పెట్టదాని కేర్పరచియుండలేదు. కొబట్టి యెక్కువపనిచేయడానికి తగిన మార్పులు చేయడానికి శాంక్షనులు పొందడానికి ఆలస్యం జరిగి యిప్పటికి 140 మందికి పైగా సర్టిఫికెట్లు పొందినవారున్నా 10 కేంద్రాలయినా ఆరంభించడం జరుగలేదు. మొండిధైర్యం చేసి ఆరంభించినవారే యిప్పటికి ఆరంభించినారు. కోస్తాకంతటికీ నూరని కొన్న కేంద్రాలు 200 లకు పెంచుటకు నిశ్చయించినారని తెలుస్తున్నది. అంచే వచ్చే మార్చిలో నాతెములో పుగా రికగ్నిషన్ పొందేవి తెలుగుదేశంలో వొక్కనూటికన్ను ఏ వుండవు. యివి యెంత బాగా, యెంత చురుకుగా పని చేస్తే ముందు కంత గట్టిగా మనం ప్రభుత్వంమీద వొత్తిడి పెట్టడానికి వీలవుతుంది. పటమాటలంలో కానిండి, మహానందిలో కానిండి, నందలూరిలో కానిండి, మంగాపురంలో కానిండి తరిఫీదుపొందినవారిలో స్థానికులయి కేంద్రానికి చేరువ చేరువలో వుండేవారు కూడా వుంటారు. వీరు సరియయిన రీతిని వ్వరిదగ్గరి వూళ్లలో కేంద్రాలు పెట్టి పనిచేస్తే మహోటివారం యీ యిన్ని కేంద్రాలనూ వస్తాలువారీలుగా చూచి సలహా లివ్వడానికి, సహకారం చేయడానికీ వీలవుతుంది. ఆయా ప్రాంతాలలోని డిప్టీఇనస్పెక్టరులు తనిఖీలు చూడుకోడం సులభమవుతుంది. యిప్పటికే ఆయా ప్రాంతాల డిప్టీయినస్పెక్టరులు సంగతులు విశదం చేసుకొన్నారనీ, వారికి తగిన తాకీదులు డైరెక్టరు ఆఫీసునుంచీ వెలువడిన వనీ వారు యే విధమయిన అడ్డంకూ రానీ పెట్టకుండా చక్కని ఉత్సాహంతో పని చేస్తారనీ యెదురు చూస్తున్నాను. ఇదివరలో శిక్షణ జరిగిన కేంద్రప్రాంతాలకు పోయి ప్రతి చోటా కొన్నాళ్లుండి యీ కార్యక్రమానికి పూర్ణసహాయత్వం కలిగించవలె ననే ఆశతోవున్నాను. విద్యాశాఖవారు, తరిఫీదుపొంది పనికి పూనుతుండే బోధకమిత్రులు, వారేర్పరుచుకొని గుంపే సంఘమూ, ప్రజలూ అందరూ తోడయి చదువురాని గ్రుడ్డితనం మన ప్రజలకు లేకుండా చేస్తారని విశ్వసిస్తున్నాను. ఇది అత్యవసరసమస్య. నూటికి 85 మందికి చెందింది. ఆలసింపదగింది కాదు. కో-ఆపరేటివ్ సొసైటీలు, పంచాయితులు, వయోజనపాఠశాలు ఫలప్రదం కావలెనంటే మన వ్యవసాయం, వడ్రంగం, కమ్మరం, కుమ్మరం, నేత వగైరా వృత్తులు బాగుపడి మన ఆర్థికస్థితి కుదరవలెనంటే యీ సమస్య బహుత్వరగా తీర్చవలెను. వెంటనే యీ గ్రుడ్డితనం మన జాతినే మ్రింగివేస్తుంది. కొబట్టి యిది ప్రభుత్వం వారి పని యని చేతులు ముడుచుకొని కూర్చొన వీలు లేదు. జాగ్రత్త, జాగ్రత్త జాగ్రత్త!!!



హకీంపేట విమానాశ్రయంవద్ద భారత ప్రధానామాత్యునికి స్వాగతం.




బెర్లిన్‌లో ఎన్నికలు :— బెర్లిన్‌లో పశ్చిమభాగంలో ఎన్నికలు పశ్చిమ రాజ్యాల మూడింటి పర్యవేక్షణలో జరిగినవి. బెర్లిన్ వాసులు వోట్లు వేస్తూన్న దృశ్యం.



వివాహం : వధువు మొసలికంటి తిరుమలరావుగారి కుమార్తె, వరుడు యం. హయగ్రీవరావుగారి కుమారుడు.

వార్తాచిత్రాలు




డిసెంబరు 27 వ తేదీన బెంగుళూరులో ప్రధానమంత్రి పండిట్ నెహ్రూ భారత వైమానిక సంఘప్రారంభోత్సవం జరిపిరి. వారి ఎడమప్రక్కన మైసూరు ప్రధాని కె. సి. రెడ్డి, భారతదేశములోని బెల్జియం రాయబారి కుమార్తె యోలాండిలీనీ, శ్రీమతి అరుణచౌదరీ కూర్చునియున్నారు.

బ్రిటిష్ పార్లమెంటు ప్రారంభోత్సవము:— యుద్ధాత్పూర్వము ప్రతి బ్రిటిషు పార్లమెంటు ప్రారంభోత్సవం వైభవంగా జరిపేవారు. 1939 తర్వాత మళ్ళీ ఈ ఏడు అల్లాగే రాజదంపతులు ఊరేగింపు ఉత్సవాలతో పార్లమెంటుసభకు వెళ్తున్నారు.



గా॥ ఆర్. ఆర్. దివాకర్ గారు మద్రాస్ వచ్చినప్పుడు ఇన్ఫర్మేషన్ ఉద్యోగ వర్గముతో ఉన్నప్పటి చిత్రం. ➡



Regd. No M. 4479

Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 7, Thambu Chetty St., G. T. Madras.